గుణము పొడుపు
లక్షలాదులు నుపయోగించు
సోదారణము పాకెట్టు తీపు ఉమ్ము
నంజ్ గూడు పండ్ల పొడి
I.O.L. ఔషధయుక్తమైనది: పండ్ల సంకటములను అణచును
నమ్మకమైన ఆయుర్వేద ఔషధములు
అటమంటిక్ నరముల బలవృద్ధి టానిక్
బిజోలా ఆరోగ్యమును వృద్ధిపరచును
బ్రుంగామలక తైలము
సోల్ సప్లయర్స్: యునైటెడ్ కెమిస్ట్స్ సరఫరాదారులు, హైదరాబాద్, విజయవాడ, బెజ్వాడ-19
మా స్టాకిస్టులుగా నుండుటకు మీకిష్టమేనా?

VISALANDHARA Phone 6376 ఉదయం ** Regd No. H. 203

విశాలాంధ్ర

సంపుటి 16, సంచిక 322 | విజయవాడ 15—2—1967 బుధవారం | 6 పేజీలు 12 పై.



నల్లగొండజిల్లాలో కమ్యూనిస్టు విజయదుందుభి

కాంగ్రెస్ దుష్పరిపాలన, మార్క్సిస్టుల విచ్ఛిన్న దుశ్చర్యలపైనా నేడే ప్రజల తీర్పు

['విశాలాంధ్ర' విలేకరి]

భువనగిరి, ఫిబ్రవరి 14

తెలంగాణా మహోద్యమానికి పురిటిగెడ్డ నల్లగొండజిల్లా పార్లమెంటు నియోజక వర్గానికీ అందులోని వివిధ శాసనసభ నియోజక వర్గాలకు పోలింగ్ రేపే

కాంగ్రెస్ దుష్పరిపాలనపైనా, తెలంగాణా ఉద్యమానికి తామే నిఖార్సయిన వారసులమనీ, తమదే నిసలైన కాంగ్రెస్ ప్రత్యామ్నాయ శక్తి అనీ చెప్పుకుంటూ ఐక్య ఉద్యమానికి చిచ్చుపెట్టి, కమ్యూనిస్టు కార్యకర్తలపై ఘాతుకాలకు పాల్పడుతూ, కాంగ్రెసు పరిపాలనకు జీవం పోయజూస్తున్న మార్క్సిస్టుపార్టీవారి పిడివాదంపైనా యీ నాడే యీ జిల్లా ప్రజలు తీర్పు యివ్వబోతున్నారు.

నల్లగొండ లోక్‌సభ స్థానం లోనూ, మరో నాలుగు శాసనసభ స్థానాల్లో కమ్యూనిస్టుపార్టీ గెలుపు ఖాయమనేది జనవాక్యం

నలగొండ పార్లమెంటు సీటుతోబాటు ఎటి పరిస్థితుల్లోనూ కమ్యూనిస్టుపార్టీ నల్లగొండ జిల్లాలో 4 సీట్లు సంపాదించుకోవడం ఖాయం. వీటిలో భువనగిరి నియోజకవర్గంలో మాత్రం కమ్యూనిస్టుపార్టీ శ్రీ కొండా లక్ష్మణ్‌ను ఎట్లో ఎదుర్కోవలసి వచ్చింది. కాని ఇదే నియోజకవర్గంలో స్థానిక కాంగ్రెసు నాయకులు ప్రత్యర్థివర్గం అభ్యర్థిగా శ్రీ తుమ్మల లక్ష్మారెడ్డి నిలిచారు. తన గెలుపు ఏలాగు లేన్నది వీరికి తెలుసు. ఈ వ్యత్యాస కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థి శ్రీ ఆవుల రాజిరెడ్డి గెలుపుఖాయమని ఈ రెండు మూడు రోజుల తాజా పరిణామాలు తెలియజేస్తున్నాయి.

ఇక రామన్నపేట నియోజకవర్గంలో కమ్యూనిస్టుపార్టీ అన్న కాంగ్రెసు అభ్యర్థి పేరుగూడా ప్రజలకు తెలియకుండాపోయింది. 15 వ తేదీన ఓటింగు జరగనున్న నలగొండ పార్లమెంటరీ నియోజకవర్గంలో 5 సీట్లను కమ్యూనిస్టుపార్టీ పోటీచేస్తుంది.

ఫిబ్రవరి 15వ తేదీనపోలింగు జరగనున్న భువనగిరి శాసనసభ నియోజకవర్గంలో కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ ఆవుల రాజిరెడ్డికి, పార్లమెంట్ (నల్గొండ) అభ్యర్థి శ్రీ వి. ధర్మభిక్షయ్యకు కాంగ్రెస్ అభ్యర్థులపై మంచి మెజారిటీ రాగల సూచనలు కనుపిస్తున్నాయి. ఈ రెండు మూడు రోజుల తాజా పరిణామాల దృష్ట్యా కమ్యూనిస్టు అభ్యర్థి గెలుపు భయం అనే భావం నర్వత్ర వ్యాపిస్తున్నది. ఫిబ్రవరి 10 వ తేదీన బొమ్మలరామారం మండలంలో జరిగిన వారి బహిరంగసభలకు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరవటం కాంగ్రెస్ శిబిరంలో కంపరం కంగారు కల్గించింది.

విపరీత ధన వ్యయం

ఈ నియోజకవర్గం నుండి పోటీచేస్తున్న కాంగ్రెసు అభ్యర్థి మాజీ మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ విపరీతంగా ధనం వ్యయం చేస్తున్నప్పటికీ గెలుస్తామనే ఆశ ఆయన కార్యకర్తలలోనే క్రమంగా క్షీణిస్తున్నది. కుల తత్వంపై వోట్లు సంపాదించవలసిన శ్రీ లక్ష్మణ్ ఎత్తువెసికొట్టి ఇప్పటికు కాంగ్రెసు గ్రామాలనుకొనే వాటిలో కూడా కమ్యూనిస్టు పార్టికి అనుకూలంగా మార్పు వచ్చింది.

ఎక్కడి కక్కడ స్థానిక పెత్తందార్లను కట్టుకొని వోటు తెచ్చుకొనే అవకాశాలు మృగ్యమైనటంతో కాంగ్రెసువారు నిన్న (13-2-67 మధ్యాహ్నం) భువనగిరిలో పెద్ద హడావుడిగా బహిరంగ సభ అని విశేష ప్రచారంచేసి, చుట్టుపట్ల గ్రామాలకు లారీలు పంపినా జనం ఆశించినంతగా రాకపోవటంతో ఈ సందర్భ నిర్భరం నిలుపుకోడానికై నిర్వహించిన ఈ ప్రదర్శన తన్నగా వుండింది.

బొల్లేపల్లినుండి ఊరేగింపుకు జనాన్ని తీసుకొనిరావటానికి పంపిన లారీలో 40 మంది పిల్లలు, 20 మంది పెద్దలు మాత్రమే రావటం జరిగింది. బొల్లేపల్లి శ్రీ రావి నారాయణ రెడ్డిస్వగ్రామం ఇచట మీటింగు పెట్టకపోవటం ఈ

(మిగతా 5 వ పేజీలో)

విజయవాడలో కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ రాజగోపాలరావును బలపరుస్తూ 12-2-67 న సైకిల్ ప్రదర్శన

ఉథాంట్ ఆశాభంగం

న్యూయార్క్, ఫిబ్రవరి 13

ఉత్తర వియత్నాంపై అమెరికా తిరిగి బాంబుదాడులు ప్రారంభించినన్న వార్త తనకి ఆందోళన, ఆశాభంగం కలిగించిందని ఐరాస ప్రధాన కార్యదర్శి ఉథాంట్ పత్రికల వారితో మాట్లాడుతూ ప్రకటించినట్లుగా అన్నారు. లాంఛనప్రాయమైన అధికార ప్రకటన రేపు చేయవచ్చునని భావిస్తున్నారు.

అమెరికా చర్యపట్ల ఐ. రా. స. వర్గాలన్నీ తీవ్ర ఆందోళనను వ్యక్తం చేస్తున్నాయి. శాంతి సంప్రదింపులు ప్రారంభం అవుతాయని భావిస్తున్న తరుణంలో అమెరికా చేసిన తప్పుదాన్ని ఖండిస్తున్నారు.

ఒక విందుకు హాజరయిన 60 దేశాల శాశ్వత ప్రతినిధులు. అమెరికా చర్యను ప్రైవేటుగా విమర్శించారు. దాడులు తిరిగి ప్రారంభం కావటానికి అమెరికా చూపిన కారణం సబబుగా లేదని అన్నారు.

అమెరికా చర్య తటస్థ దేశాల ప్రతినిధుల్ని బాగా నిరుత్సాహపర్చింది. ని సైనికచర్యలద్వారా వియత్నాంలో విజయం సాధింపగలమనే సైనికాధికారుల చేతిలో జాన్సన్ కీలుబొమ్మ అయ్యాడని ఈ వర్గాల వారు విమర్శిస్తున్నారు.

6 రోజుల విరామ అనంతరం అమెరికా విమానాలు తిరిగి యీ రోజు ఉత్తర వియత్నాంపై అగ్నివర్షం కురిపించడం మొదలుపెట్టాయని. ఉదయం 6 గంటలకు అమెరికా విమానాలు 12 దఫాలు దాడి చేశాయని. సైగాన్‌లోని అమెరికా సైనిక కాళ్ళ ప్రతినిధి ప్రకటించారు.

కోసిగిన్ విల్సన్ చర్చల వైఫల్యం

లండన్, ఫిబ్రవరి 13

బ్రిటిష్ ప్రధాని విల్సన్, సోవియట్ ప్రధాని కోసిగిన్‌ల మధ్య, వియత్నాం సమస్యపై జరిగిన సుదీర్ఘ చర్చలు విఫలమయ్యాయి. సంప్రదింపుల పరిధిగా ఒక అంగీకారానికి రాలేకపోయామని ఇరువురు ప్రధానులు ప్రకటించారు. వియత్నాం శాంతి కోసం కృషి చేస్తామని చెప్పారు.

జెనీవా ఒప్పందానికి కట్టుబడి పని చేస్తామని విల్సన్, కోసిగిన్‌లు. సంభాషణల అనంతరం వెలువరించిన సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

కోసిగిన్‌తో జరిగిన సంభాషణల గురించి బ్రిటిష్ ప్రధాని విల్సన్ పార్లమెంటులో ప్రకటనచేస్తూ వియత్నాం సమస్య విషయంలో ఉభయ పక్షాలమధ్య పున్న అభిప్రాయం పూర్తి లేనంత పెద్దది కాదని అన్నారు. పరిస్థితి మార్గం ఇంకా తెరిచేవుంది అని చెప్పారు.

వైఫల్యానికి కారణం

ఉత్తర వియత్నాం పెంచుతున్న పరతుల పట్ల డాన్సన్ ప్రభుత్వం ఆవలంబిస్తున్న మొండి వైఖరే విల్సన్-కోసిగిన్‌ల తర్పల వైఫల్యానికి కారణమని బ్రిటిష్ అధికారులు కొందరు అన్నారు.

యూరప్‌పై దత్త నిరాయుధీకరణ, ఐ.రా.స. భవిష్యత్తు, వగైరా సమస్యలు గురించి కూడా ఉభయ ప్రధానుల సంయుక్త ప్రకటన ప్రస్తావించింది.

హానోయ్‌పై తిరిగి అమెరికా దాడులు

జాన్సన్ చర్యకు 30 మంది బ్రిటిష్ లేబర్ పార్టీ వామపక్ష సభ్యుల నిరసన

అమెరికా చర్యపట్ల ఐ.రా.స. వర్గాల విస్మయం

వాషింగ్టన్, ఫిబ్రవరి 13

ఉత్తర వియత్నాంపై బాంబుదాడులు తిరిగి ప్రారంభమయ్యాయని అమెరికా రక్షణ శాఖ యీ రోజు ప్రకటించింది.

తిరిగి దాడులు ప్రారంభం కావటానికి కారణం ఏమిటో తెలపకుండా ఉత్తర వియత్నాం సైనిక కేంద్రాలమీద తిరిగి దాడులు ప్రారంభమయినాయని మాత్రం రక్షణశాఖ పేర్కొన్నది.

లండన్‌లో కోసిగిన్, విల్సన్‌ల చర్చలు సమాప్తమయి సంయుక్త ప్రకటన వెలువడిన కొద్ది సేపట్లో అమెరికా రక్షణశాఖ ఈ ప్రకటన చేసింది.

ఉత్తర వియత్నాంపై బేషరతుగా అమెరికా విమానదాడులు విరమిస్తేనే శాంతి సంప్రదింపులు సాధ్యమని కోసిగిన్ బ్రిటిష్ ప్రధానికి స్పష్టంచేశారని సంయుక్త ప్రకటన తెలిపింది.

బ్రిటిష్ పార్లమెంటు సభ్యుల నిరసన

ఉత్తర వియత్నాంపై తిరిగి అమెరికా విమానదాడులు ప్రారంభించడాన్ని ఖండిస్తూ 30 మంది బ్రిటిష్ వామపక్ష లేబర్ పార్లమెంటు సభ్యులు జాన్సన్‌కు టెలిగ్రాం పంపించారు.

ఐ. రా. స. వర్గాల భయం

తిరిగి దాడులు ప్రారంభమయ్యాయన్న వార్త విన్న ఐ. రా. స. వర్గాలు, అమెరికా చర్యపట్ల సుదూరకాల భయ సందేహాలను వ్యక్తం చేశాయి. అసలు దాడుల విరమణ జరపకపోతేనే బాగుండేదని వీరన్నారు.

ఈ వార్త రాకముందే ఉథాంట్ ఒక ప్రకటనచేస్తూ దాడుల విరమణ వివేకవంతమయిన చర్యని భావించారు. కొలంబో వారాలలో ప్రయోజనకరమయిన శాంతి సంప్రదింపులు ప్రారంభం కాగలవనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

ఉత్తర వియత్నాంపై దాడులు తిరిగి ప్రారంభమయ్యాయన్న వార్త వచ్చే సరికి కొంత మంది పౌర్వత్య ప్రతినిధులతో కలిసి ఉథాంట్ విందులో వున్నారు. అమెరికా చేసిన ప్రకటన చూచేవరకూ తానే వ్యాఖ్యానం చేయనని ఆయన అన్నారు.

భారత ప్రభుత్వంతో ఉత్తర వియత్నాం ప్రతినిధి సంప్రతింపులు

ఢిల్లీలోని ఉత్తర వియత్నాం కన్సుల్ జనరల్ యీ రోజు భారత విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ టి. యన్. కౌల్‌ను కలుసుకొని కొంతసేపు చర్చలు జరిపారు.

అమెరికాదాడులు తిరిగి ప్రారంభమయ్యాయన్న వార్త యింకా అప్పటికి తెలియలేదు.

బేషరతుగా దాడుల్ని విరమించి, ఉత్తర వియత్నాంలో వ్యతిరేకంగా యుద్ధ చర్యలను అమెరికా కట్టిపడేసేనే హానోయ్, వాషింగ్టన్‌ల మధ్య చర్చలు సాధ్యమని ఉత్తర వియత్నాం ప్రతినిధి తర్వాత పత్రికల వారితో అన్నారు.

దాడుల విరమణకు అమెరికా ప్రభుత్వం అదేశాలు యిచ్చిదన్న వార్తను ఆయనవ్యక్తిగత తీసుకూగా, "వేచిచూద్దాం" అని అన్నారు.

నిన్నటే ఉత్తర వియత్నాంపై రెండు అమెరికన్ విమానాలు కూల్చివేయబడినాయి. దానినిబట్టి అమెరికా దాడులు విరమించిందీ లేనిదీ తెలుస్తూనే వున్నదని అన్నారు.

పెళ్లికొడుకా? ఎన్నికల్లో అభ్యర్థా?

రాయ్‌పూర్, ఫిబ్రవరి 11

రాయ్‌పూర్ నియోజకవర్గం నుంచి రాష్ట్ర శాసనసభకు పోటీ చేస్తున్న ఒక యిండిపెండెంటు అభ్యర్థిని ఆయన అభిమానులు నిన్న ఆయన ఎన్నికల చిహ్నమైన 'గుర్రం'మీద కూర్చోబెట్టి ఊరేగింపు చేశారు. మేళాలు, తాళాలు సాంప్రదాయకమైన సన్నాయి వాయిద్యం అన్నీ వుండటంతో చూచినవారు చాలామంది ఆదేదో పెళ్ళి వూరేగింపు అనుకున్నారు.

అయితే పరిశీలనగా చూచినమీద గుర్రం మీద వున్నవ్యక్తికి "సెహరా" లేకపోవడంతో అది ఎన్నికల్లో అభ్యర్థి వూరేగింపని బోల్చుకున్నారట.

ఉత్తరాదిన ముఖ్యంగా మున్సిపల్ వివాహమప్పుడు వరుణ్ణి గుర్రంమీద కూర్చోబెట్టి వూరేగింపు చేస్తారు. ముఖం కనిపించకుండా పూలదండలు కడతారు.

కాంగ్రెస్ పాలనకు స్వస్తి తక్షణావసరం

బొల్లేపల్లి సభలో శ్రీ రావి నారాయణరెడ్డి ఉద్బోధ

బొల్లేపల్లి, ఫిబ్రవరి 14

20 సంవత్సరాలపాటు చెక్కుచెదరని బూటకపు వాగ్దానాలతో ప్రజలను మభ్యపెట్టి తన దుష్పరిపాలనతో ప్రజల జీవితాన్ని దుర్భరం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి మరొక్కసారి ఓటు వేసి దాన్ని పరిపాలించే హక్కులేదు అంటూ తెలంగాణా ప్రజా నాయకులు శ్రీ రావి నారాయణరెడ్డి నిన్నరాత్రి యిక్కడ జరిగిన ఒక పెద్ద బహిరంగసభలో సమరశంఖం పూరించారు.

రేపు (15 వ తేదీన) పోలింగ్ జరుగనున్న నల్లగొండ లోక్‌సభ స్థానానికి ఉపఎన్నిక. ఆలేరు, రామన్నపేట నియోజకవర్గాలకు మునుగోడుపున్న బొల్లేపల్లి గ్రామంలో జరిగిన యీ సభకు సుమారు ఆరువేలమందికి పైగా ప్రజలు హాజరైనారు.

పరిసర గ్రామాలనుండి వందలాదిప్రజలు కమ్యూనిస్టు అభ్యర్థుల్ని గెలిపించాలంటూ చిమ్మచీకట్లోనే కాగడాలతో నినాదాలతో వూరేగింపులతో సభకు వచ్చారు.

శ్రీమతి అవుల కమలాదేవి యీ సభకు అధ్యక్షత వహించారు.

బొల్లేపల్లి శ్రీ రావి నారాయణరెడ్డిగారి స్వగ్రామం. గతిన మూడు ఎన్నికల్లోనూ వారే అభ్యర్థులకు మొదటి పైన మెజారిటీ వోటు యిచ్చిన గ్రామం. ఈ సమయం యిచ్చిన కాంగ్రెసు అభ్యర్థి శ్రీ కొండా లక్ష్మణ్ ఒక సభ చేసారు. భువనగిరి, అరకొర పట్టణ ప్రాంతాలనుంచి లారీలనుంచి జనాన్ని ఎక్కించుకొచ్చి ఆయన యిక్కడ సభ జరుపుకున్నారు. కమ్యూనిస్టుల కంచుకోటను ప్రదర్శనోత్సాహపు ప్రగల్భాలు ఎరిగారు. స్థానికులు ఓ యాభైమందికి మించి ఆ సభలో లేకపోయిరా. రాజధానినుంచి వెలువడే కొన్ని కాంగ్రెసు పత్రికలు తమ నాయకుని సలుకుల్నే చిలకల్లా వల్లించాయి.

నిన్నటి వార్తి సభకు పరిసర గ్రామాల నుంచి రైతు, వ్యవసాయ కార్మిక ప్రజలు, లంబాడీలు, నిరుపేదలు పెద్ద సంఖ్యలో అత్యుత్సాహంతో వచ్చి పాల్గొని, కమ్యూనిస్టుమద్దతుదారులు, తమప్రియతమ నాయకుల పట్ల తమ ఆదరణల విశ్వాసాన్ని ప్రకటించారు.

శ్రీ నారాయణరెడ్డి తమ సుదీర్ఘ ప్రసంగంలో, కాంగ్రెస్ పాలనలో గ్రామీణ ప్రజలయిన హరిజనుల తదితరుల పరిస్థితి నానాటికీ ఎలా క్షీణిస్తూ వస్తుందో వివరించారు. వారి అభ్యున్నతి కోసం ఆంధ్రమహాసభ, కమ్యూనిస్టుపార్టీ గావించిన పోరాటాన్ని ఆయన సోదాహరణంగా వివరించారు.

గొప్పగొప్ప ప్రాజెక్టులు కట్టామనీ, పరిశ్రమలు పెట్టామనీ, కాంగ్రెసు వాళ్ళు చెబుతూనేవున్నారు. క్రమశిక్షణ కష్టసాధ్యం అయినంగా కొనసాగించి ముక్తిసాధించుకునే నోచుతెచ్చి చెప్పమని ఆయన అన్నారు.

కాంగ్రెసుపాలన యీరోజు చేసుకోతగ్గ వ్యక్తి ప్రధాన అటంకంగా పరిణమించింది. రాజ్యాన్ని ప్రజలు వారిమీద పెట్టుకున్న ఆశలన్నీ, వారి నుండిన ప్రజలన్నీ వమ్మవుతాయని ఆయన చెప్పారు.

పలు రాష్ట్రాల్లో పోలింగ్ మొదటి దశ ప్రారంభం నేడే

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14

నాల్గవ సాధారణ ఎన్నికల పోలింగ్ పలు రాష్ట్రాలలో ఫిబ్రవరి 15 (బుధవారం) ఉదయం 8 గంటలకు ప్రారంభం అవుతుంది.

ఆంధ్ర, బీహార్, గుజరాత్, మహారాష్ట్ర, మద్రాసు, మైసూరు, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, పశ్చిమబెంగాల్‌లలో 15వ తేదీ ఉదయం నుండి మొదటిదఫా పోలింగ్ ప్రారంభమవుతుంది. మొదటి రోజు 61 పార్లమెంటరీ నియోజక వర్గాలలో పోలింగు పూర్తవుతుంది. మరో 124 నియోజకవర్గాలలో పాక్షికంగా పూర్తవుతుంది. 752 శాసనసభ నియోజక వర్గాలలో కూడా పోలింగ్ పూర్తవుతుంది.

ఆంధ్రలో బుధవారం పోలింగ్ జరిగే 16 పార్లమెంటరీ నియోజక వర్గాలలో 69 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. వీరిలో 25 గురు ఇండిపెండెంట్లు.

కాంగ్రెస్ 16, కమ్యూనిస్టుపార్టీ 8 మార్క్సిస్టు 6 గురు, స్వతంత్రపార్టీ 7 గురు అభ్యర్థులు బుధవారం పోలింగ్ జరిగే నియోజకవర్గాలలో పోటీ చేస్తున్నారు.

ఆంధ్రలో 111 శాసనసభ నియోజక వర్గాలు, 14 పార్లమెంటరీ నియోజకవర్గాలలో పూర్తిగాను, మరో నాలుగు పార్లమెంటరీ నియోజక వర్గాలలో పాక్షికంగా పూర్తవుతుంది.

కాంగ్రెస్ అభ్యర్థులు శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, రక్షణ మంత్రి శ్రీ చవాన్, ఆర్థికమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం, సుబ్రహ్మణ్యతిలక్, గుజరాత్, రాజస్థాన్ ముఖ్యమంత్రులు, నియోజకవర్గాలలో పోలింగ్ బుధవారం పూర్తవుతుంది.

లిమాయేపై హత్యా ప్రయత్నంలో ఒక కేంద్ర మంత్రి పాత్ర: మధులిమాయే

సతి ఆరోపణ

మోన్‌టీర్, ఫిబ్రవరి 14

నిన్న తన భర్తపై మోన్‌టీర్ నగరంలో జరిగిన హత్యాప్రయత్నంలో ఒక కేంద్ర మంత్రికి పాత్ర వుంది అని సంయుక్త సోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ మధులిమాయే భార్య నేడిక్కడి ఒక పత్రికా ప్రకటనచేశారు.

మరణం పేరుతున్న ఒక పథకం ప్రకారమే తన భర్తపైన యీ హత్యా ప్రయత్నం జరిగిందనీ, కేంద్ర మంత్రి ఒకరు, ఒక ప్రతిపక్ష పార్టీతో కలిసి యిందుకు కుట్ర చేశారని ఆమె ఆరోపణ చేసింది.

శ్రీ లిమాయేపై జరిగినదాడి ప్రతిపక్షాల తుక్కుక్కా పార్టీ కుట్రలు జరిగిన దుష్ట యత్నం; ముందుతెలిసిపోయేలా పోలీసులు ఆయనకు భద్రత కల్పించ నిరాకరించారు. అని స్థానిక న్యాయవాదుల సంస్థ నేడొక ప్రకటన చేసింది.

ఈ ఆరోపణపై కేంద్ర గృహశాఖ ద్వారా దర్యాప్తు జరిపించాలని వారు ప్రధాని పేర పంపిన ఒక తంతిలో కోరారు. ఓటర్లకు భద్రత కల్పించవలసిందిగా వారు ఎన్నికల కమిషన్‌ను కూడా డిమాండు చేశారు.

తూర్పు బ్లాక్‌లో వాణిజ్య కార్యాలయం

ఏర్పాటుకు భారత్ నిర్ణయం?

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14

మర్చన్ ప్రకారంత్ర రిపబ్లిక్ రాజధాని బుడాపెస్ట్‌లో ఒక వాణిజ్య ప్రతినిధి కార్యాలయం నెలకొల్పాలని భారత ప్రభుత్వం నిర్ణయించినట్లు నేడిక్కడ పార్లమెంటుకు తెలియజేస్తున్నది.

ఈ నెలాఖరు యీ వారాంతంలో అక్కడ వచ్చు నసుకుంటున్నారు.

21 వ తేదీనుండి ఎన్నికల ఫలితాల ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13

ఈ సార్వత్రిక ఎన్నికల పరిణామ ప్రకటన ప్రకటన ఫిబ్రవరి 21 వ తేదీ సాయంత్రం ప్రారంభ మవుతుందని తెలుస్తున్నాడు.

20వ తేదీనాటికి పోలింగ్ పూర్తయ్యే నియోజకవర్గాలలో ఓట్ల లెక్కింపు 21వ తేదీ ఉదయం 8-9 గంటల మధ్య ప్రారంభం కావాలని ఎన్నికల కమిషన్ ఉత్తర్వు ఇచ్చింది.

ఫిబ్రవరి 20 నాటికి హరియానా, పంజాబ్, పశ్చిమబెంగాల్, మైసూర్, కేరళ, మధ్య ప్రదేశ్, రాజస్థాన్‌లలో పోలింగ్ పూర్తవుతుంది. కేంద్రపాలిత ప్రాంతాలయిన ఢిల్లీ, పాండిచేరీ, పుదుచ్చేరి, అండమాన్, నికోబార్ దీవులు, లక్షద్వీపులు, మిజోరామ్ అండ్ నెఫా దీవులు, త్రిపుర లలోనూ 20 వ తేదీకి పోలింగ్ పూర్తవుతుంది.

9 వేల అడుగుల ఎత్తున పోలింగ్ కేంద్రాలు

హిమాలయ శ్రేణిలో

లక్నో, ఫిబ్రవరి 14

రేపు పోలింగ్ జరుగుతున్న ఉమోజక వర్గాలో రెండు పోలింగ్ స్టేషన్లు హిమాలయాల్లోని 9 వేల అడుగుల ఎత్తయిన పర్వతాలమీద వున్నవి.

ఉత్తర ప్రదేశ్‌లోని గాల్వాల్, పిథారీ అనే పోలింగ్ స్టేషన్లు యివి.

ఈ పోలింగ్ కేంద్రాలకు వాటిని నిర్వహించే అధికారులు సుమారు 40 మైళ్ళ దూరంనుంచి కాలినడకన చేరవలసి వచ్చింది.

వీటిలో ఒకదానిలో 410 మంది మరోదానిలో 642 మంది ఓటర్లున్నారు.

* * *

ఉత్తరప్రదేశ్‌లోని మరికొన్ని పోలింగ్ కేంద్రాలకు, నిర్వహించిన, ఎన్నికల పరిశీలనకు అధికారులు 450 కంటే నాటికలకూ, పని చేయవాళ్ళ ఎక్కువలను వినియోగిస్తున్నారు.

విశాలాంధ్ర

కాంగ్రెస్ ఓటమే సుస్థిరతకు బాట

ఈ సంచిక పాఠకుల చేతులలోకి అందేవేళకు, రాష్ట్రంలోని 110 శాసనసభ నియోజక వర్గాలలోనూ, 16 పార్లమెంటరీనియోజక వర్గాలలోనూ పోలింగ్ జరుగుతూ ఉంటుంది. ఓటర్లందరూ క్రమశిక్షణతో, దీక్షతో, పోలింగ్ కేంద్రాలకువెళ్ళి ప్రజాస్వామ్య వ్యవస్థలో తమకు సంక్రమించిన ఓటుహక్కును వినియోగించుకునే యత్నంలో ఉంటారు.

నేడు పోలింగు జరిగే 110 శాసనసభ నియోజక వర్గాలలో 38 స్థానాలలోను, 16 పార్లమెంటరీ స్థానాలలో 8 స్థానాలలోను కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.

పై నియోజకవర్గాలన్నింటిలోనూ, కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థులకే ఓటు వేసి గెలిపించేందుకు, కాంగ్రెస్‌అభ్యర్థులను ఓడించేందుకు ప్రతిఓటరుదృఢదీక్షతోవ్యవహరించవలసిందిగా మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నాము.

కాంగ్రెసు నాయకుల ప్రచారం రానురాను ఒకకొత్తపద్ధతిలోసాగుతున్నది.

అధికారంలో ఉండి మేము ఇది సాధించాము, తిరిగి అధికారంలోకి వస్తే ఇది చేస్తాము అని చెప్పుకునే స్థితి కాంగ్రెసు నాయకులకు లోపిస్తున్నది.

ఏమంటే, గతఇరవైయేళ్లలో దేశాన్ని అన్నిరంగాలలోనూ సంక్షోభానికి గురిచేయటం తప్ప వారుచేసిన మరేమనకార్యాలులేవు అంతర్జాతీయంగా దేశాన్ని అప్రతిష్ట పాలుచేయటం తప్ప వారు సాధించిన విజయమూలేదు,

కనుక కాంగ్రెసు నాయకులు ఇప్పుడొక కొత్త వాదన ప్రారంభించారు.

"కాంగ్రెసు ఓడిపోతే దేశంలో సుస్థిరత ఉండదు. ప్రజాస్వామ్యం నశిస్తుంది, కనుక ఆలోచకం రాకుండా ఉండాలంటే కాంగ్రెసునే గెలిపించండి" ఇది ఆవాదన,

మరికొందరు ఇలా వాదిస్తున్నారు; 'చాలాకాలం అధికారంలో ఉన్న కాంగ్రెసు ఈసారి ఓడిపోవటం కాంగ్రెస్‌పార్టీ శ్రేయస్సుకు మంచిదేకాని దేశశ్రేయస్సుదృష్ట్యా అనర్థకం. కనుక కాంగ్రెసునే గెలిపించండి."

పాపం, ఈ విషయంలో పార్టీ శ్రేయస్సునుకూడా వదలుకొని, దేశాన్ని ఉద్ధరించేందుకు వీరుపడుకడుతున్నారు.

ఓటమి తప్పదని గుర్తించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రచారకులు చేస్తున్న ప్రచారమిది. కాంగ్రెసు అధ్యక్షుడు కామరాజ్ కూడా ఇదేమాటను పునరుద్ఘాటించాడు

దేశ సుస్థిరతను ప్రతిఒక్కరూ వాంఛిస్తున్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థసుస్థిరం కావాలని, ఆవ్యవస్థద్వారానే పురోగతిని సాధించాలని కూడా ప్రజలు దీక్షతో ఉన్నారు,

సరిగ్గా అందుకే నేడు కాంగ్రెస్ పార్టీని ఓడించవలసి ఉంది

కాంగ్రెసు సుస్థిరతకు కాక, అస్థిరతకు పర్యాయపదం. ప్రజాస్వామ్య పరిరక్షణకుకాక. తద్విరుద్ధంగా నియంతృత్వ ధోరణులకు పెరుగుదలకు కాంగ్రెసు దోహదం,

ఆర్థిక అసమానతలు ఆనాటికానాడు తగ్గుతూ, అట్టి అడుగున ఉన్న వ్యక్తినైతం తన భవిష్యత్తు ఈరోజు కాకపోతే రేపైనా బాగుపడుతుందనే ఆశాభావాన్ని పొందగలిగితే అదే సుస్థిరతకు ప్రాతిపదిక కాంగ్రెసు పరిపాలనలో అందుకు పూర్తి విరుద్ధంగా జరుగుతున్నది. పేద, మధ్యతరగతిప్రజానీకం భవిష్యత్తు రోజు రోజుకు అంధకారబంధుర మౌతున్నది.

ధరలు రోజురోజూ పెరుగుతున్నాయి ఆర్థిక సంక్షోభం నానాటి తీవ్రమౌతున్నది. త్వరలో సర్వవ్యాపిత సంక్షోభం ఏర్పడేసూచనలున్నాయని అధికార వర్గాలే వెల్లడిస్తున్నాయి. భారత ప్రభుత్వ ఆర్థిక, రాజకీయ విధానాలు, ఢిల్లీలోకాక, అమెరికాలో నిర్ణయించబడుతున్నాయి.

దేశంలో ఏర్పడిన అస్థిరతకు ఇది మూలకారణం. కాంగ్రెసుపార్టీ గుత్తాధికారం ధ్వంసం కానిదే పైవిధానాలు మారవు. ఆవిధానాలు మారనిదే, సుస్థిరతకు ప్రాతిపదిక ఏర్పడదు

ప్రజాస్వామ్య సాంప్రదాయాలను కాంగ్రెసుపార్టీకాలరాస్తున్నది స్వాతంత్రం రాకముందు కంటే స్వాతంత్రం వచ్చిన తరువాత తుపాకి కాల్పుల సంఖ్య పెరుగుతున్న దేకాని తగ్గటంలేదు. తుపాకుల సాయంతోతప్ప దైనందిన పరిపాలనను నిర్వహించలేని దుస్థితి నేడు కాంగ్రెసు పార్టీకి ఏర్పడ్డది.

గత ఇరవయ్యేండ్లుగా భూస్వామ్య ధనిక వర్గాలకు కాంగ్రెసు కలిగిస్తున్న వత్తాసు ఫలితంగా, మితవాద, మత వాద శక్తులు దేశంలో పెచ్చరిల్లుతున్నాయి. మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలో ఈనాడు కాంగ్రెసుకు పోటీగా జనసంఘ, స్వతంత్ర పార్టీలు రూపొందటమేమి, బిల్లా ఆధ్వర్యాన గుత్తవర్గాలు కాంగ్రెసుతో పాటు స్వతంత్ర పార్టీకి కూడా పెద్దఎత్తున విరాళాలిచ్చి గెలిపించటానికి యత్నించటమేమి, అమెరికన్ వర్గాలు ఈ ఎన్నికలలో ప్రత్యక్షంగా శ్రద్ధవహించి, తమకిష్టులైన వారికి డబ్బు సంచులు ధారాళంగా అందచేయటమేమి,ఇవన్నీ దేశంలో పెరుగుతున్న నియంతృత్వ ధోరణులకు తార్కాణం, ఇందుకు పూర్తి బాధ్యత వహించ వలసినది కాంగ్రెసుపార్టితప్ప మరొకటికాదు

కనుక, దేశ సుస్థిరతను, ప్రజాస్వామ్యాన్ని వాంఛించే ప్రతి పౌరుని కర్తవ్యం, కాంగ్రెసుపార్టీ అభ్యర్థులను ఓడించటం,

'మాపైత్తనం లేకపోతే ఇక దేశానికి అరాచకమే'నంటూ భీతావహాన్నికలిగించి ఓట్లు సంపాదించాలని కాంగ్రెసు నాయకత్వంచేస్తున్న ఆఖరు యత్నాన్ని నైతం ఆంధ్ర ప్రజానీకం వమ్ము చేస్తారని కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థులను, గెలిపిస్తారని ఆశిస్తున్నాము.

కాశ్మీర్‌లో కాంగ్రెసుకు తీవ్రమయిన ప్రతిఘటన

జమ్మూ: ఫిబ్రవరి 14

చాలా మంది కాంగ్రెసు అభ్యర్థులు పోటీ లేకుండా ఎన్నికయినా, కాశ్మీర్‌లో చాలా స్థానాలలో, కాంగ్రెసుకు, ఇతర ప్రతిపక్షాలకు మధ్య తీవ్ర పోటీ తప్పేట్లు లేదు.

గు. టూరులో బహిరంగసభ

ఈ నెల 15 వ తేదీ సాయంత్రం గుంటూరు గాంధీ పార్కులో గొప్ప బహిరంగసభ జరుగుతుంది.

భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చండ్ర రాజేశ్వరరావు ప్రసంగిస్తారు.

మధ్యాహ్నం 2 గంటలనుండి పట్టణంలోని వివిధ ప్రాంతాల నుండి ఊరేగింపులు బయలుదేరుతాయి.

పార్టీ కేంద్ర కమిటీ నుంచి లీషావ్‌చీ, ఛూపేల తొలగింపు

—మావో ముఠా పడుతున్న పాట్లు

సోఫియా, ఫిబ్రవరి 13

చైనా అధ్యక్షులు లీషావ్‌చీని, చైనా కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి టెంగ్‌సియావోపింగ్‌ను, చైనా రెడార్మీ పితామహులు మార్షల్ ఛూటేను, మార్షల్ హోలుంగ్‌ను పార్టీ కేంద్ర కమిటీ నుంచి మావో ముఠా తొలగించినట్టు జెకొస్లావాకియా, బల్గేరియా వార్తా సంస్థల పెకింగ్ విలేకరులు తెలుపుతున్నారు.

పెకింగ్‌లో రెడ్‌గార్డులు జారీ చేసిన పోస్టర్లలో ఈ సంగతి స్పష్టమైందని ఆ విలేకరులు తెలుపుతున్నారు.

విదేశాలలోని చైనా దౌత్యసిబ్బందిలో మూడింట రెండు వంతులను పెకింగ్‌కు పిలిపిస్తున్నారని, వారందరికీ సాంస్కృతిక విప్లవాన్ని నూరిపోస్తారని కూడా మరొక రెడ్‌గార్డు పోస్టర్‌లో వెల్లడించారు.

రెడ్‌గార్డులు మార్షల్ ఛూటేయింటిని సోదాచేశారని, ఛూటే భార్యను అరెస్టు చేశారని,ఆమెను ఏమలో అవమానపరుస్తూ వూరేగించారని జెక్ వార్తా సంస్థ విలేకరి పంపిన వార్తను మాస్కో రేడియో ప్రసారం చేసింది.

టిబెట్‌లోని చైనా సైనిక బలాల అధిపతి వాంగ్ కోహాను రెడ్‌గార్డులు అరెస్టు చేశారని. అయితే తక్షణం అదనపు బలాలను టిబెట్‌కు పంపాలని రెడ్‌గార్డులు రక్షణ మంత్రి లిన్‌పియావోకు తంతి పంపారని కూడా మాస్కో రేడియో పేర్కొన్నది.

ఇన్నర్ మంగోలియాలోని రెడార్మీ నుంచి రెడ్‌గార్డులు తీవ్ర ప్రతిఘటనను ఎదుర్కొంటున్నారని. అక్కడి సైనికాధిపత్యం యావత్తూ మావో ముఠాను వ్యతిరేకిస్తున్నదనికూడా మాస్కోరేడియో తెలిపింది,

మావో అనుచరులలో కొందరిపై సైనిక పత్రిక విమర్శ

మావో అనుచరులలో కొందరు బూర్జువా ధోరణులను ప్రదర్శిస్తున్నారని, దీనివల్ల మావో ప్రత్యర్థులపై ప్రస్తుతం సాగిస్తున్న ఉద్యమానికి దెబ్బ తగులుతున్నదని చైనా సైనిక పత్రిక "లిబరేషన్ ఆర్మీ డెయిలీ" నేడు విమర్శించింది.

మావో అనుచరులలో ఈ క్రింది బూర్జువా ధోరణులు వ్యక్తమవుతున్నట్టు ఆ పత్రిక పేర్కొన్నదని నవచైనా వార్తా సంస్థ ప్రకటించింది.

సార్వత్రిక ప్రయోజనాన్ని అలక్ష్యం చేయటం, నిర్మాణ సంబంధమైన క్రమశిక్షణను పాటించక పోవటం. అవర ప్రజాస్వామ్యం, ఉదారవాదం, వ్యక్తిమహాత్మ్యవాదం మావో అనుచరులలో పెరుగుతున్నదని ఆ పత్రిక విమర్శించింది,

కేంద్ర కమిటీ ప్రచారశాఖ అధిపతిగా కొత్తవ్యక్తి

చైనా కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ ప్రచారశాఖ అధిపతిగా పార్టీ పత్రిక 'పీపుల్స్ డెయిలీ' ప్రధాన సంపాదకుడు వాంగ్‌లీ నియమించబడినట్టు జపాను పత్రికలు ప్రకటించాయి.

ఇంతకుముందు ఆ పదవిలో టావోచు వుండేవాడు. ఆయన లీషావ్‌చీ వర్గానికి చెందినవాడని చెప్పి మావోముఠా ఆయనను ఆ పదవినుంచి తొలగించింది.

సోవియట్ సరిహద్దులలో చైనా కవ్వింపు చర్యలు

దూరప్రాచ్యంలోని సోవియట్ సరిహద్దులలో చైనా సైనిక దళాలు ఇటీవల కవ్వింపు చర్యలను ప్రారంభించినట్టు తెలుస్తున్నది.

చైనా కవ్వింపు చర్యలవల్ల ఇటీవల ఒక చోట సంఘర్షణలుకూడా జరిగినట్టు తెలుస్తున్నది.

వ్లాడివాస్టక్‌కు ఉత్తరదిశగా సోవియట్-చైనా సరిహద్దు అయిన ఒక నదిపై జరిగిన ఈ సంఘర్షణలను గురించి పెకింగ్‌లో రెడ్‌గార్డులు జారీ చేసిన పోస్టర్‌లో ఈ క్రింది విధంగా చిత్రించారు,

"అనేకమంది రష్యన్లను చైనా సైనికులు ఖైదీలుగా పట్టుకొన్నారు. అయితే తరువాత వారందరిని వదలిపెట్టారు, తమను ఖైదీలుగా పట్టుకొన్న వారు ప్రదర్శించిన ఉదారబుద్ధికి రష్యన్లు కృతజ్ఞత తెలిపారు."

రాయబార కార్యాలయంపై ముట్టడి విరమణ

పెకింగ్‌లోని సోవియట్ రాయబార కార్యాలయంపై ముట్టడిని రెడ్ గార్డులు ఎందుచేతనోగాని విరమించుకొన్నారు.

సోవియట్ దౌత్య ఉద్యోగులు ఇక నిర్భయంగా బయటకు వెళ్ళవచ్చునని చైనా విదేశాంగశాఖ అధికారులు పోన్ ద్వారా తెలియజేశారు.

సోవియట్ దౌత్య అధికారులు చైనా విదేశాంగశాఖ కార్యాలయానికి వెళ్ళగా, చైనా విదేశాంగశాఖ వారిని దౌత్యమర్యాదలతో స్వీకరించింది.

సోవియట్ దౌత్య ఉద్యోగులు ఉత్తర వియత్నామ్ రాయబార కార్యాలయానికి కూడా వెళ్ళి తనిఖీయిన ఉత్తర వియత్నామ్ రాయబారి ట్రాన్‌టోన్‌చిన్‌కు శ్రద్ధాంజలి ఘటించారు.

మావో వ్యతిరేకులను అణచడమే సైనికపాలన ధ్యేయమని వెల్లడి

పెకింగ్, ఫిబ్రవరి 13

పెకింగ్ నగరాన్ని సైన్యం పూర్తిగా తన ఆధీనంలోకి తీసుకొని సైనిక పాలన నెలకొల్పింది.

చైనా సైనికులతో నిండిన ట్రక్కులన్నీ పెకింగ్ నగరమధ్యంలోకి రణగొణధ్వనులు చేస్తూ ప్రవేశించి వట్టణంలోని పబ్లిక్ సెక్యూరిటీ ఆఫీసును వశపరచుకొన్నాయి.

ఇప్పటినుండి, పోలీసులు, ఇతర రక్షణ సిబ్బంది పెకింగ్ నగరంలో నూతనంగా నెలకొల్పబడిన సైనిక మంత్రుల కమిటీ ఆదేశాలను శిరసావహించాలని కమ్యూనిస్టు పార్టీ ఆదేశించింది.

12 ట్రక్కులనిండా సైనికులు నగరంలో ప్రవేశించిన టీనామెన్ స్క్వేర్‌లోని పబ్లిక్ సెక్యూరిటీ ఆఫీసుముందుగల పోలీసు బలగాలను తొలగించివేసి వారు ఆస్థానాలను ఆక్రమించారు. కార్యాలయం భవనం వెలుపలగల పోలీసు గస్తీవార్లను సైతం తొలగించి సైనికులను నియమించారు.

మిగతా సైనికులు ఇతర పోలీసు స్టేషన్లను ఆక్రమించుకొనడానికి వెళ్ళారు.

పెకింగ్‌నగరాన్ని సైన్యం ఆధీనం చేసుకొనడంతో ఇక్కడ డిసెంబరు ప్రారంభం నుండీ కొనసాగుతున్న రెడ్‌గార్డుల పరిపాలన అంతమైంది. డిసెంబరు మాసంలో నగరంలో వివిధ కార్యాలయాలలో నిర్బంధిని బర్తరఫ్ చేసి రెడ్‌గార్డులు అధికారం స్వీకరించారు. దీనితో నగరం మొత్తంలో అవ్యవస్థ ప్రబలి పరిపాలన పూర్తిగా స్తంభించి పోయింది

సైన్యం నేడు పెకింగ్ నగరాన్ని స్వాధీనం చేసుకొనడం పెకింగ్‌లోని రెడ్‌గార్డులందరినీ వంపించి వేయడానికేనని పెకింగ్ నుండి జపాన్ విలేకరులు నేడు టోకియోకు సమాచారం పంపారు.

మావో వ్యతిరేకులందరి అణచివేతకే సైన్యం

ఈ సైన్యం పెకింగ్ నగరంలోని మావో వ్యతిరేక శక్తులందరినీ అణచి వేస్తుందని మావో అనుకూల వాదులను బలపరుస్తుందని చైనా కమ్యూనిస్టుపార్టీ గరర్రాత్రి వార్తాసంస్థలు ప్రకటించింది.

మావో భావన ప్రాతిపదికపై నూతన కమ్యూన్ ఆవిర్భవించే వరకు పెకింగ్‌నగరం సైనిక పాలనలో వుంటుంది. ఈ సైనిక పాలనను మావో తన ప్రత్యర్థులను అణచివేయడానికి మంచి అవకాశంగా వినియోగించు కొనగలడని భావించబడుతున్నది.

గత కి మాసాలుగా మూసివేసిన ప్రాథమిక, మాధ్యమిక పాఠశాలలను కొన్నింటిని నేడు తెరిచారు.

చైనా ప్రచారశాఖ అధిపతిగా చైనా కమ్యూనిస్టుపార్టీ నేడు వాంగ్‌లీని నియమించింది. ఈ స్థానంలోవున్న టావోచును కొంతకాలంక్రితమే మావో వ్యతిరేకి అనే పేరుతో బర్తరఫ్ చేసిన విషయం పాఠకులకు విదితమే.

కాసరగోడ్ పార్లమెంటు సీటుకు తీవ్రమైన పోటీ

కాసరగోడ్, ఫిబ్రవరి 13

కేరళ రాష్ట్రంలోని కాసరగోడ్ పార్లమెంటు నియోజకవర్గంలో ఈ సారి తీవ్రమైన పోటీ జరుగుతుందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు,

ఈ నియోజకవర్గంలో ఐక్య సంఘటన తరపున మార్క్సిస్టుపార్టీ నాయకులు శ్రీ ఎ. కె. గోపాలన్ పోటీచేస్తున్నారు.

కాంగ్రెస్ అభ్యర్థిగా శ్రీ టి. వి. బతకుటి పోటీ చేస్తున్నారు. జనసంఘ అభ్యర్థి శ్రీ యం.ఉమానాథరావు కూడా పోటీలో వున్నారు.

సి. బి. గుప్తాకు తీవ్రమైన పోటీ

లక్నో ఫిబ్రవరి 14

ఉత్తరప్రదేశ్ కాంగ్రెసు నాయకులు శ్రీ సి. బి. గుప్తా ఈసారి రాజీవేట్ అసెంబ్లీ నియోజక వర్గంలో తీవ్రమైన పోటీని ఎదుర్కొంటున్నారు. శ్రీ గోవిందసింగ్ మహా ఇండిపెండెంటు అభ్యర్థిగా ఈ నియోజకవర్గంలో పోటీ చేస్తున్నారు.దాదాపు ప్రతిపక్షాలన్నీ ఈయన అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ శ్రీ సి. బి. గుప్తాను ఓడించాలనే పట్టుదలతో పని చేస్తున్నారు.

శ్రీ సి. బి. గుప్తా విస్తృతంగా డబ్బు ఖర్చుపెడుతూ ఎన్నికల ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు.

ఇండిపెండెంటు అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రీ మహా ఈ నియోజకవర్గ ప్రజలకు కొత్తకాదు.

1952 ఎన్నికల్లో డిప్యూటీ స్పీకరు కీర్తిశేషులు హరగోవిందవంత్‌పై పోటీచేసి 192 ఓట్ల తేడాతో మాత్రమే ఓడిపోయారు. ఆ తర్వాత 1957 లో కాంగ్రెస్ అభ్యర్థిపై వేయి ఓట్ల తేడాతో మాత్రమే ఓడిపోయారు.

శ్రీ సి. బి. గుప్తా లక్నోలోనూ, మీరాట్ నియోజకవర్గాల్లో ఓడిపోయిన అనంతరం 1962 రాజీవేట్ నియోజకవర్గంలో పోటీచేసి గెలుపొందారు. అప్పుడు శ్రీ మహా పోటీ చేయలేదు.

శ్రీ సి. బి. గుప్తా ఎన్నికల ప్రచారానికి ఎక్కడ తిరిగినా నల్లజెండాలు ప్రదర్శనలు ఎదురౌతున్నాయి. అయితే డబ్బు పెట్టి ఓట్లను కొనిగెల్వగలననే ఆశతో శ్రీ సి. బి. గుప్తా ఉన్నారు.

కేంద్ర మంత్రి శ్రీ అహ్మద్‌కు గడ్డు పరిస్థితి

షిల్లాంగ్, ఫిబ్రవరి 14

కేంద్ర మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీఅహ్మద్ అస్సాంలోని ఒక పార్లమెంటరీ నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్నారు. ఈయనపై జనసంఘ్ అభ్యర్థి శ్రీ ప్రసన్నలాల్‌చౌదరి పోటీచేస్తున్నారు.

శ్రీ చౌదరి స్వాతంత్ర్య పోరాట దినాల్లో దేశ భక్తకవిగా పేరుప్రఖ్యాతలార్జించుకున్నారు. ఎన్నికల రంగంలోకి ఆయన దిగటం ఇదే ప్రథమం.

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ చాలిహా వర్గం ఈ నియోజకవర్గంలో శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ ఓటమికి కృషి చేస్తున్నట్లు తెలుస్తున్నది.

సుభద్రాజోషి, వాజ్‌పాయ్‌ల మధ్య తీవ్రమైన పోటీ

ఉత్తరప్రదేశ్ బలరామ్‌పూర్ పార్లమెంటరీ నియోజకవర్గంనుండి కాంగ్రెస్‌అభ్యర్థిగా శ్రీమతి సుభద్రాజోషి పోటీచేస్తున్నారు. ఇక్కడ జనసంఘం అభ్యర్థిగా శ్రీ అటల్ బిహారీవాజ్‌పాయ్ పోటీ చేస్తున్నారు. కాంగ్రెసుకు పడే ముస్లిం ఓట్లను చీల్చేందుకై జనసంఘ్, స్వతంత్రపార్టీని కోరి ముస్లిం అభ్యర్థి నిరంగంలోకి తెచ్చినట్లు తెలుస్తున్నది.

పోటీ సుభద్రాజోషి, వాజ్‌పాయ్‌ల మధ్య తీవ్రంగా వున్నది.

ఈ నియోజకవర్గంలో 1957 లో ముస్లిం కాంగ్రెస్ అభ్యర్థిని ఓడించి, జనసంఘ్ అభ్యర్థి శ్రీ వాజ్‌పాయ్ 10 వేల మెజారిటీతో నెగ్గారు. 1962 లో శ్రీమతి సుభద్రా జోషి శ్రీ వాజ్‌పాయ్ పై రెండు వేలఓట్ల మెజారిటీతో గెలిచారు. అయితే అప్పుడు నెహ్రూ పర్యటన శ్రీమతి జోషి గెలుపుకు ఉపయోగపడినట్లు చెప్పబడుతున్నది.

కాంగ్రెస్ నాయకులు శ్రీ సి. బి. గుప్తా అనుయాయులు జనసంఘ్ అభ్యర్థి గెలుపుకై కృషి చేస్తున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది.

శ్రీ రాజగోపాలరావు అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ

సత్యనారాయణపురంలో ఫిబ్రవరి 11 శనివారంనాడు జరిగిన మహిళా ప్రదర్శన

పోలింగ్ తేదీనాడు పార్టీ కార్యకర్తలవిధులు

విజయవాడ, ఫిబ్రవరి 13

ఫిబ్రవరి 15 వ తేదీనుంచి ప్రారంభం కానున్న సార్వత్రిక ఎన్నికల సమయంలో పోలింగ్ తేదీలనాడు పార్టీ కార్యకర్తలు నిర్వర్తించవలసిన విధులను వివరిస్తూ ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి ఎన్నికల కార్యాలయం ఈ దిగువ ప్రకటన చేస్తున్నది.

కమ్యూనిస్టుపార్టీ ఎన్నికల ప్రచారం నూతన పుంతలకు వచ్చింది. నలలలో వూరేగింపులలో ప్రజానీకం ఉత్సాహంతో పాల్గొంటున్నది. ఓటర్లు మన పార్టీ అభ్యర్థులను గెలిపించడానికి సుముఖంగా వున్నారు.

ఐతే పంటలు పండినా మామూలు చేసుకోవడం, ధాన్యం యింటికి చేర్చుకోవడం ఎంత ప్రాముఖ్యమో అందరికీ తెలిసిన సంగతే, కాబట్టి పోలింగ్ తేదీన కమ్యూనిస్టుపార్టీకి ఓటిచ్చేవారందరినీ సమీకరించి, పోలింగ్ చేయించుకోవడం పైనే మన అభ్యర్థుల విజయం ఆధారపడివుంటుంది. అందుచేత కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలందరూ ఈ క్రింది తక్షణ కర్తవ్యాలను బచ్చిగంగా నిర్వహించాలి.

(1) వివిధ ప్రాంతాలలోనూ, వీధులలోనూవున్న మన ఓటర్లందరనూ పోలింగుకు తీసుకువచ్చేందుకు ముందుగానే వివరాలతో ప్లాను వేసుకోవాలి.

(2) గ్రామాంతరాలకు వెళ్ళిన ఓటర్లను, పోలింగు తేదీకి ఓటింగ్‌వున్న చోటుకు రప్పించుకునేందుకు ముందుగానే ఏర్పాట్లు చేయాలి.

(3) పోలింగ్ తేదీన పనులు మానివేసి, తమ ఓట్లను వేసేందుకు తయారుగా వుండాలని ఓటర్లకు ముందుగానే విజ్ఞప్తి చేయాలి

(4) ముందుగానే వేసుకున్న ప్లాను ప్రకారం పోలింగ్ తేదీన ఉదయానే ఓటర్లను పోలింగ్‌కు తీసుకువచ్చి, క్యూలో నిలబెట్టాలి.

పోలింగ్ స్టేషన్‌లేని గ్రామాలనుంచి వచ్చే ఓటర్లను ఉదయానే భోజనాలు చేయించి, పోలింగుకు తీసుకురావాలి.

దక్షిణ నెల్లూరు పరిస్థితి

(పేజీ తరువాయి)

11 వ తేదీరాత్రి ఈ మాయ, 12 వ తేదీన ముత్కూరులలో జరిగిన బహిరంగసభలలో ప్రసంగించారు.

కాంగ్రెసు ప్రజా వ్యతిరేక విధానాలను ఆయన నిశితంగా విమర్శిస్తూ, కాంగ్రెసు రాజ్యం బ్లాకు మార్కెటు దాదులు, లంచగొండుల రాజ్యంగా మారిపోయిందని, 20 యేండ్ల పాలన అనంతరం దేశ ఆర్థిక విధానాన్ని ఈ నాడు సంక్షోభంలో కాంగ్రెసు పడవేసిందని, దేశాన్ని అమెరికాకుతాకట్టుపెట్టే పద్ధతిలో వ్యవహరిస్తున్నదని, ఈ గుత్తాధిపతుల, లంచగొండుల రాజ్యాన్ని ఓడించాలని ప్రజానీకానికి విజ్ఞప్తిచేశారు.

గత 35 సంవత్సరాలుగా ఆంధ్రదేశంలో రైతుకూలీ, మధ్యతరగతి ప్రజానీకంకోసం కమ్యూనిస్టుపార్టీ చేసిన కృషిని నిర్మించిన ఉద్యమాలను ఆయన వివరించారు.

నిజమైన ప్రజాసేవకులైన కమ్యూనిస్టు అభ్యర్థులకు విజయం చేకూర్చాలని, నర్సాపల్లి శాసనసభ అభ్యర్థి శ్రీ నర్సన్న వేమయ్య నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి శ్రీ తేరే రాయప్పలకు ఓట్లిచ్చి విజయం చేకూర్చాలని శ్రీ కృష్ణారావు ప్రజానీకానికి విజ్ఞప్తి చేశారు.

నెల్లూరు నియోజకవర్గ పరిస్థితి

నెల్లూరుపట్టణ నియోజకవర్గంలో ప్రముఖ కార్మిక నాయకులు శ్రీ పరుచూరి రామకోటయ్య కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు.

కాంగ్రెసు పార్టీ అభ్యర్థిగా శ్రీ వెన్నెలకంటి రాఘవయ్య, జనసంఘం తరపున శ్రీ మాధవరావు. మార్క్సిస్టు పార్టీ అభ్యర్థిగా శ్రీ యస్. వి. కృష్ణయ్య పోటీ చేస్తున్నారు.

పట్టణంలోని కార్మిక సంఘాలన్నీ కమ్యూనిస్టు అభ్యర్థిని బలపరుస్తున్నాయి గత యిరవై సంవత్సరాలుగా శ్రీ రామకోటయ్య చేస్తున్న నేత ప్రజానేత పట్టణంలో నిరుపేద, మధ్యతరగతి ప్రజానీకం ఆదరాభిమానాలను చూరగొన్నది. మధ్యతరగతి, పేదప్రజానీకం శ్రీ రామకోటయ్యకు ఓటు చేయాలనే కృతనిశ్చయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

కమ్యూనిస్టు అభ్యర్థి గెలుపుకై ప్రతి వార్డులో బహిరంగ సభలు, సమావేశాలు జరుగుతున్నాయి ఇంటింటికి ప్రచారం సాగుతున్నది. శ్రీ రామకోటయ్య నియోజకవర్గంలోని ఓటర్లను స్వయంగా కలుసుకుంటున్నారు.

ప్రముఖ న్యాయవాది, కార్మిక నాయకులు శ్రీ అనంతరామయ్య, నీలకంఠ కృష్ణయ్యలు ఈ ప్రచార కార్యక్రమంలో ప్రధాన పాత్రధారులౌతున్నారు.

శ్రీమతి సి. హెచ్.అంబ నాయకత్వాన మహిళాసంఘం ఇంటింటికి తిరిగి ప్రచార ఉద్యమం సాగిస్తున్నది. శ్రీ రామకోటయ్య కమ్యూనిస్టు అభ్యర్థిగా 1962 ఎన్నికలలో కూడా ఇదే నియోజకవర్గంనుండి పోటీ చేశారు.

మార్క్సిస్టుపార్టీ అభ్యర్థిగా పోటీచేస్తున్న శ్రీ యన్. వి. కృష్ణయ్య రాజకీయాలకొత్త. ఈ పట్టణానికి కూడా క్రొత్తవాడు.

ఈ ఎన్నికలలో కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ రామకోటయ్యనైపు ప్రజాభిప్రాయం మొగ్గుగా ఉన్నది. వాతావరణం ఈయనకే అనుకూలంగా ఉన్నదని, విజయావకాశాలు బలంగా ఉన్నాయని యిక్కడి ప్రజలు భావిస్తున్నారు.

రెచ్చిపోయిన మార్క్సిస్టు పార్టీ చర్యలు

మార్క్సిస్టుపార్టీ మాత్రం తమకు పెద్దగా ఓట్లురాకపోయినా ప్రచార హడావుడిమాత్రం పెద్దగా చేస్తున్నారు. పట్టణాలలోని అనేక తావులలో రెండు నిలువుల యెత్తున సుత్తి - కొడవలి గుర్తులను పెట్టారు. ఈ నెల 12 వ తేదీన పెద్ద యెత్తున సైకిల్ ప్రదర్శన జరపాలని చేసిన ప్రయత్నాలు నెరవేరలేదు. వాతావరణం తమకు అనుకూలంగా లేక పోయే సరికి, మార్క్సిస్టు వాడు రెచ్చిపోయి కాంగ్రెసు జననంఘ అభ్యర్థులను ఓడించాలనే దానికంటే ప్రధానంగా కమ్యూనిస్టు అభ్యర్థిని ఓడించాలని ఊదేగుతున్నారు. ఇటీవలజరిగిన సైకిల్ ప్రదర్శనలో 'రామకోటయ్యను ఓడించాలి' 'ఇందిరమ్మల్ని మోస్తున్న డాంగేను ఓడించాలి' అని ఉక్రోషంతో నినాదాలు యిచ్చారు.

కాంగ్రెసు వ్యతిరేకతకంటే కమ్యూనిస్టు పార్టీపట్ల మార్క్సిస్టుపార్టీకున్న వ్యతిరేకతను ప్రత్యక్షంగా చూస్తున్న ప్రజానీకం తమ అభ్యర్థిని నెల్లడించారు. మార్క్సిస్టుపార్టీ మంచినిర్ణయాలుగా డబ్బును ఖర్చు పెడుతూ కమ్యూనిస్టుఅభ్యర్థిని ఓడించడానికి చేస్తున్న ప్రయత్నంపట్ల ప్రజలు తీవ్ర నిరసనను వ్యక్తం చేస్తున్నారు.

ఏమైనప్పటికీ కార్మికులు, మధ్య తరగతి ప్రజానీకం శ్రీ రామకోటయ్యనైపు మొగ్గుగా ఉండటంవలన ఆయన విజయావకాశాలు బలంగా ఉన్నాయి.

పైతెలుపు నియోజక వర్గాలలోనూ ఈ నెల 21 వ తేదీన ఎన్నికలు జరుగనున్నాయి.

పెరూలో వరద భీభత్సం

25 గురి మరణం

లిమా, ఫిబ్రవరి 13

అండీస్‌పర్వతాలనుంచి వస్తున్న వరదల వల్ల పెరూ క్రొత్తగా ఏర్పడినప్రాంతం అంతా మునిగి 25 గురు మరణించారు.

వరదలవల్ల నదులు పొంగి సారవంతమయిన వంటభూములు నీట మునిగిపోయాయి.

పెరూలోని 85 కారం రోడ్లు నీట మునిగిపోయాయి.

విశ్వాసాలు-విమర్శలు

పిడివాదుల నిందారోపణలు

"కమ్యూనిస్టుపార్టీ బలాన్ని చూసి కంగుదిన్న రివిజనిస్టులు యిప్పుడు తమ ఎన్నికల ప్రచారంలో డబ్బును గ్రుమ్మరించడం ప్రారంభించారు. ప్రతివారికీ డబ్బు యిస్తామన డమో. యిప్పుడమోజరుగుతోంది.మీటింగ్‌కు వచ్చి పోయినందుకు కూడా డబ్బు యిస్తున్నారు. కమ్యూనిస్టు కార్యకర్తలను వ్యక్తులను కొనివేయడానికి డబ్బు సంచులను పట్టుకుని విపరీతంగా ప్రయత్నిస్తున్నారు."

ఇంత వచ్చి అబద్ధాన్ని, అపాతకల్పనను సృష్టించిందెవరు?

పిడివాదుల, పత్రిక "జనశక్తి" 14 వ తేదీ సంచికలో "అమ్మండిల్లా పరిస్థితి" అనే శీర్షిక క్రింద వ్రాసిన అవాకులు చవాకుల్లో భాగమే పై వాక్యం.

పాల్వంచ నియోజక వర్గంలో కమ్య

కాంగ్రెసు పార్టీతో పాటు, మార్క్సిస్టులను కూడ ఓడించండి

ఆ విధంగా ప్రజాస్వామికోద్యమాన్ని కాపాడాలని బందరుసభలో శ్రీరాజేశ్వరరావు విజ్ఞప్తి

వి.సి.సి.బ్యాంక్ ఉద్యోగులసమ్మె

3 వ రోజు కొనసాగింపు

విజయవాడ, ఫిబ్రవరి 13

విజయవాడ సెంట్రల్ కోఆపరేటివ్ బ్యాంకు ఉద్యోగులు నేటికి మూడురోజులుగా సమ్మె చేస్తున్నారు. ఉద్యోగులు శాంతియుతంగా బ్యాంక్ భవనంముందు బైఠాయింపు జరుపుతున్నారు.

మన రాష్ట్రంలో బ్యాంకింగ్ సహకార రంగంలో మొట్టమొదటి సమ్మె యిదే. తమ ఉద్యోగుల న్యాయమైన కోర్కెలను తిరస్కరించి సమ్మెకు కారణభూతులైనవారు యీ బ్యాంక్‌చైర్మన్ శ్రీ దాల వీరరాఘవయ్యగారే అని ఆంధ్రప్రదేశ్ బ్యాంక్ ఉద్యోగుల సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. సుందరరావు నేడిక్కడ విడుదల చేసిన ఒకపత్రికా ప్రకటనలో చెప్పారు. మేనేజిమెంటు ప్రదర్శించిన మొండివైఖరి ఫలితంగా ఉద్యోగులుచేసిన రాజీప్రయత్నాలు ఫలింపలేదు. సమ్మె అనివార్యమైంది అని ఆయన యీ ప్రకటనలో తెలియజేశారు.

ఉద్యోగుల నాలుగు కోర్కెల్లో ప్రధానమైనవి: 25 శాతం తాత్కాలిక భృతి, మేనేజిమెంటు యూనియన్‌పై కక్షతో ఉద్యోగం నుంచి తొలగించిన సంస్థ కోశాధికారి శ్రీ వెంకటేశ్వరరావుగారిని తిరిగి పనిలో పెట్టుకోవడం. శనివారంనాడు రీజినల్ లేబర్ కమిషనర్ సమక్షంలో జరిగిన సంప్రతింపుల సందర్భంలో కూడా బ్యాంక్ మేనేజిమెంటు చాలా సానుభూతి ధోరణితో, చాలా నిర్లక్ష్యంగానూ, మొండిగానూ, వ్యవహరించింది అని శ్రీ సుందరరావు తెలియజేశారు.

మేనేజిమెంటు వారు తమ ఆస్తుల భద్రతకేదో ప్రమాదం వాటిల్లినట్లు పోలీసు కాపలా ఏర్పాటు చేసుకున్నారు. వారి యీ ఆందోళనకు ఎలాంటి ఆధారం లేదని సర్వులకూ నమ్మకం కలిగేలా ఉద్యోగులు చాలా హుందాగానూ, శాంతియుతంగానూ వ్యవహరిస్తూ, బ్యాంకుతో లావాదేవీలు కలిగిన అన్ని తరగతులవారి ప్రశంసలకు పాత్రులవుతున్నారు.

సమ్మె జయప్రదంగా సాగుతున్నది. విజయవాడ పట్టణంలోని ప్రధాన బ్యాంకుల్లో ఒకటైన యీ సంస్థలో పని చాలాభాగం నిలిచిపోయివుంది

అయినా మేనేజిమెంటు ప్రతిష్టకోసం పెనుగులాడుతున్నట్లు కన్పిస్తున్నది. ఉద్యోగులకు అనునిత్యం క్రమశిక్షణగురించి హితోపదేశాలుచేసే, వారే క్రమశిక్షణా రాహిత్యానికి పాల్పడుతున్నారు. సమ్మెను భగ్నంచేయాలనే కాపట్యం వారికిపట్టింది. క్రమశిక్షణకు సంబంధించిన ఆరోపణలపై రెండు సంవత్సరాలుగా జీతం నష్టమీద సెలవులో వున్న ఒక ఉద్యోగిని మేనేజిమెంటు హుటాహుటిని పిలిపించి, యీ రోజు పనిలో పెట్టుకొంది.

ఉద్యోగులు యిప్పటికైనా మేనేజిమెంటులో గౌరవప్రదమైన రాజీకి సిద్ధంగానే వున్నారు. అది సాధ్యం కానంతవరకు సమ్మెను కొనసాగించాలనే కృత నిశ్చయంతోనూ వున్నారు అని శ్రీ సుందరరావు తమ ప్రకటనలో తెలియజేశారు.

చల్లపల్లి చక్కెర కార్మిక సమ్మె

చల్లపల్లి, ఫిబ్రవరి 13

తమతో లోగడ యజమానులు చేసుకొన్న అగ్రిమెంటును వారు అమలు పరచనందువలన విడిలేక 10వ తేదీ ఉదయం నుండి చల్లపల్లి చక్కెర ఫ్యాక్టరీ కార్మికులు సమ్మె ప్రారంభించారు.

చల్లపల్లి జమీందారుకు చెందిన చల్లపల్లి చక్కెర ఫ్యాక్టరీ కార్మికులు 1966 జనవరిలో యూనియన్ నిర్మించుకొన్నారు. అప్పటి నుండి యజమానితో సామరస్యపూర్వకముగా ప్రవర్తించుకొనే, 24.12.66 తేదీన యజమానులకు తమ కోర్కెలను తీర్చవలసందిగా నోటీసు యిచ్చారు. చివరకు యజమానులు, కార్మికులు 8.1.67 తేదీన ఒక అగ్రిమెంటుకు వచ్చారు. చివరకు యజమానులు ఆ అగ్రిమెంటునుగూడ అమలుపరచకపోవుటవలన కార్మికులు గత్యంతరంలేక ఫిబ్రవరి 10 వ తేదీ ఉదయం పదిగంటల నుండి సమ్మె చేస్తున్నారు. ఉదయం షిఫ్టులో ఒక కార్మికుడు గూడ పనిలో కాలేదు. చెరకు వైటల నడాయ సానుభూతులు కార్మికుల పైపునే వున్నాయి.

భద్రతా దళాలపై మిజోల కాల్పులు

లుంగ్‌లెహా సబ్‌డివిజన్‌లో

షిల్లాంగ్, ఫిబ్రవరి 13

మిజో కొండల ప్రాంతంలోని లుంగ్‌లెహా సబ్‌డివిజన్‌లోని తాపుపూర్ వద్దలోని భద్రతా దళాలపై గత రాత్రి మిజో తిరుగుబాటుదారులమీద ఆయుధాలతో ఉరూరులో కాల్పులు జరిపినట్లు నేడిక్కడికి విశ్వసనీయ వర్గాలద్వారా అందినవార్త తెలుపుతున్నాయి.

భద్రతాదళాలకొల్పులు త్రిప్పికొట్టాయి. 30 నిముషాలపైగా కాల్పులు జరిగాయి. ఉభయ పక్షాలకు నష్టం వాటిల్లింది.

సాంస్కృతిక విప్లవం పేరున చైనాలోని నిర్బంధంపై విమర్శ

బందరు, ఫిబ్రవరి 13

20 సంవత్సరాలు ప్రజలను పీల్చి పిప్పిచేసిన కాంగ్రెసునూ; ప్రజాసేవచేస్తున్న కమ్యూనిస్టుపార్టీని, ప్రజాస్వామికవాదులను ఓడించటమే పరమలక్ష్యంగా పెట్టుకొన్న మార్క్సిస్టులనూ ఓడించి కమ్యూనిస్టు పుద్యమాన్ని ప్రజాస్వామికోద్యమాన్ని కాపాడాలని బందరులో 10 వేలమంది హాజరైన సభలో, భారత కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ రాజేశ్వరరావు విజ్ఞప్తి చేశారు

నిన్న సాయంత్రం బందరు మునిసిపల్ పార్కులో పట్టణ కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యాన పెద్ద బహిరంగసభ బందరు పార్లమెంటు కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ బొల్లిముంత శివరామకృష్ణ అధ్యక్షతను జరిగింది. 10 వేలమంది-ప్రజలు వుద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, చేతివృత్తులవారు, లాయర్లు' డాక్టర్లు, వ్యాపారస్తులు అన్నివర్గాల ప్రజలు-సభకు విచ్చేశారు.

అధ్యక్షులు శ్రీ బొల్లిముంత శివరామకృష్ణ 20 సంవత్సరాల కాంగ్రెసు పరిపాలనలో ప్రజలు ఎలా దోపిడీకి గురికాబడింది వివరించారు. మొదటి ప్రణాళికలో 30 లక్షలు నిరుద్యోగులు కాగా, రెండవ ప్రణాళికలో 3 వ ప్రణాళికకు 1 కోటి 20 లక్షలకు పెరిగిపోయిందన్నారు. కరణం వివరించగా పెరిగిపోతున్నాయనీ, సామాన్య ప్రజానీకం యమయాతనలకు గురికాబడుతున్నదనీ, దేశంలోని సంపద అంతా కేవలం 75 కుటుంబాలకు ధారాదత్తం చేయబడుతోందనీ. అసమానత, అక్రమపక్షపాతం, లంచగొండితనం, దుబారా కాంగ్రెసు పరిపాలనకు మూలమైందని విమర్శించారు. ప్రతి చిన్న సమస్యా సమ్మె లు, లాఠీఛార్జీలు, చివరకు పోలీసుల కాల్పుల అనంతరంగాని యీ కాంగ్రెసు నాయకుల దృష్టికిరాదన్నారు. ప్రభుత్వోద్యోగులూ, ఉపాధ్యాయులు, కార్మికులు ప్రతుకుతెరువుకొరకు అనేక పోరాటాలు చేయాల్సి వస్తోందన్నారు. ప్రజల సమస్యలు యీ ప్రతుత్వాధినేతలకు పట్టలేదనీ ఖండించారు. వారి ముఠా తగాదాల వల్ల విశాఖ ఉక్కు-ఆంధ్రుల హక్కు అనే ప్రజాభావంపై ముప్పైరెండు నిండు ప్రాణాలను బలిగొన్నారనీ ఖండించారు. కాంగ్రెసును ఓడించుట ప్రజలందరి కర్తవ్యమని ప్రజలు పడుతున్న బాధలను ఉదాహరణలతో వివరించారు.

శ్రీ రాజేశ్వరరావు ప్రసంగం

శ్రీ వంద్ర రాజేశ్వరరావుగారు కాంగ్రెసు పాలన అనే విషయమైంపో ఇలావివరించారు:

"కాలాలు, విద్యాలు కోట్లుకోట్లు సంపద పెంచుకుంటూ వుంటే సామాన్య ప్రజలు ఆకలి బాధలకు గురి అవుతున్నారు. కాలిమ సంపద కొద్దిమంది చేతులలో మాత్రం పుండిపోయి మిగిలిన అశేష ప్రజానీకం ఆకలి బాధలకు గురిచేయ బడుతున్నారు. ఈరోజు కాంగ్రెసును గురించి చెప్పనవసరం లేదు. అందరికీ స్వయంగా తెలుసు. నిరుద్యోగం పెరిగిపోయి అల్లాడుతూ వుండే యీ ప్రభుత్వం స్వయంవరన యంత్రాలను తెచ్చి విద్యావంతుల్ని కూడా నిరుద్యోగుల్ని గా చేస్తోంది. ప్రొఫెసర్లని డాక్టర్లని కూడా యీ ప్రభుత్వం లాఠీలకు తుపాకులను గురిచేస్తోంది. విద్యాసమస్యలు పరిష్కరించక విద్యార్థుల్ని అతి దారుణంగా కాలేజీల్లో కాల్చి వంపుతోంది. ప్రభుత్వ వుద్యోగుల సంగతి యిక చెప్పనవసరం లేదు. అందువల్ల కాంగ్రెసును ఓడించుట అందరి కర్తవ్యం. దాదృత. దానికి కమ్యూనిస్టుపార్టీ శాయశక్తులా పనిచేసింది.

కమ్యూనిస్టులను ఓడించడమే మార్క్సిస్టుల ప్రధాన వైఖరి

కాని మా నుండి విడిపోయి వేరేపార్టీ పెట్టుకొన్న మార్క్సిస్టుపార్టీవారు కాంగ్రెసును ఓడించుటకంటే మమ్మల్ని ఓడించుటకు పూనుకొన్నారు. ఇప్పుడు కమ్యూనిస్టుపార్టీని ఓడిస్తే తర్వాత 3 సంవత్సరాలకు కాంగ్రెసును ఓడించవచ్చునని సిద్ధాంతీకరించారు. సామ్రాజ్యవాదాన్ని అమెరికాను ఓడించాలంటేయియ సోవియట్ యూనియన్‌ను రిజిషనిజాన్ని ఓడించాలని చైనా కమ్యూనిస్టుపార్టీ తీసుకొన్న వైఖరినే వీరుకూడా తీసుకొన్నారు. చైనా విడివాదానికి పరాకాష్ఠ సాంస్కృతిక విప్లవం. సాంస్కృతిక విప్లవం పేరిట చైనాలో మావో విడివాద మితవాద కమ్యూనిస్టుపార్టీ నిర్మాణ సూత్రాలను గాలికి వదిలి తన ప్రత్యర్థులను నిర్మూలించడానికి, కమ్యూనిస్టు పుద్యమ చరిత్రలో ఎన్నడూ కనీవినీ ఎరుగని అమానుష పద్ధతులు అవలంబిస్తున్నది. కార్మిక సంఘాలను పార్టీ కమిటీలను రద్దుచేస్తున్నారు. మా నుండి విడిపోయినవారు యీ వార్తలన్నీ చూస్తూనే వ్యతికలవార్తలని త్రోసిపుచ్చేస్తున్నారు. చైనా పార్టీ పత్రికల నుండి వారి కేడియోల నుండి వస్తున్నవార్తలే వీటిని బలపరుచేస్తున్నాయి వీటికి మార్క్సిస్టువార్తా వారు ఏమంటారు?

మా నుండి విడిపోయినవారు మమ్మల్ని రిజిషనిస్టులని, రాంగేస్టులు అని అంటున్నారు. అయినా వారిని మేము మార్క్సిస్టులని వారు తమనుండుకున్నా వీరితోనే పోరాడుతున్నాము. మార్క్సిస్టు నోరుకు నిరాశ్రయం అంతోకాలం వాడలేదు. చైనా దౌత్య కార్యాలయంద్వారా అందచేస్తున్న సహాయపరికరాల ద్వారానే చైనా మనుషుల నిర్మాణం ప్రేరణపుతోంది కొన్ని విషయాలు ప్రజలకు వార్తలమ్మలకు పరిశీలనకు వైఖరిపెట్టి వివరిస్తాను. చైనా పార్టీ తన నమస్కరించి అయిన లైన పెట్టాల్సివస్తోంది. ప్రజలంతా జడ్జీలు. మీరు తీర్పు యివ్వాలి.

పార్టీ అంతరంగికవిషయాల్లో చైనా పార్టీ జోక్యం

భారత కమ్యూనిస్టుపార్టీ అంతరంగిక వ్యవహారాలలో చైనా నాయకుల జోక్యం 1957లో భారత - చైనా సరిహద్దు తగవులతోనే ప్రారంభం అయింది. భారత కమ్యూనిస్టుపార్టీ లేఖలద్వారా ప్రతినిధులను పంపుటద్వారా చైనాపార్టీ తప్పు మార్గాన్ని వ్యతిరేకించింది. 1962లో చైనా భారత సరిహద్దులను దాటి 70 మైళ్లు లోనికి దొచుకొని వచ్చిన తరుణంలో సాయుధ తిరుగుబాటు తీసుకొని రమ్మని పిలుపు యిచ్చింది. దానిని యేమనాలి? దేశం రాజాలని భూస్వాములని పెట్టుబడిదారులని కాదు. ప్రజలది. దేశాన్ని రక్షించుకొనే బాధ్యత ప్రజలది. ప్రజల లేకుంటే దేశమే లేదు. అందువల్ల మేము దేశ రక్షణకు పూనుకొన్నాం. మేము యుద్ధరంగంలోకి వెళ్ళాం. తుపాకులను, మర ఫిరంగులకు ఎదురు నిలిచాం. వారు మమ్మల్ని కాంగ్రెసు ఏజంట్లు అని అంటున్నారు. ప్రజల పోరాటాలకు మేము నాయకత్వం వహించాం. అనేక పోరాటాలు జరిపాం. అనేకమంది జైళ్ళకు వెళ్ళారు. దేశరక్షణను-ప్రజాపోరాటాలను జోడించాం. వారు యీకాలంలో యేమి పోరాటాలు జరిపారో మీరు అడగండి. దేశరక్షణ విషయంలో వారి దృక్పథం ఏమిటో తెల్సుకోండి. చైనాపార్టీ చేయపేరున నిజమైన కమ్యూనిస్టులని, మార్క్సిస్టులని వారి నిరసిస్తూ వచ్చింది. డాంగేను రివిజనిస్టు అని పార్టీని చీల్చమని పిలుపు యిచ్చింది. దానిప్రకారం చేశారు. అందువల్ల దానిని కాస్త్రతగా ఆలోచించమని విజ్ఞప్తిచేస్తున్నా. మానుండి విడిపోయినవారు గుర్తించి తప్పు దిద్దుకొంటారని అనిస్తున్నా. కాంగ్రెసును ఓడించుటకు మా సోదరులతో రాజీకి అనేక ప్రయత్నాలు చేసాం. అవన్నీ విఫలమయ్యాయి."

ఆ తర్వాత వాటిని రాష్ట్రాల వారీగా శ్రీ రాజేశ్వరరావు వివరించారు. రాజీకి ఎలా భంగం కలిగిందో వివరంగా మాట్లాడారు. కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థులకు ఓటిచ్చి గెలిపించవని విజ్ఞప్తి చేశారు.

డాక్టరు కుప్పా వెంకట రామయ్య మాట్లాడుతూ బందరులో 'ప్రజావ్యవహారాలు' కార్మిక సంఘాలతో నిత్య సంబంధంవుంటే ప్రజాసేవ చేస్తున్న అభ్యుదయవాదిని గెలిపించుకొనే అవకాశాన్ని మార్క్సిస్టుపార్టీవారు మమ్ము చేశారని వివరించారు. రెండు పార్టీల ప్రతినిధులు తన సమక్షంలో అంగీకారానికి వచ్చినా పార్టీ నుండి విడిపోయిన మిత్రులు తన సమక్షంలో జరిగిన అంగీకారాన్ని భంగపర్చి పెద్దమనిషి తరహానుకూడా పాటించకుండా యే సంగతీ తిరిగి చెప్పకుండా తమపార్టీ తరపున అభ్యర్థిని ప్రకటించారన్నారు యిది చాలా బాధాకరమైన విషయమని వివరిస్తూ, కాంగ్రెసు నేను ప్రజలకు ప్రాతినిధ్యం వహించుటలేదని అందువల్ల కాంగ్రెసును ఓడించాలని పుపన్యసించారు.

బందరుపట్టణ కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ హరిరావు మాట్లాడుతూ మార్క్సిస్టు పార్టీ వారు బందరులో అవలంబించిన విచ్ఛిన్నకర విధానాన్ని వివరించి కాంగ్రెసును ఓడించాల్సిన చరిత్రాత్మక పరిస్థితుల వృష్ట్యా ఇండిపెండెంటుగా పోటీ చేస్తున్న శ్రీ సన్నాల వేణుగోపాలరావు ప్లానుమేటుకు కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థి శ్రీ బొల్లిముంత శివరామకృష్ణ ఓట్లువేయిస్తానని వచ్చందం అయినందువల్ల ఆసెంబ్లీకి శ్రీ సన్నాల వేణుగోపాలరావుగారికి పార్లమెంటుకు శ్రీ బొల్లిముంత శివరామకృష్ణకు ఓట్లిచ్చి గెలిపించవలసినదిగా విజ్ఞప్తిచేశారు.

ఉపన్యాసాల పట్ల ప్రేక్షకుల ఆసక్తి

బందరు మునిసిపల్ పార్కులో 9 గంటలకు యింగ్లీషు వార్తలుగానే ప్రజలు వెళ్ళిపోవుట అలవాటు. కాని యీ మీటింగు 10. 15 గంటలు అయినా ఎవ్వరూ కదలలేదు. శ్రద్ధగా విన్నారు. పార్లమెంటుకు పోటీ చేస్తున్న తల్లపలి రాజా కుమారుని, మార్క్సిస్టు పార్టీ అభ్యర్థి శ్రీ మోటూరు హనుమంతరావును ఓడించాలనే ఏటుపల ప్రస్తుతమైనది. డాక్టరు కుప్పా వెంకట రామయ్య తమ పుపన్యాసం ముగించి దేశభక్తులకే మా ఓటు. దేశరక్షణకే మా ఓటు ప్రజాస్వామిక వాదులకే మా ఓటు, ప్రజాసేవకులకే మా ఓటు అని నినాదాలు యిచ్చిన వెంటనే ప్రజలంతా అత్యుత్సాహంతో దిక్కులు పిక్కటిల్లేటట్లు అందుకొన్నారు. శ్రీ బొల్లిముంత శివరామకృష్ణ చాలా నిరాడంబరంగా పొలుపోకుండా తన స్వానుభవంతో వుదాహరణంతో కాంగ్రెసు విధానాలను విమర్శించారనే అటువంటి వారిని పార్లమెంటుకు పంపాలనే వాతావరణం కలిగింది.

శ్రీ చంద్ర రాజేశ్వరరావు అరమరలు లేకుండా వున్నవున్నట్లు చెప్పారనీ, అలా చెప్పటకు పెద్ద ఆత్మ విశ్వాసం వుండాలని ఆత్మ విశ్వాసంతో వాస్తవిక పరిస్థితులు ప్రజలముందు చెప్పి కమ్యూనిస్టుపార్టి నాయకత్వంయొక్క విశిష్టతను ముందుకు తీసుకు వెళుతున్నారని సభవారు వ్యాఖ్యానించారు.

(వి.వి)

శ్రీ శివరామకృష్ణను సమర్థిస్తూ శ్రీ వేణుగోపాలరావు ప్రకటన

జనశక్తి అబద్ధవ్యాఖ్యపై కమ్యూనిస్టుపార్టీ ఖండన

బందరు, ఫిబ్రవరి 13

బందరు పట్టణ కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ మోదుమూడి శ్రీహరిరావు గారు యీ క్రింది ప్రకటన చేస్తున్నారు:

"11.2.67 జనశక్తి పత్రికలో 'జనశక్తి రాజకీయ విలేఖరి' బందరు పార్లమెంటు సీటు విషయం వ్రాశారు. ఆ ప్రకటనే పరస్పర విరుద్ధంగావున్నదని చదువరులకు తోచకమానదు. బందరు అసెంబ్లీకి శ్రీ సన్నాల వేణుగోపాలరావు ఇండిపెండెంటుగా పోటీ చేస్తున్నారు. కమ్యూనిస్టుపార్టీ ఇండిపెండెంటుగా డాక్టరుకుప్పా వెంకటరామయ్యకు మద్దతునివ్వాలని నిశ్చయించింది. శ్రీ సన్నాల వేణుగోపాలరావు తాను కూడా ఇండిపెండెంటుగా పోటీ చేస్తున్నానని యిద్దరు ఇండిపెండెంట్లు పోటీచేస్తే కాంగ్రెసు సీటు వీరిపోతాయని అందువల్ల డాక్టరు వెంకటరామయ్యతో నామినేషను వేయించవద్దని తాను కమ్యూనిస్టు పార్టీ పార్లమెంటు అభ్యర్థికి ఓట్లు వేయిస్తానని ఒప్పందానికి వచ్చారు. ఈ ఒప్పందం శ్రీ వెంకటరామయ్య సమక్షంలో జరిగింది. శ్రీ సన్నాల వేణుగోపాలరావు ఒక విజ్ఞప్తి ప్రకటిస్తూ, అందులో శ్రీ బొల్లిముంత శివరామకృష్ణకు ఓట్లిచ్చి గెలిపించవలసినదిగా కోరారు. వారు సంతకం చేసిన ప్రతి మాదగ్గర వున్నది. కరపత్రాలు వేసి పంచిపెట్టారు. వాస్తవం యిలా వుండగా "శ్రీ సన్నాల వేణుగోపాలరావు తమను బలపరుస్తున్నట్లు రిజిషనిస్టులు ప్రచారం చేసుకొంటున్నారు. వాస్తవంగా ఆ అభ్యర్థి ఎవ్వరినీ బలపర్చగల స్థితిలో లేరని" జనశక్తిలో అబద్ధం వ్రాశారు.

దీనినిబట్టి వారి అబద్ధాలలో కూడిన మోసప్రచారం తేటతెల్లమవుతుంది.

మార్క్సిస్టుల రాజకీయ దివాళాకోరు తనం ప్రజల్లో బట్టబయలయి ఎక్కడికి వెళ్ళినా కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థి శ్రీ బొల్లిముంత శివరామకృష్ణకు ప్రజామద్దతు లభించటంతో నీవ ప్రచారానికి దిగారని యీ వాస్తవాన్ని గమనించాలని కోరుతున్నాం." (వి. వి)

పాలకొల్లులో విద్యుత్ కార్మికసమ్మె

పాలకొల్లు, ఫిబ్రవరి 13

విద్యుత్తు కార్మికుల శాంతియుత సమ్మె పాలకొల్లు సబ్ డివిజన్‌లోని పాలకొల్లు, భీమవరం, తణుకు, ఉండి కేంద్రములలోని విద్యుత్తు కార్మికులు 200 మంది జనవరి 20వ తేదీ నుండి నోటికి కూడుపట్టుకుండా శాంతియుతంగా సమ్మెకొనసాగిస్తూవున్నారు. ప్రభుత్వతపు కోర్కెలు తీర్చవలసిందులకు జనరల్ సెక్రటరీ ఏ. వెంకటేశంగారి ఆదేశం ప్రకారం పట్టుదలతో సమ్మె కొనసాగించుచున్నారు ఫిబ్రవరి 7 న కార్మికులు అందరూ పూరేగింపు జరిపారు. పాలకొల్లు పైప్ మిల్లర్లు మిల్లు 1 కి పాపు పస్తా బియ్యం బొప్పన కార్మికులకు సహాయం చేయుచున్నారు.

గణ్టెటలో శ్రీ యేసుతులు దుస్సరాపు స్వామి (గ్రామ కమ్యూనిస్టులకు కార్యకర్త) కుమారి రామస్వామి. తన్నకర్తల అన్నలవారి (తాలూకా కమిటీసభ్యులు) డి.వీరయ్య గౌడ్ కాంగ్రెసు దుష్టపాలను వివరించుచూ, మార్క్సిస్టులు ఏవిధంగా కాంగ్రెసుకు ఉపయోగకరమవుతున్నదీ వివరించారు.

పెద్దాపురం కమ్యూనిస్టు అభ్యర్థి విజయానికై నిధి

సామర్లకోట, ఫిబ్రవరి 8

తూర్పుగోదావరిజిల్లా సామర్లకోట తిలక్ చౌకులో కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన ఫిబ్రవరి 8 న నియోజకవర్గ కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ ఉండవల్లి నారాయణమూర్తి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది సుమారు 5 వేలమంది వచ్చారు.

సభలో జిలా కమ్యూనిస్టుసమితి సభ్యులు శ్రీ బళ్ళ అప్పారావు మాటాడిన తర్వాత పార్లమెంటు కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ సి.ఎస్. శర్మ మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ, ప్రభుత్వం శ్రీ దర్శనేశ, శ్రీ మొగలికంటి తిమ్మరాయ సాయంతో 20 కోట్ల రూపాయలు దిగుమతి అంగీకారం పట్టించుకోకపోయిందన్నారు. అందులో తిమ్మరాయుడు ఎంత ముట్టేశాడో వివరాలతోసహా చెప్పారు.

తరువాత నారాయణమూర్తి మార్క్సిస్టు పార్టీ విచ్ఛిన్నకర తర్కములను విమర్శించారు.

సభానంతరం వై. రామకోటి బృందం వారు "పాలకు ఉప్పు ఆంధ్రుల హక్కు" పిరి భాగవతాన్ని ప్రదర్శించారు. సభలో కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థి విజయాన్ని కోరుకూ, సామర్లకోట-బళ్ళ మార్కెట్టులో ఒక మిత్రుడు. 40.రూపాయలను వి. యస్. వర్మకు, వారు 20-రూపాయలను, యింకొక మిత్రుడు, 24.రూపాయలను మిగిలెక్కలత్రీరావు రు 5 లను, కొర్ల శ్రీ రాములు రు 5, ఒక మహాపాలు రు 5 యిచ్చారు.

7.2.67న పామర్లకోటలో తెలంగాణ ప్రత్యేక పని చేసిన సందర్భములు 1 నెం. హార్డు మార్కెట్టు వారు రు 53.2 నెం మార్కెట్టు వారు. రు 50, చేపల వర్తకులు రు. 50 కూరల మార్కెట్టు వారు రు. 11, కొప్పిశెట్టి అప్పారావు రు 10, పామర్లకోట బ్రౌన్ పేట యువజన సంఘం వారు రు. 30, హరిజన పేటలో శ్రీ బోడ వీరమ్మ రూపాయిన్నోట్ల దండను వేశారు.

కడియాల అప్పయ్యమ్మ రు. 1 తైకారి మహాలక్ష్మి రు. 5, కాకరపల్లి నాగన్న రు. 5 అక్కడి కక్కడ కమ్యూనిస్టు పార్టీ విజయాన్ని కోరుకూ నమస్కరించారు.

దేశభక్తులైనవారికి స్థానం లేకపోయిన కాంగ్రెసుపార్టీ

పండితాపురం బహిరంగసభలో శ్రీ నల్లమల గిరిప్రసాదరావు విమర్శ

పండితాపురం, ఫిబ్రవరి 13

దేశ భక్తులైన వారికి స్థానం లేకుండాపోయిన కాంగ్రెస్ పార్టీ పరిస్థితులు గురించి, దాని అభ్యర్థులను ఓడించవలసిందిగాను, కమ్యూనిస్టు అభ్యర్థులను గెలిపించవలసిందిగాను, పండితాపురం సభలో ప్రదేశ్ కమ్యూనిస్టు నాయకులు శ్రీ నల్లమలగిరి ప్రసాద రావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

జమ్మంజిల్లా ఇల్లెందు తాలూకా పండితాపురంలో యీనెల 8 వ తేదీన బహిరంగసభ జరిగింది. సభకు చుట్టుపట్ల గ్రామాల నుండి 3000 మంది వచ్చారు. సభకు ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శివర్గ సభ్యులు శ్రీ నల్లమల గిరి ప్రసాద్, జమ్మంజిల్లా కమ్యూనిస్టుసమితి కార్యదర్శివర్గ సభ్యులు శ్రీ చుండూరి దసింహారావు తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శివర్గ సభ్యులు శ్రీ కప్పెర వేణాద్రి, శ్రీఅంబటిపూడి సత్యం, పార్లమెంటు కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీపాపిళ్ళ జానకిరామయ్య వేదికపై ఆసీనులయ్యారు. శ్రీ తోటుపూరి సుబ్బయ్య అధ్యక్షత వహించారు.

తొలుత శ్రీ జానకిరామయ్య ఉపన్యసిస్తూ కాంగ్రెసు ప్రభుత్వ దివాళాకోరు రాజకీయాలను, మార్క్సిస్టు పార్టీవారి విధానాలను విమర్శించారు.

తమపరి శ్రీ గిరిప్రసాద్ మాట్లాడుతూ కాంగ్రెసు ప్రభుత్వ పంచవర్ష ప్రణాళికల బంకారాన్ని, పెక్కు దాష్టీకాలలో కాంగ్రెసు ఓడిపోయే సూచనలను, దేశభక్తులైన కాంగ్రెసువారికి ఆ పార్టీలో స్థానం లేకుండాపోయిన పరిస్థితులను వివరించారు. కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ బోడెంపూడి రామకోటేశ్వరరావుఅభ్యర్థులందరినోను, చాలామందివారనీ పార్టీకొరకు అన్నివిధాల త్యాగంచేసినవారనీ అన్నారు. అందువల్ల కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థులను ఎక్కువగా గెల్పించవలసిన కోరారు.

తమపరి కాలూకా కార్యదర్శివర్గ సభ్యులు శ్రీ అంబటిపూడి సత్యం ప్రసంగిస్తూ ఈ తాలూకాలో ప్రతిపారి కాంగ్రెసు అభ్యర్థిని ఎవరు తెచ్చుకొని పెట్టుకోవలసిన కర్మ కాంగ్రెసుకు పట్టిందనీ గత మూడుసార్లు అభ్యర్థులు యితర తాలూకాలనుంచి వచ్చిన వారేనని వారందరూ ఓడిపోయారనీ తెలిపారు. ఈ గ్రామం కమ్యూనిస్టుపార్టీకి కంచుకోట గనుక యీ గ్రామ ముఖ్యుడినే తన అభ్యర్థిగా కమ్యూనిస్టుపార్టీ యీసారి నిర్ణయించినదని వారిని గెలిపించుటకు పార్టీ ప్రమేయం లేకుండా అందరూ తమ చేతనయినంత సహాయంచేసి గెల్పించవలసిందని విజ్ఞప్తి చేశారు. అమర జీవులు అయిగురు బలి అయిన యీ గ్రామంలో దుంపరుకు రాజకీయులకు తావివ్వక నిజమైన కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థి శ్రీ బోడెంపూడి రామకోటేశ్వరరావును గెల్పించవలసిందిగా కోరారు.

అభ్యర్థి మాట్లాడుతూ తన రాజకీయ జీవితం గురించి స్థానిక సమస్యల యెడల తాను వలంబించిన పద్ధతులను గురించి తెలిపి తనను గెలిపించ కోరారు. సభలో అప్పటికప్పుడు ముప్పర్ల డాక్టర్‌చే రూ. 116 అందజేసారు దళరథరామయ్య రు. 10 శాస్త్రిపురి గ్రామస్థులు రు. 116 ఇతరములు రు. 100లు విరాళంగా సమర్పించారు. వైజ్ఞానిక ప్రదర్శనల అనంతరం సభ రాత్రి 2½ గంటలకు ప్రశాంతంగా ముగిసింది.

శ్రీ కోటగిరి పార్థసారథిరావు మృతి

అప్పారావుపేట, ఫిబ్రవరి 13

జమ్మంజిల్లా, అప్పారావుపేట బ్లాకు, అప్పారావుపేట గ్రామంలో శ్రీ కోటగిరి పార్థసారథిరావు (ఉటుకూరు బాబు) అంత్యక్రియలు ఫిబ్రవరి 10 న జరుపబడినవి. అంత్యక్రియలలో పాల్గొనే నిమిత్తం రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీ నల్లమలగిరి ప్రసాదరావు జమ్మంజిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ రేగళ్ళ వెన్నారెడ్డి, కొత్తగూడెం పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ. వి. రాజేశ్వరరావు, శ్రీ అళ్ళగడ్డ ప్రసాదరావు (అడ్వకేట్) పట్టణ కమ్యూనిస్టుసమితి కోశాధికారి శ్రీ కె. వెంకట్రావు శ్రీమతి బ్రిక్ రాణి, తిరువూరు తాలూకా కమ్యూనిస్టు నాయకులు శ్రీ సుంకర వీరభద్రరావు,శ్రీ బోధాపురం వారి, తిరువూరు తాలూకా మార్క్సిస్టు నాయకులు శ్రీ పర్వతనేని వీరరాఘవయ్య, అప్పారావుపేట బ్లాకు మార్క్సిస్టు నాయకులు శ్రీ రావి వీరవెంకయ్య యింకా అనేకమంది పెద్దలు, మిత్రులు, ప్రజలు వచ్చారు.

శ్రీ బాబు ఉత్తమ వ్యక్తియని, ప్రజా శ్రేయోభిలాషియని వారు శ్లాఘించారు.

కోడూరు

శ్రీ డి. వీరయ్యగౌడ్ నేటి కాంగ్రెసు పరిపాలన ఏవిధంగా జాతీయ, అంతర్జాతీయ రంగాలలో తప్పుడు నిర్ణయాలు తీసుకొని దేశాన్ని అమెరికన్ సామ్రాజ్యవాదులకు తాకట్టు పెట్టుతున్న విషయాన్ని వివరించారు. అదే విధంగా మార్క్సిస్టుల ఆధ్వర్యాన గల పంచాయితీ సమితి ఏ ప్రకారంగా కాంగ్రెసుకు ఉపయోగపడుతున్నదో తెలిపారు. పిదప పత్రపట్టుల అవసరాన్ని గురించి ప్రసంగించారు.

రామన్నగూడెం సభలో శ్రీ డి. వీరయ్యగౌడ్, శ్రీ రామస్వామి ఉపన్యసించారు.

తాను వలంబించిన పద్ధతులను గురించి తెలిపి తనను గెలిపించ కోరారు. సభలో అప్పటికప్పుడు ముప్పర్ల డాక్టర్‌చే రూ.

రేడియో

గురువారం — ఫిబ్రవరి 16
శక 1888 ★ మాసం : 27

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉదయం: 6.00 వందేమాతరం, సుప్రభాతం, ప్రసారవిశేషాలు; 6.10 భక్తిరంజని; 6.40 ఆం. వా: 6.45 సూక్తి ముక్తావళి; 6.50 బజారు ధరలు; 6.55 విరామసంగీతం; 7.00 తె. వా: 7.15 వెలికి నుయ్యరావు - వేణువు; 7.30 సంస్కృత పాఠము; 7.45 సంగీత శకలం; 8.00 ఆం. వా; 8.15 హిం. వా; 8.30 వి. ఎల్. కృష్ణన్; 9.00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11.45 మాధ్యమిక పాఠశాలకు; 12.05 ప్రసార సమాప్తి.

12.30 కార్మికులకు; 1.00 వేణువు; 1.30 ఆం. వా: 1.40 హిం. వా: 1.50 తె. వా: 2.00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.30 స్థానిక ప్రకటనలు; 5.35 హై. రిలే; 6.00 ఆం. వా: 6.05 ప్రాం. వా: 6.15 వాద్యబృందం; 6.25 ముఖ్యప్రకటనలు; 6.30 వంటసీసులు; 7.00 తె. వా: 7.15 దీక్ష; 7.30 వతురంగం; 7.45 హై. రిలే; 8.30 న్యూస్ రీల్; 8.40 చిత్ర తరంగిణి; 9.00 ఆం. వా: 9.15 వార్తలు; 9.20 విరామ సంగీతము; 9.30 ఢిల్లీనుండి రిలే; 10.00 వి. ఎల్. కృష్ణన్; 10.30 ఆం. వా: 10.35 జన గణ మన - ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - (ఎ)

405.4 మీ. (740 కిలోసై.)

ఉదయం: 6.00 వందేమాతరం-మంగళధ్వని-కార్యక్రమ వివరణ; 6.10 భక్తిరంజని; 6.40 ఆం.వా: 6.45 సూక్తిముక్తావళి; 6.50 వాద్యగోష్ఠి; 7.00 తె. వా: 7.15 విజయవాడ వలె; 7.45 సుగం సంగీత్; 8.00 ఆం. వా: 8.15 హిం. వా: 8.30 విజయవాడ వలె; 9.00 సమాప్తి.

11.45 ఉన్నత పాఠశాలలకు; 12-05 సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికులకు; 1.00 స్త్రీలకు; 1.30 ఆం. వా: 1.40 చిత్రవళి; 1.50 తె. వా: 2.00 వాతావరణ సూచన; 2.10 ఉ. వా; 2.20 క్లారినెట్; 2.30 సమాప్తి.

సాయంత్రం: 5.30 స్థానిక ప్రకటనలు; 5.35 వి. రిలే; 6.00 ఆం.వా; 6.05 ప్రాం వా; 6.15 ప్రాం. వా. ఉర్దూ; (హైదరాబాద్-కడపటి మాత్రమే) 6.25 ముఖ్య ప్రకటనలు; 6.30 వ్యావసాయిక విషయాలు; 7.00 తె. వా; 7.15 దీక్ష; 7.30 వతురంగం; 7.45 రాగం, తానం, పల్లవి; 8.30 రేడియోన్యూస్ రీల్; 8.40 లలిత సంగీతం; 9.00 ఆం.వా; 9.15 ఉ. వా; 9.30 ఆంగ్ల వ్రసంగం; 10.30 ఆం. వా; 10.35 హిం. వా; 10.40 జన గణ మన-ప్రసారసమాప్తి.

హైదరాబాద్ - (బి)

కడప

333.3 మీ. (900 కిలో సై)
సా॥ 5.30 నుండి రాత్రి 10.40 వరకు
శనివారములు మాత్రం
సా॥ 5.30 నుండి రా॥ 11.10 వరకు

విశాఖపట్నం

322.8 మీ. (930 కిలో సై.)
సా॥ 5.30 నుండి రా॥ 10.40 వరకు

89.42 మీ. (3335 కిలో సై.)
[హైదరాబాద్ మాత్రమే]
6.00 హై. ఎ. వలె; 7.45 సమాప్తి;
62.50 మీ (4800 కిలోసై)
8.00 హై. ఎ. వలె; 9.00 సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)
(హైదరాబాద్ మాత్రమే)
11.45 హై. ఎ. వలె; 12.05 సమాప్తి;
మధ్యాహ్నం: 12.30 హై. ఎ. వలె. 1.00 తె. ఆర్. సుబ్బలక్ష్మి నటేశన్; 1.30 ఆం. వా. 2.20 హై. ఎ. వలె; 2.30 ప్రసార సమాప్తి.

62.50 మీ. (4800 కిలోసై.)

సాయంత్రం: 5.30 హై.ఎ. వలె; 7.00 తె. వా; 7.15 హై.ఎ.వలె; 9.15 వార్తలు; 9.20 విరామ సంగీతం; 9.30 హై. ఎ. వలె; 10.40 జన గణ మన - ప్రసార సమాప్తి.

మద్రాసు - (బి)

211.3 మీ. (1420 కిలో సై)

ఉదయం: 6.00 వందేమాతరం, మంగళ గానం; 6.40 ఆం.వా; 6.45 వాద్యసంగీతం; 7.00 తె. వా; 7.15 సంగీత సుమంతి; 7.30 ఆహానయిన్ కురళ్; 8.00 ఆం. వా: 8.15 సమాప్తి.

211.3 మీ. (1420 కిలోసై)

మధ్యాహ్నం: 11.55 ప్రాంతీయ కేంద్రవార్తలు; 1.00 ఆంగ్లం: 1.30 ఆం. వా: 1.40 హిం. వా: 1.50 తె. వా: 2.30 ప్రసార సమాప్తి.

(5.30నుండి6.40వరకు 60.98మీ.పై మాత్రమే)

సాయంత్రం: 5.30 ఆంగ్లమున; 6.00 ఆం. వా; 6.05 ప్రాంతీయ కేంద్రవార్త; 6.20 వాతావరణసూచన-స్థానికప్రకటనలు. 6.45 భక్తిగీతం సంతానం; 7.00 తె.వా; 7.15 వాద్య సంగీతం; 8.15 అంజలి; 9.00 ఆం. వా: 9.15 వార్తలు; 9.30 ఆంగ్లం; 10.30 ఆం. వా; 10.35 జన గణమన - సమాప్తి.

యుగోస్లావియాలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యం

దాల్మాటియాలోని సిబెనిక్ సముద్ర తీరంపై నున్న చిన్న అందమైన పట్టణం. లేవులో నడుస్తూ, చేపల వేటకు ఉపయోగించే పడవలు ఎక్కువున్నా, ఇరుకు సందులలో ఇసుమైపులావున్న ఇళ్ళనుచూస్తే ఏవో శతాబ్దాల నాటి విషయాలు జ్ఞప్తికి వస్తాయి.

పాతకాలపు వాతావరణం ఇంతగాడంగా వున్నప్పటికీ, సిబెనిక్ పట్టణమూ, దాల్మాటియా ప్రాంతమూ ఆధునిక సమస్యలతో తలపట్లు పడు తున్నాయి.

మేము ఆదివారం సిబెనిక్ ని చేరుకొని, అక్కడి పెద్ద అల్యూమినియం ఫ్యాక్టరీని సందర్శించడానికి వెళ్ళాము. యుగోస్లావియాలోని అనేక పరిశ్రమలలో కార్మికులు బయటివారానికి 42 గంటలు మాత్రమే పనిచేస్తు నెలలో మూడు శనివారాలు సెలవు రోజులు. మేము ఫ్యాక్టరీకి వెళ్ళినరోజు నాల్గో శనివారం. డిప్యూటీ డైరెక్టరు వికికాస్టానిక్, మేనేజిమెంటు కమిటీ చైర్మన్ బ్లాడ్కో బ్రాంటిక్ మాకు స్వాగతంచెప్పి మమ్మల్ని ఫ్యాక్టరీలోనికి తీసుకువెళ్ళారు.

ఇది యుగోస్లావియా అల్యూమినియం ఫ్యాక్టరీలోకెల్లా పెద్దది. గత సంవత్సరం 27 వేల టన్నులు ఉత్పత్తిచేసింది. ఇందులో 20 శాతం విదేశాలకు ఎగుమతిచేశారు. దేశంలోని ఇతర పరిశ్రమలు ఏ పద్ధతిలో నిర్వహిస్తున్నారో అదే పద్ధతిలో దీన్ని నిర్వహిస్తున్నారు.

దీనికికూడ అదే సమస్యలు, అంటే ఉత్పాదకశక్తి, లాభదాయకత, సాంకేతిక, నాణ్యత ప్రమాణాలు మొదలగు సమస్యలుపున్నాయి అన్నిటికంటె పెద్ద సమస్య ఫ్యాక్టరీ విస్తరణకు పెట్టుబడి ఎక్కడనుండి లభ్యమవుతుందనేదే అని తెలుస్తున్నది.

డైరెక్టరు స్టానిక్ మాతో ఇలా చెప్పారు. 1965 లో మేము 20 మిలియన్ల కొత్త దీనారాలను, 1966 లో మరో అరు మిలియన్ దీనారాలను ఫ్యాక్టరీ పునర్నిర్మాణానికై పెట్టుబడి పెట్టాము. ఇప్పుడు బాక్సైట్‌ను శుద్ధిచేయడానికి కొత్త ఎలక్ట్రాలిసిస్ విధానం నిర్మించవలసి వుంది. లొజాన్‌లోని మా ఫ్యాక్టరీకూడ అరువేలు ముడి అల్యూమినియం సరఫరా చేస్తూ వుంది. కాని మాకు 30 వేల టన్నులు అవసరం. దీనిలో కొంత స్లోవేనియానుండి వస్తోంది. మరికొంత సోవియట్, తదితర దేశాలనుండి వస్తోంది. మేము ఇంకా అల్యూమినియం ఇంకా కొన్నాళ్ళు దిగుమతి చేసుకోనున్నాము. అయితే మేము మా ముడి అల్యూమినియం ఉత్పత్తిని పెంచాలని వున్నాము. ఇందుకు చాలా పెట్టుబడి అవసరం.

"పెట్టుబడికి మీ వద్ద వున్న వనరులు ఏమిటి?"

"మొదటిది మా విస్తరణ నిధి; రెండవది బ్యాంకు రుణాలు."

"సంస్కరణలు, కొత్త పరపతి విధానం పరిస్థితిని ఏ మాత్రం మార్చాయి?

"చాలా మార్చాయి. బ్యాంకులు మంజూరుచేసే ఈ రుణాలకు ఎక్కువ ఛార్జీ చేస్తాయి. మా సొంత నిర్వహణ నిధులు తక్కువగా వున్నాయి. కాబట్టి మేము స్వల్పకాల రుణాలకు దరఖాస్తు చేసి తీరాలి. దీనికి వడ్డీరేటు ఎక్కువ. అంతేకాదు, సంస్కరణల మూలంగా మేము విదేశాలనుండి దిగుమతి చేసుకొనే ముడి అల్యూమినియంకు నగదు చెల్లించ వలసి వుంది. దాని ధర మేము కొనలేనంత ఎక్కువగా వుంటుందను కోముకాని మేము ఫ్యాక్టరీని లాభదాయకంగా చేసే సమస్యకు ఎక్కువ ప్రాధాన్య మివ్వవలసి వుంటుంది."

పెట్టుబడి సమస్య

సిబెనిక్ ఫ్యాక్టరీ ఆధునికమైనది. దానికి అవసరమైన యంత్ర విభాగాలన్నీవున్నాయి. యుగోస్లావియా పారిశ్రామిక పురోగతికి ఇది తక్కువని వివరణ. ఫ్యాక్టరీకి సంబంధించి ప్రాస్పెక్టస్‌లు, తదితర సాహిత్యమూ వారు మాకు అందజేశారు. ఇవి ఎంత ఆకర్షవంతంగావున్నవంటే ఫ్యాక్టరీలో ఉత్పత్తి అయ్యే అల్యూమినియం అక్కడికక్కడే అర్థరుణం ఇవ్వలేనందుకు విచారపడ్డాం.

కాబట్టి ఈ ఫ్యాక్టరీకి కావలసిందిపెట్టుబడి.

ఫ్యాక్టరీని సరిశీలించే ముందు, మేము స్థానిక ప్రభుత్వ కార్యాలయాన్ని సందర్శించాము. చైర్మన్ అప్పుడే ఒక ట్రేడ్ యూనియన్ మహాసభకు బయలుదేరడానికి సిద్ధంగా వున్నారు. ఆయన మాకు గంటలకొద్దీ ఇంటర్వ్యూ ఇచ్చేస్థితిలో లేరు. మేము ఆయన్ను ఒకేఒక ప్రశ్న అడిగాము.

"సిబెనిక్ కివున్న ప్రప్రథమ ఆర్థికసమస్య ఏమిటి? పెట్టుబడి" అని ఆయన సమాధానమివ్వాలి. అల్యూమినియం ఫ్యాక్టరీని ఇతర పరిశ్రమలను విస్తరించడానికి, టూరిస్టు సౌకర్యాలు సంపాదించడానికి సిబెనిక్‌కు కావలసింది ఇప్పటికన్నా ఎక్కువ డబ్బు అని ఆయన వివరించారు.

యుగోస్లావియాలో వెనుక బడిన ప్రాంతాలు" అని అధికారయుతంగా పిలువబడే వాటిలో ఈ పెట్టుబడి సమస్య మరీ తీవ్రంగా వుంది. యుగోస్లావియా జీవితంలోను, రాజకీయాలలో నేడు ఎదురవుతున్న అత్యవసరమైన, అతి జటిలమైన సమస్యలో తమ ఆర్థిక వ్యవస్థను నిర్మించుకోవడం ఒకటి.

దాల్మాటియా పారిశ్రామిక వంతమైన క్రోటియాలో భాగం. ఇందులో కోర్టులా వంటి కొద్ది జిల్లాల్లో మాత్రమే ఆర్థికంగా వెనుకబడినాయని అధికారాయతంగా పేర్కొనబడుతున్నాయి కాని యుగోస్లావియాలో కొన్ని రిపబ్లిక్‌లు ఆర్థికంగా వెనుకబడిన ప్రాంతాలుగా అధికారాయతంగా వర్గీకరింపబడినాయి. ఈ ఆర్థిక అసమానతలు గత కాలంనుండినక్రమించిన దుష్పరిణామాలలో ఒకటి. యుద్ధానికి ముందు, దేశంలో పారిశ్రామిక అభివృద్ధి చాలా అసమానంగా వుండేది. ఖనిజ సంపత్తి వున్న ప్రాంతాలలో చెప్పదగిన పరిశ్రమలే లేవు. ఈ ఆర్థిక అసమానత సహజంగా జీవన ప్రమాణాలలోను ప్రజల సాంస్కృతిక ప్రమాణాలలోను హెచ్చుతగ్గులకు దారితీసింది, ఈ హెచ్చు తగ్గులు ఎంత తీవ్రంగా వుండేవో క్రింది లెక్కలవల్ల తెలుస్తుంది. 1938 లో వేయిమంది ప్రజలలో పరిశ్రమలలో పనిచేసేవారిసంఖ్య మాంటెనెగ్రోలో 1, మాసిడోనియాలో 7, స్లోవేనియాలో 57, క్రోటియాలో 29, సెర్బియాలో 16, బోస్నియా-హెర్జెగొవినాలో 13.

ఇతరదేశాలతో పోల్చినప్పుడు చిన్నదేశమైన యుగోస్లావియాలో ఈ అసమానతలు మరీ కొట్టవచ్చినట్లుండటం సహజం. ప్రభుత్వం ఏర్పడిన తరువాత అది పరిష్కరించడానికి పూనుకొన్న సమస్యలలో ఒకటి ఈ వెనుకబడిన ప్రాంతాలను ఆర్థికంగా అభివృద్ధి చేయడం.

ఇది ఇంకా సమస్యగానేవుంది. ఇది కేవలం ఆర్థిక సమస్య మాత్రంకాదు. ఎందుకంటే, దీనిప్రభావం ఆర్థికరాజకీయరంగాలపై పడుతుంది. సోషలిస్టు సంబంధాలను నిర్మించే సార్వత్రిక సమస్యతోను, అన్ని రిపబ్లిక్కుల మధ్య ఆర్థిక సమానత ఎర్పరచాలనే సమస్యతోనూ దీనికి సన్నిహిత సంబంధముంది.

ఇతర ప్రాంతాలకన్నా బీదగావున్న ప్రాంతాలను అభివృద్ధిచేసే విషయమై కమ్యూనిస్టులలోగ్, యుగోస్లావియా ప్రభుత్వమ ఎంతోశ్రద్ధవహిస్తున్నాయి. వెనుకబడిన రిపబ్లిక్కులు, ప్రాంతాలు సత్వరంగా అభివృద్ధి చెందడానికి వీలుగ ఒక ప్రత్యేక ఫెడరల్ నిధిని ఎర్పాటుచేయడానికి నిర్దిష్టవర్షాలు తీసుకోవాలని ఫెడరల్ రాజ్యాంగ శాసనంలోని 122, 123 నిబంధనలు నిర్దేశిస్తున్నాయి. ఈ నిధి పరిమాణాన్ని, దాన్ని ఏ వనరులతో నిర్మించాలనే సమస్యను ఫెడరల్ శాసనం ద్వారా నిర్ణయిస్తారు.

వెనుక బడిన ప్రాంతాలు

ఈ లక్ష్యాన్ని సాధించడానికై ఇప్పటికే చాలా కృషి జరిగిందని యుగోస్లావియాకు సంబంధించిన లెక్కలయా తెలుస్తుంది. కాని, బోస్నియా - హెర్జెగొవినా - మాసిడోనియా, మాంటెనెగ్రో రిపబ్లిక్కులు, కొసొవో - మెటోహియా స్వయం పాలన ప్రాంతము యింకా వెనుక బడిన ప్రాంతాలుగానే అధికారయతంగా పరిగణింపబడుతూ వున్నవనే విషయం గమనించ దగ్గది.

బెల్‌గ్రేడ్‌కు తిరిగివస్తూ మేము మాంటెనెగ్రో ద్వారా ప్రయాణం చేశాము. అప్పుడు ఆకురాలు కాలం అయిన రోజులు. కొండలపై మంచు వుంది. కాని కింద లోయలు పచ్చగావున్నాయి. బహు చక్కని దృశ్యం. దట్టమైన అడవులతో నిండిన పర్వతాలు, పర్వతాలనుండి కిందికి దుముకుతున్న సెలయేళ్లు, పర్వత శిలాసానువులు! ఈ సానువులు నల్లగావుంటాయి కాబట్టే ఈ ప్రాంతానికి మాంటెనెగ్రో (నల్లకొండ) అని పేరు వచ్చింది. పల్లలే చాలా అందంగా కనిపిస్తాయి. పట్టణాలు మరీ అందమైనవి చెప్పనవసరం లేదు. రోడ్లు కూడ బహుస్వల్పం. ఆపే అంత మంచివికావు. మాంటెనెగ్రో అభివృద్ధి భవిష్యత్తును చెందిన సమస్యఅనడానికి ఇంతకన్న వేరే రుజువులు అక్కరలేదు.

కాని మాంటెనెగ్రో అభివృద్ధివిషయంలో సాధించిన విజయాలు తక్కువ కావు. బెల్‌గ్రేడ్‌లో మేము కమ్యూనిస్టుల లీగ్‌కార్యవర్గ సభ్యులైన జువాసోవిక్‌తో చాలాసేపు మాట్లాడాము. సోవిక్ మాంటెనెగ్రోకు చెందిన వ్యక్తి. ఆయన చాలా ఏళ్ళు తన సొంత రిపబ్లిక్‌లో పనిచేశారు. కాబట్టి ఆయనతో మేము జరిపిన సంభాషణ మాంటెనెగ్రోపై మక్కువ కలిగించింది. ఆయన మాకు చెప్పిన విషయాలు క్లుప్తంగా ఇవి: విప్లవానికి ముందు మాంటెనెగ్రోలో ఒక్క పరిశ్రమ కూడా లేదు. దాని ఆపారమైన సహజవనరులు - అరణ్యాలు, ఖనిజ సంపదవగైరా విరుచుకోవాలంగా పడివుండేవి. ఇప్పుడు అక్కడ 73 పరిశ్రమలు స్థాపింపబడ్డాయి. వీటిలో ఒక ఉక్కు ఫ్యాక్టరీ వుంది. నిక్సీ వద్ద నిర్మింపబడిన ఈ ఫ్యాక్టరీలో 1963 లో 1,39,000 టన్నుల ఉక్కు, 10,000 టన్నుల ఉక్కుగేసులు ఉత్పత్తిఅయ్యాయి. మాంటెనెగ్రోలో 13 విద్యుదుత్పాదక కేంద్రాలు వున్నాయి. వీటిలో వేయి మిలియన్‌ల కిలోవాట్లవిద్యుచ్ఛక్తి ఉత్పత్తి అవుతున్నది. 1939 లో ఉత్పత్తి అయింది 1 మిలియన్ కిలోవాట్లు. గనుల ఆధునికీకరణ సాగుతూంది. 25 కీలక పరిశ్రమలను ప్రారంభించారు.

పారిశ్రామికాభివృద్ధి ఇక్కడ సామాజికాభివృద్ధికి దారితీసింది. యుద్ధానికి పూర్వం 80 శాతం ప్రజలు గ్రామాలలో నివసించేవారు. ఇప్పుడు గ్రామాలలో నివసించేవారు 45 శాతం మాత్రమే. పూర్వం నూటికి 47 మంది నిరక్షరాస్యులు. ఇప్పుడు నిరక్షరాస్యత ఇంచుమించు నిర్మూలింపబడింది. పిల్లలలో నూటికి 93 మంది స్కూలుకు వెళుతున్నారు. అభివృద్ధి భావితో అందరూ సంతుష్టి విస్తృతరకు పనిగా దమువుకోనేలా ఏర్పాట్లు చేయనున్నారు.

మాంటెనెగ్రోలో పాత కొత్తల కలియిక కనిపిస్తూ వుంటాయి. కొత్త రాజధాని టిటోగ్రాడ్ ఆధునిక నగరం. విశాలమైన వీధులు, నూతనభవనాలు, మంచి హోటళ్ళు వున్నాయి. పాతరాజధాని సెటింజే నేడొక మొనపీల్ పట్టణంగావుంది. కానిఇక్కడఒకరెఫ్రిజిరేటర్ ఫ్యాక్టరీ ఒక ఆధునికమైన హోటలూవున్నాయి

గత 20 సంవత్సరాలలో చాలామార్పులు వచ్చాయి. కాని చేయవలసిన కృషి చాలా వుందనీ, ప్రధాన సమస్యపెట్టుబడి సమస్యఅని సోవిక్ అన్నారు.

అవకాశాలు

పారిశ్రామికీకరణకు వినియోగించబడిన డబ్బులో ఒక గణనీయమైన భాగం ఆర్థికంగా వెనుక బడిన ఈప్రాంతాల అభివృద్ధికై ఖర్చయింది. వీటిలో భారీపరిశ్రమలకుఅవసరమైనవనరులు ఖనిజసంపద, తగినంత మంది గ్రామికులు, వగైరా.

ప్రాథమిక పారిశ్రామికీకరణ కాలంలో అంటే 1947-61 మధ్యకాలంలో ఈ ప్రాంతాలలో పరిశ్రమలు, విద్య, ప్రజారోగ్యం, సాంస్కృతిక సౌకర్యాలు మొదలగునాటి అభివృద్ధికై ఫెడరల్ బడ్జెట్‌నుండి ఉదారంగా డబ్బు కేటాయించడం జరిగింది. ఇందుకు సమంజసమైన కొన్ని లెక్కలు దిగువ ఇస్తున్నాము. 1947-56 లో బోస్నియా-హెర్జెగోవినా, మాసిడోనియా, మాంటెనెగ్రోలకు 9,61,000 మిలియన్ పాత దీనార్లను కేటాయించారు, అంటే మొత్తం కేటాయింపులలో ఇది 27 శాతమన్న మాట. 1957-65 లో కేంద్ర నిధినుండే 519.000 మిలియన్ దీనార్లను(కొసొవో-మెటోహియాతో సహా) కేటాయించారు. పరిశ్రమలు దేశం మొత్తంపై కన్న ఎక్కువ వేగంగా ఈ ప్రాంతాలలో పరిశ్రమలు అభివృద్ధి చెందుతున్నాయి. యుగోస్లావియా మొత్తం అభివృద్ధి రేటు సంవత్సరానికి 10.7 శాతం అయితే పై మూడు రిపబ్లిక్‌ల అభివృద్ధి రేటు 16.1 శాతం. సాంకేతిక అభివృద్ధి రేటు మొత్తం దేశానికి 2.5 శాతం అయితే ఈ రిపబ్లిక్కుల సాంకేతికాభివృద్ధి రేటు 6.3

బోస్నియా - హెర్జెగోవినా, మాంటెనెగ్రోలలో 1962 లో ఒక్కొక్క గ్రామీణుకి సరపరా అయిన విద్యుచ్ఛక్తి, పారిశ్రామికంగా అభివృద్ధిచెందిన స్లోవేనియా - క్రోటియాలలో కన్న ఎక్కువ.

ఈ పెట్టుబడి విధానంవల్ల దేశపారిశ్రామికపటంలో చాలా మార్పులు వచ్చాయి. రుతీయ వస్తూత్పత్తిలో ఒకప్పుడు వెనుకబడివున్న ప్రాంతాల వాటా 1938 లో 8.8 శాతం కాగా, 1964 లో అది 20 శాతానికి పెరిగింది

1964 లో బోస్నియా హెర్జెగోవినాలో జరిగిన పారిశ్రామిక ఉత్పత్తి 1931 లో మొత్తం యుగోస్లావియాలో అయిన పారిశ్రామిక ఉత్పత్తికి సమానం.

వెనుక బడిన రిపబ్లిక్కుల అభివృద్ధి ఇతోధిక వేగంతో కొనసాగుతూనే వుంది. ప్రస్తుత పంచవర్ష ప్రణాళికలో 1970 నాటికి మొత్తం ఉక్కు ఉత్పత్తిలో 25 శాతం మొత్తం సీసం ఉత్పత్తిలో 23 శాతమూ, మొత్తం తుక్కునాగం ఉత్పత్తిలో 30 శాతం మాసిడోనియాలో ఉత్పత్తి అవుతుంది.

ప్రస్తుతం వివిధప్రాంతాలలోవున్న ఆర్థిక తారతమ్యాలను నిర్మూలించడానికై ఈ రిపబ్లిక్‌లను ఇతోధిక వేగంతో అభివృద్ధి చేయడంఅవసరమని కమ్యూనిస్టులీగ్ ఎనిమిదవమహాసభ తీర్మానం స్పష్టం చెస్తుతున్నది. ఈ ఆర్థికాభివృద్ధికి అయ్యే డబ్బు రిపబ్లిక్ నిధుల నుండికాక, ఫెడరల్ నిధులనుండి బప్పు పెట్టాలని నిర్దేశిస్తున్నది. వీటికి ఏడాదికి 130,000 మిలియన్ దీనారాలను అంటే మొత్తంపెట్టే పెట్టుబడులో 7 శాతాన్ని కేటాయిస్తారు.

ఈ ఫెడరల్‌నిధి (వెనుకబడిన రిపబ్లిక్‌ల, ప్రాంతాల ఆర్థికాభివృద్ధికై ఫెడరల్‌నిధి అని అధికార పత్రాలలో దీనికి పేరు) ఒక స్వయం పాలిత పరపతి సంస్థ. దాని దీనికి యిచ్చే డబ్బు జాతీయాదాయంపై ఆధారపడి వుంటుంది. ఎందుకంటే జాతీయాదాయం నుండి దీనికి డబ్బు కేటాయిస్తుంటారు.

పారిశ్రామిక ఉత్పత్తి 1965 లో తన్నా 61 శాతం ఎక్కువ కావాలని ప్రస్తుత పంచవర్ష ప్రణాళిక (1966-61) నిర్దేశిస్తున్నది. అంటే వీటికి దాదాపు 10 శాతం ఎక్కువ కావాలన్న మాట. పారిశ్రామిక ఉత్పత్తిలో యంత్రాల ఉత్పత్తికి ప్రాధాన్యమివ్వబడింది మొత్తం పారిశ్రామిక పెట్టుబడిలో 69 శాతం యంత్రాలు ఉత్పత్తిచేసే పరిశ్రమలస్థాపనకు కేటాయించారు.

ప్రణాళికలు

యుద్ధం తరువాత జరిగిన సామాజిక - ఆర్థిక మార్పులు సత్ప్రభావం యుగోస్లావియా ఆర్థిక వ్యవస్థపై పడిందనటంలో సందేహంలేదు. అయినప్పటికీ, వ్యత్యాసాలు, దానివల్ల వచ్చే సామాజిక పర్యవసానాలు లేకపోలేదు. అవి ఉండటమేకాదు ఇంకా కొన్నాళ్ళపాటు కొనసాగుతూనుంది యుగోస్లావియా ఆర్థికవేత్తలు చెప్పుతున్నారు

ఆర్థికంగా వెనుకబడిన ప్రాంతాలను గురించి ప్రస్తుత పంచవర్ష ప్రణాళికలో క్రిందివిధంగా చెప్పారు:

"వెనుకబడిన ప్రాంతాలలో ఉత్పత్తిని గణనీయంగా పెంచడానికై వున్న వనరులన్నిటినీ సమీకరించడం సత్వరాభివృద్ధి విధానలక్ష్యం. వాటిపురోగమన వేగాన్ని పెంచడానికి కృషిజరిగినప్పటికీ ఇదినత్వరితగతిన్నప్పటికీ, వెనుకబడిన రిపబ్లిక్‌లలో ముఖ్యంగా కోసోవో - మెటోహియా స్వయం పాలిత రాష్ట్రంలో ఆర్థికాభివృద్ధి యుగోస్లేయాలోని ఇతర ప్రాంతాలలో కన్న మందగమనంతో నడిచింది. పరిశ్రమల వివిధప్రాంతాల మధ్య వ్యత్యాసం మరింత ఎక్కువయింది."

యుగోస్లావియా ప్రముఖఆర్థికశాస్త్రజ్ఞులలో ఒకరైన నికోజెస్మిలెవ్‌స్కీ ఇలా వ్రాస్తున్నారు:

"ప్రాంతీయ వ్యత్యాసాలను తొలగించడం దీర్ఘకాలంపట్టే జటిలమైనపని. అయితే యుగోస్లావియా ఆర్థికాభివృద్ధి జయప్రదంగా జరగడానికి ఈ వ్యత్యాసాలు తొలగించడం తప్పనిసరి."

పంచవర్ష ప్రణాళికపై ఫెడరల్ పార్లమెంటు చేసిన నిర్ణయంలో ఇలా చెప్పారు. "మనదౌతికశక్తిని దృష్టిలోపెట్టుకుంటూవిస్తారంగా పెట్టుబడులు వ్యయమయ్యేనిర్మాణానికి పూనుకోవడమూ, తగినంత వివక్షణ చూపకుండా సరపతి పొకర్యాలు కలుగ జేయడం, ఎక్కువ డబ్బు వలాయజీలో వుండటం" ఇవి ప్రస్తుత సంస్కరణలకు పూర్వం పన అర్థిక అస్థిరతకు మూల కారణం.

1965 జూలైలో పార్లమెంటు చేసిన చట్టాలనుఅనుసరించిఆర్థిక సంస్కరణలు అమలు జరపబడుతున్నాయి. వీటి ముఖ్యోద్దేశం ఉత్పత్తిని పెంచడం, ప్రపంచ మార్కెట్‌లో యుగోస్లావియా సరకులు పోటీచేయగలస్థితిని సాధించడం, ఇందుకు, యుగోస్లావియాలో మునుపటికన్నా అధునికమైన సాంకేతిక పద్ధతులను ప్రవేశపెడుతున్నారు. పరిశ్రమల ఉత్పాదకశక్తిని లాభదాయకశక్తిని పెంపొందించడానికి ప్రయత్నిస్తున్నారు. అర్థికంగా వెనుకబడిన ప్రాంతాలలో ఇతోధిక వేగంతో అభివృద్ధి జరగడానికి తగిన పరిస్థితులు కల్పించడం ఈ సంస్కరణల లక్ష్యాలలో ఒకటి.

ప్రణాళికా విధానాలలోనూ, నిర్వహణలోను తీవ్రమైనమార్పులు ప్రవేశపెట్టబడి నందువల్ల ఈ సంవత్సరం దేశ ఆర్థిక వృద్ధి నత్త నడకగానూ వుంటుందని యుగోస్లావియా ఆర్థికవేత్తలు, పారిశ్రామిక సంస్థల మేనేజ్మెంటుతోపాటు చెప్పారు. ఈ ప్రత్యేకమైన చిక్కులను ఎంత త్వరగా అధిగమింపవీలుపుతుందో ఎవ్వరూ జోస్యం చెప్పలేకపోయారు. యుగోస్లావియాప్రజలు తాము సర్దుకుపోవడంలో నమస్తున్నామనే ఆత్మవిశ్వాసంతో వున్నారు. తమ సమస్యలు పరిష్కరించడంలో వారికి విజయం చేకూర్చాలని మేము హృదయ పూర్వకంగా కోరుతున్నాము.

జూకిల్‌లో ఒక టెలివిజన్ చిత్రంలో నాయకుడు అన్ని సమస్యలనుండి పారిపోతున్నట్లు వ్యంగ్యంగా చిత్రించారు. మళ్ళీ ప్రకృతే ఆరాధ్యదైవంగా భావించి, అతను కొండగుహలోనికి పారిపోతాడుగద్దం పెంచుతాడు. అతనికి ఎట్టి చీకాచింతా వుండవు. పనీ వుండదు. కాని తనవద్దవున్న తిండికాస్తా అయి పోయ్యేవరకే ఈ చిదానందంలో వుంటాడు. అప్పటికి అతనికి పనిపాటలు లేక, విసుగు వస్తుంది. ప్రాకృత మానవుని జీవితంలోని ఆకర్షణలు క్షణకాలం మాత్రమే వుంటాయి. మళ్ళీ సాధారణ్యతన మామూలు జీవితానికి తిరిగి వస్తాడు. దానితో జీవిత సమస్యలు తిరిగి వస్తాయి.

జూకిక్ టెలివిజన్ చిత్రంలోని భావమేమి టంటే ప్రజలు దేశసమస్యల నుండి పారిపోవడం అసాధ్యం. వాటిని పరిష్కరించడానికి కాయకష్టంతో కృషి చేయడమే వారి కర్తవ్యం. యుగోస్లావియా ప్రజలు చేస్తున్నది సరిగ్గా ఇదే.

సింగరాజుపల్లె

సింగరాజుపల్లెలో యిటీవల దమ్ము తాయిత్తాలతో ప్రమాదకరం ఉరేగింపు జరిగింది. జనరాని మోజకవర్గ అభ్యర్థి శ్రీజి. మోహనరావు కాంగ్రెసువారి విచ్ఛిన్నకర వర్తనల్ని నిశితంగా విమర్శించారు. సభకు ముందు శ్రీ ఆర్. మల్లారెడ్డి (నిమోజకవర్గ కన్వీనరు) నాయకులను పరిచయం చేస్తూ పరిచయ వాక్యాలు పలికారు.

బహిరంగ సభలో 'కొత్త్నె బు కరదర' పేర నడ్డులు గొల్లకథ. బ్యరకథ తదితర వైజ్ఞానిక ప్రదర్శనలిచ్చారు.

హుజూర్ నగర్ కమ్యూనిస్టు అభ్యర్థిపై మార్క్సిస్టుల నిందలు

ఎన్నికల వాతావరణం శ్రీ రామకోటేశ్వరరావుకు సానుకూలమైన పరిస్థితి

హుజూరునగర్, ఫిబ్రవరి 13

నల్లగొండజిల్లా హుజూర్‌నగర్ శాసనసభ కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ పి రామకోటేశ్వరరావుపై, మార్క్సిస్టుపార్టీవారెన్ని నిందలనుప్రచారంచేసినావాతావరణంఆయనకేఅనుకూలంగామారింది.

హుజూరునగరు నియోజక వర్గంలో కాంగ్రెసు, ఉభయ కమ్యూనిస్టు పార్టీలు స్వతంత్రపార్టీ, ఒకఇండిపెండెంట్ మొత్తం నలుగురు పోటీ చేస్తున్నారు. కాంగ్రెసుపక్షాన ప్రస్తుత శాసనసభ్యులు శ్రీ అక్కిరాజు రామదేవరావు. కమ్యూనిస్టుపార్టీ పక్షాన శ్రీ పి. రామకోటేశ్వరరావు. మార్క్సిస్టు పార్టీ పక్షాన శ్రీ బొడ్డా సర్వయ్య, స్వతంత్ర పార్టీ పక్షాన శ్రీ కోడి నాగభూషణరావు. ఇండిపెండెంటుగా శ్రీ దొంతిరెడ్డి వెంకటరెడ్డి పోటీ చేస్తున్నారు.

నియోజకవర్గంలోని మొత్తం ఓటర్ల సంఖ్య 78,263. 86 పోలింగ్ బూత్‌లక్రింద ఈ ఓటర్లు విభజింపబడినారు. 1962 ఎన్నికలలో కమ్యూనిస్టు ఉమ్మడిగానికి మెజారిటీ లభించిన హుజూరునగరు రెవెన్యూ సర్కిలు (రెండుగ్రామాలు మినహా) పూర్తిగా మిర్యాలగూడెం నియోజకవర్గంలో చేర్పబడింది. మిర్యాలగూడెం నియోజకవర్గంలో కాంగ్రెసుకు మెజారిటీ తెచ్చిన మేళ్ళచెర్వు రెవెన్యూ సర్కిలు ఈ నియోజక వర్గంలో చేర్పబడింది.

కాంగ్రెస్‌లోని సమాధ్య గ్రూపువారా శ్రీ జి. రాంరెడ్డి అను ఒక ఇండిపెండెంట

గుంటూరులో కార్యకర్తల ప్రచారం

శ్రీయుతులు మల్లయ్యలింగం, నాగయ్యగార్ల విజయానికై అత్యుత్సాహంతో కదలిక

గు-టూరు, ఫిబ్రవరి 13

గుంటూరు 1, 2 నియోజకవర్గాల్లో కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థులుగా పోటీచేస్తున్న శ్రీయుతులు కె. మల్లయ్యలింగం, కనపర్తి నాగయ్యల విజయాన్ని కాంక్షిస్తూ ఈనెల 7వ తేదీ నుండి వందలాది పార్టీ కార్యకర్తలు, 20 మందికిపైగా విద్యార్థి, యువజన కార్యకర్తలు ఉద్యతంగా ప్రచారంసాగిస్తున్నారు.

శ్రీ కనపర్తి నాగయ్య, శ్రీ డి. వి. ఆప్పారావుల నాయకత్వాన వందలాది కార్యకర్తలు వెంకట్రావునగర్, పద్మావతీపురం, ఇడ్రాయిల్‌పేట, వినోధానగర్, పాతగుంటూరులో 19 వ వార్డు ఇంటింటికి వెళ్ళి కంకి కొడవలి గుర్తుకే ఓటు ముద్రనువేసి, కమ్యూనిస్టు అభ్యర్థుల్ని గెలిపించమని అభ్యర్థిస్తూప్రచారం చేస్తున్నారు.

వెంకట్రావునగర్, వినోధానగర్‌మున్నగు పేటల్లో ప్రజలు తమంతటతామే వచ్చి, 'బాబూ! మీకు గా క మా ఓట్లు మరెవరికి ఇస్తాం" అంటూ ఓట్ల అభ్యర్థనకు కార్యకర్తలతో పాటు ప్రచారమునకు బయలు దేరారు. ఏ పేటలో అడుగిడినా ప్రజలునిండు హృదయంతో స్వాగత మిస్తున్నారు.

సంగడిగుంటలో కార్మికులు, పేద, మధ్యతరగతి ప్రజలు దళాలు, దళాలుగా ప్రచారం కొనసాగిస్తూ, రోజు కొక పేటలో ఎర్ర జెండాను ప్రతిష్ఠిస్తూ, ముఖ్యమైన సెంటర్లలో కంకి కొడవలి గుర్తులు అందంగా ముద్రించి రాత్రి ఇళ్ళ వెలిగిస్తున్నారు.

ప్రతి పేటలోనూ ఎన్నికల కార్యాలయం ప్రారంభించి కార్యకర్తలు ఓటర్ లిస్టులతో దళాలుగా బయలుదేరి రికార్డులో మైనారిటీ కమ్యూనిస్టు అభ్యర్థులను గెలిపించమని విజ్ఞప్తిచేస్తూ నిరంతరంప్రచారంచేస్తున్నారు.

తన్నుగుటిన కాంగ్రెసువారి అక్కసు

కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తల యెదల ప్రజలు చూపుతున్న ప్రేమాభి మానాలకు గంగవెర్రు లెత్తిన కాంగ్రెసు కార్యకర్తలు కోపం పట్టలేక, అసూయతో, కార్యకర్తలను రెచ్చగొట్టే దర్యలు కొనసాగిస్తున్నారు. వినోధానగర్‌లో కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలు, ఇంటింటికీ తిరిగి ప్రచారంచేస్తుండగా, కొందరు అడి మనుషులను తప్పుత్రాగించి, తప్పట్లుకేకలు, ఈలలు వేయించి ప్రచారం కొనసాగకుండా చేయాలని శత ప్రయత్నాలుచేశారు. కాని ప్రచారం మరింత హుందాగాను, ఉత్సాహంతో కొనసాగింది. కాంగ్రెసు వారి ఈ రకమైన నిచ్చిన్నకర చర్యలుచూచి, ప్రజలు తీవ్రంగా అసహ్యించుకొంటున్నారు.

10వ తేదీ రాత్రి ఎనిమిదిన్నర, తొమ్మిది గంటల ప్రాంతాన రిక్షాకు లౌడ్‌స్పీకరు అమర్చి పెంకట్రావునగర్‌లో 'మురికి పేటలు బాగుపడాలంటె నాగయ్యతో మాట్లాడకండి, మరాయి కావాలంటే కమ్యూనిస్టులకు తలుపులు తెరవకండి, కమ్యూనిస్టులతో మాట్లాడకండి' అని మైకులో బాహాటంగా ప్రచారం చేశారు.

కార్యకర్తల్లో వెల్లివిరుస్తున్న ఉత్సాహం

ఇంత పెద్ద ఎత్తున కాంగ్రెసువారు విచ్ఛిన్నకర ప్రయత్నాలు బెదిరింపులూ చేస్తున్నప్పటికీ రోజు రోజుకూ, ప్రచార దళాల సంఖ్య, ఉత్సాహం పెరుగుతున్నది.

10-2-57 రాత్రినుండి సుమారు పదిమంది మహిళా కార్యకర్తలు కె. ఆర్. కంపెనీ కార్మికులమీద శ్రీనుతిశేషమ్మ నాయకత్వాన 18 వ వార్డుల ఇంటింటికీ తిరిగి ఓటు ముద్రవేయ వలసిన తీరును ప్రజలకు తెలియపరుస్తున్నారు.

మసీదు కార్యకర్తలు గలీ గలీమే క్యా ఆవాజ్ హై, కమ్యూనిస్టుపార్టీ జిందాబాద్, క్యాహై నిషాని కంకీ కొడవలి మున్నగు నినాదాలతో ప్రచారం సాగిస్తున్నారు.

"కమ్యూనిజం మేము కష్టజీవులం"
"ఓటడగ వచ్చావ కాంగ్రెసా.
నీకు నిగ్గెట్టలేయ్యా కాంగ్రెసా
మున్నగు పాటలు,

శ్రీ హరీంద్రనాథ చట్టోపాధ్యాయ రచించిన "కాపలావాని దీపం",

శ్రీ పొట్లిమంత శివాసకృష్ణ రచించిన "ఎన్నికల జాతర" మున్నగు నాటికలు ప్రజలను విశేషంగా ఆకర్షిస్తున్నాయి.

గుంటూరులో అన్ని పేటల్లోను, గుంటూరు-2 నియోజకవర్గమునకు సంబంధించిన గ్రామంల్లోను విస్తృతంగా ప్రచారం సాగిస్తున్నారు.

నేను పనిపాటలు మొదలుకొని ఎనుకలి వారి వరకు, ప్రతి ఒక్కరిదోటినుండీ "గుర్తుంచుకోండి, కంకి కొడవలి; ఏమిటంటే గుర్తు కంకి కొడవలి" మున్నగు నినాదాలు లయబద్ధంగా వినిపిస్తున్నై.

అన్ని పార్టీల ప్రచారం కన్నా మిన్నగాను హుందాగాను కమ్యూనిస్టు పార్టీ ప్రచారం కొన సాగుతున్నదని ప్రజలు చెప్పుకుంటున్నారు. (వి. వి.)

టిటో వియన్నా ఆగమనం

వియన్నా, ఫిబ్రవరి 13

అస్ట్రియాలో 5 రోజులపాటు పర్యటించనానికి యుగోస్లావియా అధ్యక్షుడు మార్షల్ టిటో ఏ రోజు ప్రత్యేక రైలులో వియన్నా వచ్చారు.

స్టేషన్‌లో 21 ఏనుగుల సిరంగులు పేల్చి అస్ట్రియా సైనిక దళాలు గౌరవ వందనం సమర్పించాయి.

చేర్యాల నియోజకవర్గంలో కమ్యూనిస్టు ప్రచార సభలు

చేర్యాల, ఫిబ్రవరి 13

వరంగల్‌జిల్లా చేర్యాల నియోజకవర్గంలో 1952 ఎన్నికలనాటి ఆదరణను ప్రజలు కమ్యూనిస్టు అభ్యర్థినట్లు చూపుతున్నారు. ఇంతవరకు కాంగ్రెసును అనుసరిస్తున్న కార్యకర్తలు, మధ్యతరగతి రైతులు, వ్యవసాయ కూలీలు విద్యార్థి బృందాలు ఏగ్రామానికి వెళ్ళినా కంకికొడవలి గుర్తులు తీసుకవెళ్ళి తమ యిండ్లకు వేసుకుంటున్నారు.

చేర్యాల నియోజకవర్గములో మార్క్సిస్టులు పోటీ లేదు, కాగా ప్రజలకదిలికను చూసి గంగవెర్రులెత్తి వారు కమ్యూనిస్టు పార్టీపై నానా దూషణలకు దిగుతున్నారు.

అమ్మాపురంలో ఫిబ్రవరి 3 వ తేదీన 1500 మంది హాజరుఅయిన బహిరంగసభకు శ్రీ జి. యెల్లారెడ్డి అధ్యక్షత వహించారు. నల్లవ తేదీన నర్సింగటలో 3000 మంది హాజరు అయిన బహిరంగసభకు పంచాయితీ బోర్డు అధ్యక్షు శ్రీ ఎం.కృష్ణారెడ్డి సభకు అధ్యక్షత వహించి 20 సంవత్సరముల కాంగ్రెసు పరిపాలనలో ఏ వర్గానికి ఆశించినదానికంటె తక్కువ పని అయినా కాంగ్రెసు చేయలేకపోయిందని విమర్శించారు. కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ అబ్రహాంను గెలిపించాలని ఉద్బోధించారు.

ఫిబ్రవరి 8 న వెల్దెంత గ్రామంలో 3 వేల మంది ప్రజలు హాజరు అయిన బహిరంగసభ గ్రామ కమ్యూనిస్టు శాఖ కార్యదర్శి శ్రీ యిమ్మడి వెంకటరెడ్డి అధ్యక్షత వహించారు. ఇంకా కన్నెబోయిన గూడెం, బొమ్మకూరు, హనుమంతాపురం, పోతారము, అక్కరాజుపల్లి, అబ్దుల్‌నాగారం, అంకుశాపురం, దూలిమిడ్డ, గ్రామాలలో అబ్రహాంను పరిచయంచేస్తూ, శ్రీ సర్వారెడ్డి శ్రీ వల్లా నరసింహారెడ్డి, శ్రీ కె. మల్లారెడ్డి మొదలగు నాయకులు మాట్లాడారు.

దుగ్గిరాల నియోజకవర్గంలో ఎన్నికలసభ

రేపేంద్రపాడు, ఫిబ్రవరి 13

దుగ్గిరాల నియోజకవర్గంలోని రేపేంద్రపాడు గ్రామ కమ్యూనిస్టుపార్టీ శాఖ ఆధ్వర్యాన 2000 మందితో మొన్న ఇక్కడ గొప్ప బహిరంగసభ జరిగినది.

సభకు ముందు 200 మందితో పూరేగింపు జరిగింది. పూరేగింపు చివరి భాగాన పార్లమెంటు గుర్తు కంకి.కొడవలి అసెంబ్లీ గుర్తు పువ్వు, గుర్తులతో సభను అలంకరించారు. రాత్రి 8 గంటల వరకు పూరేగింపుజరిగింది. సభకు తాలూకా కమ్యూనిస్టు సమితి సభ్యులు శ్రీ ముక్కామల హరిప్రసాదరావు అధ్యక్షత వహించారు. సభలో నియోజకవర్గ ఇండిపెండెంటు అభ్యర్థి శ్రీ వాకిరెడ్డి కవలింగప్రసాద్, ప్రదేశ్ యువజన సమాఖ్య కార్యదర్శి శ్రీ జి.వి. నారాయణరావు, శ్రీ అన్నె శేషారావయ్య ప్రసంగించారు. సభానంతరం బాస్కర్‌నగరం జరిగే "సల్నాటియుద్ధం" బుర్రకథ చెప్పబడింది.

శివరామకృష్ణ ఎన్నికల నిధి

తెనాలిలో రు.400 సమర్పణ

గుంటూరు, ఫిబ్రవరి 11

తెనాలిలో రిక్షా కార్మిక నాయకులు శ్రీ దొప్పలపూడి సాంబశివరావు, శ్రీ రావి సుబ్బారావులు బందరు పార్లమెంటు నియోజకవర్గానికి పోటీ చేస్తున్న కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థి శ్రీ పొట్లిమంత శివరామకృష్ణ ఎన్నికల ప్రచారమునకు పట్టణంలోని వివిధ వర్గాల ప్రజల నుండి నాలుగు వందల రూపాయలు ఎన్నికల నిధి వసూలుచేశారు. (వి. వి.)

మణిపూర్‌లో పోలింగ్ బృందాలపై నాగాల కాల్పులు

ఇంఫాల్, ఫిబ్రవరి 13

మణిపూర్‌లోని ఉఖ్రుల్, తెంగ్‌నౌపాల్ సబ్‌డివిజన్‌లలో ఎన్నికల నిర్వహణను వెళుతున్న 2 పోలింగ్ బృందాలపై ఈనెల 11, 12 తేదీలలో సాయుధ నాగా దొంగలు జరిపిన కాల్పులు జరిగినట్లు నేడక్కడికి అందిన వార్తలు తెలుపుతున్నవి.

పోలింగ్ బృందాలపు రక్షణగా వున్న మణిపూర్ రైఫిల్స్‌వారు కాల్పులను ప్రతిఘటించారు. ఈ కాల్పులు కొన్ని గంటలవాటు జరిగాయి.

పోలింగ్ బృందాలకు ఎట్టి నష్టం సంభవించినట్లు వార్తలందలేదు.

కమ్యూనిస్టు విజయం దుందుభి

(1వ పేజీ తరువాయి)

"కమ్యూనిస్టు కంచుకోట"ను పట్టుకొన్నట్టు భావించి కాంగ్రెసువారు ప్రచారంచేసుకోడం' అవిధంగా హైద్రాబాదునుండి వచ్చిన పత్రికా విలేకరి ఒకరు కాంగ్రెసువర్గాల తీ భావాన్నే జిల్లా ఎన్నికల సమీక్షలో వ్రాయడంచూస్తే కాంగ్రెసువారి అల్పసంతోషం, కొంటి బుద్ధులు తెలుస్తుంది. ఇదిలావుంచి, కాంగ్రెస్ వారు ఈ పూరిలో సభ జరపడం ఇదే మొదటిదా కాదు. అలాగే ఇది శ్రీ కొండా లక్ష్మణ్ ప్రత్యేకించి సాధించిన అపూర్వ విజయం కాదు.

1957లో శ్రీ రావినారాయణరెడ్డి గారికి వారి బావమర్ది భూదానంఉద్యమ నాయకుడు శ్రీ రామచంద్రారెడ్డి మధ్య పోటీ జరిగినప్పుడు కాంగ్రెస్‌సభ ఈ పూరిలో పెట్టడం జరిగింది.

ఈ విషయమై శ్రీ నారాయణరెడ్డిని అడిగితే ప్రత్యర్థులు సభలు పెట్టుకొనే తమ రాజకీయాలు చెప్పుకొన్నంతమాత్రాన తమకు జరిగే నష్టం ఏమీలేదని, దీనికి తాము ఎప్పుడూ వ్యతిరేకం కానని, ప్రత్యర్థులు సభలు జయపరోడాన్ని ఈ పూరిలో ఎన్నడూ పార్టీ అడ్డగించ లేదన్నారు.

కమ్యూనిస్టుపార్టీ ప్రచారం శ్రీమతి అరుణ కసుంబేవి, యం. ప్రకాశరావుల నాయకత్వంతో చురుగా జరుగుతోంది. ఇంతవరకు దాదాపు అన్ని ముఖ్య గ్రామ సెంటరులలో జరిగిన బహిరంగ సభలలో శ్రీయుతులు ఆరుట్ల రామచంద్రారెడ్డి రావి నారాయణరెడ్డితదితరులు ప్రసంగించారు.

ఇదిలా వుండగా ధరావత్తు నిలుపుకొనే శక్తిలేకపోయిన కమ్యూనిస్టు ఓట్లుచీల్చడమే పరమావధిగా రంగంలో దిగిన మార్క్సిస్టు ప్రచారం ఎక్కువగాలేదు. నిన్న వుదయం ఇతర గ్రామాలకు చెందిన 10 మంది మార్క్సిస్టుపార్టీవారు బొల్లేపల్లిలో "ఆరుట్ల రామచంద్రా రెడ్డినిఓడించాలి", "రిపబ్లికనిజమును ఓడించాలి" యిచ్చిన నినాదాలు వారి వెకిలితనాన్ని ప్రదర్శిస్తున్నది. కాంగ్రెస్ వ్యతిరేకత గుర్తుకు తీసుకొన్నామని చెప్పే యీ "విప్లవ"పార్టీ ఒక్కనినాదంయూడా కాంగ్రెసును ఓడించమని యివ్వలేదు. బొల్లేపల్లిలో శ్రీ రావి నారాయణ రెడ్డి యింటివద్ద పై నినాదాలు యివ్వటం వారి దివాళా రాజకీయాలకు,చిన్నతనపు వెకిలితనానికి నిదర్శనం.

నర్సాపల్లి, నెల్లూరులలో పరిస్థితి

కమ్యూనిస్టు అభ్యర్థుల విజయావకాశాలు

['విశాలాంధ్ర' విలేకరి]

సర్వేపల్లి, నెల్లూరు శాసనసభా నియోజకవర్గాలలో ఎన్నికల వాతావరణం కమ్యూనిస్టు అభ్యర్థులైన శ్రీయుతులు స్వర్ణ వేమయ్య, వరుచూరి రామకోటయ్యలకు సుముఖంగా వున్నది. వీరి విజయానికై ప్రచారకార్యక్రమం, ఇంటింటికి తిరిగి ఓటర్లను కలుసుకునే ఉద్యమం ముమ్మరంగా సాగుతున్నది.

నెల్లూరుజిల్లా సర్వేపల్లి శాసనసభా నియోజకవర్గ కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ స్వర్ణ వేమయ్యకు విజయం చేకూర్చాలనే పట్టుదల, కార్యదీక్షతో ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగుతున్నది. శ్రీ వేమయ్య రాష్ట్ర వ్యవసాయ కార్మిక నాయకులు, వీరు 1952 నుంచి ఇప్పటివరకు శాసనసభ్యులుగావుండి, శాసనసభలో అనేక ప్రజా సమస్యలను పరిష్కరించడానికి ప్రజలపక్షాన పోరాడుతూ ప్రజలలో రాణింపుకు వచ్చారు. శాసనసభ బయట ప్రజాపుద్యమాల నిర్మాణంలోనూ పోరాటాలలో ప్రముఖపాత్ర వహించి ఆశేష ప్రజానీక ఆదరాభిమానాలను చూరగొన్నారు.

ఈసారి ఈ నియోజకవర్గం రిజర్వుడు స్థానంగా ఉన్నది. ఈ నియోజకవర్గంలో నున్న 6 ఫిర్కాలలోనూ, 5 ఫిర్కాలలోని గ్రామాలలోని ఓటర్లను స్వయంగా కలుసుకొన్నారు. మిగిలిన ఫిర్కాలోని ఓటర్లను కలుసుకొనే కార్యక్రమం ప్రారంభమైంది. గ్రామాలలోని వ్యవసాయకూలీలు, రైతాంగం శ్రీ వేమయ్య విజయాన్ని కాంక్షిస్తున్నారు. సర్వత్రా శ్రీ వేమయ్యపట్ల ప్రజలు తమ ఆదరాభిమానాలను వ్యక్తం చేస్తున్నారు.

కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలు కమ్యూనిస్టుపార్టీ ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరంగా సాగిస్తున్నారు.

కాంగ్రెసు అధికార, అనధికార అభ్యర్థులు

కాంగ్రెసుపార్టీ అధికార అభ్యర్థిగా శ్రీ మంగళగిరి నానాదాను పోటీచేస్తున్నారు. ఇండిపెండెంటు అభ్యర్థిగా శ్రీ శంకరరావు పోటీచేస్తున్నారు. వీరిని శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి వర్గం నిలబెట్టింది. వీరు ఇప్పటివరకు ఆపాదరుగా వచ్చేస్తూ, ఆకడవికి రాజీనామా చేసి ఎన్నికల రంగంలోకి దిగారు.

కాంగ్రెసుపార్టీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలలో విసిగిపోయిన ప్రజానీకంలో కాంగ్రెసుపార్టీ అధికార, అనధికార అభ్యర్థులకంటే కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ స్వర్ణ వేమయ్యవైపు మొగ్గు స్పష్టంగా కనిపిస్తున్నది.

శ్రీ కృష్ణారావు పర్యటన

గతవారంరోజులుగా ఈ నియోజకవర్గంలో ప్రదేశ్ కమ్యూనిస్టు నాయకులు శ్రీ వై. వి. కృష్ణారావు పర్యటించారు. ఈ నెల

(మిగతా 2 వ పేజీలో)

కాంగ్రెసేతర సంకీర్ణ ప్రభుత్వం

రాజాజీ ఎన్నికల అనంతర వ్యూహం

మద్రాసు, ఫిబ్రవరి 14

ఎన్నికల అనంతరం నిశ్శాయికి గల కాంగ్రెసు వ్యతిరేక పక్షాలు కలిసి మిశ్రమ ప్రభుత్వం యేర్పాటు చేసినా అది విజ్ఞతాపూర్వకమైనదవ్వే అవుతుంది. పతనోన్ముఖమైన కాంగ్రెసు ప్రభుత్వంకంటే అది సుస్థిరంగానే వుంటుంది అని స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ సి. రాజగోపాలాచారి నిన్న యిక్కడ ఒక పత్రికా ప్రకటనలో చెప్పారు.

"పరిపాలన సుస్థిరత అంటూ కాంగ్రెస్ నాయకులు ప్రసంగాలు చేయడం అమాయకుల్ని, విద్యావంతులైనవారిలోగూడా కొందరిని గందరగోళంలో పెట్టడానికేతప్ప మరేమీ కాదు.

"నెరేలు దాసిన భవనం తలదాచుకోవడానికి యోగ్యమైంది కాకపోతే, యావత్తు జాతికి ఆరిక విపత్తు దాపురించింది. భవిష్యత్తులో తమ పార్లమెంటరీ నాయకుడెవరో కూడా తెలియని అయోమయ స్థితిలో కాంగ్రెస్‌వాదులు పడివున్నారు.

"బృహత్ సంకీర్ణ ప్రభుత్వం లేదా ఒక విశాల జాతీయ సంఘటన మాత్రమే కాంగ్రెస్ చేసిన నష్టాన్ని పూడ్చగలదు" అని ఆయన అన్నారు.

ఈసారి రాష్ట్రపతి పదవి ఒక ముస్లింకు దక్కవచ్చు అని శ్రీ పాటిల్ చెప్పినదాన్ని ప్రస్తావించి, అది ముస్లిం ప్రజలను చుట్టపెట్టి వారి ఓట్లు రాబట్టుకోవేందుకు వేస్తున్న ఎత్తు అని ఆయన వ్యాఖ్యానించారు. ఉప రాష్ట్రపతి స్థానంనుంచి డాక్టర్ జాకీర్ హుస్సేన్‌కు స్వస్తి చెప్పి ఎందుకు చేయవలసినదంతా చేస్తున్నారు అని ఆయన అన్నారు.

దేశాన్ని అధోగతికి తెచ్చిన కాంగ్రెసును ఓడించండి: రాజమండ్రి సభలో ప్రజలకు శ్రీ రాజేశ్వరరావు విజ్ఞప్తి

రాజమండ్రి, ఫిబ్రవరి 14

ఆహారంకోసం అమెరికాలో అడుక్కు తినే దుస్థితికి దేశాన్ని తెచ్చిన కాంగ్రెసు పార్టీని ఓడించవలసినదిగా మొన్న ఇక్కడ జరిగిన బహిరంగసభలో భారతకమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ రాజేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. సభకు పది వేల మంది హాజరయ్యారు.

రాజమండ్రి పట్టణకమ్యూనిస్టు సమితి అధ్యర్యాన నేటి సాయంత్రం రోడ్డు రైలు బ్రిడ్జి అఖిలపక్ష కమిటీ అధ్యక్షులు శ్రీ ఓలేటి వెంకట జగన్నాథచార్యులు అధ్యక్షతను ప్రజాహృణ్య మైదానంలో సభ జరిగింది.

శ్రీ వరదా బ్రహ్మానందం స్వాగతం చెప్పారు.

భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ మంత్రి రాజేశ్వరరావు కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ చిట్టూరి ప్రభాకరచౌదరి, జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ ముళ్ళపూడి సూర్యనారాయణగారలు సభపేషక పలంకరించారు.

అనేక కార్మిక సంఘాల తరపున, పత్రికా రచయితల సంఘాల తరపున శ్రీ రాజేశ్వరరావు, చౌదరిగార్లకి పూలమాలలు సమర్పించబడ్డాయి.

సినార్‌వర్క్‌ర్స్ యూనియన్ సు.230-50 బంట్లు కార్మిక సంఘం సు. 116 బి ఆలిండియా హోటల్ వర్కర్సు, ఆలిండియా స్టాండ్ రిక్షా కార్మికులు కలిసి వేసిన బండారు గేట్. ఆ. కార్మికులు కలిసి వేసిన బండారు గేట్. ఆ. ఎన్నికల నిధికి కమ్యూనిస్టు అభ్యర్థి విజయాన్ని కోరుతూ సమర్పించారు.

శ్రీ వెంకట జగన్నాథచారి ప్రసంగం

అధ్యక్షులు శ్రీ వెంకట జగన్నాథచారి ప్రసంగిస్తూ ఇలా అన్నారు:

"నేను ఏ రాజకీయ పార్టీకి చెందినవాడుకాను, ఈ పేదిక మీద ప్రజుల సమక్షంలో నిలబడి నా కర్తవ్యం ఏమిటో చెప్పే అవకాశం నాకివ్వడం నా అదృష్టం. ముఖ్యంగా మన ప్రధాని ఇందిరపై జరిగిన అత్యాచారాన్ని ఆమెకు గాయం తగలడం సరించి అందరూ గర్జించాలి, ఈనాడుమనం చేయలే ఎదుర్కొనే స్థితి గతంలో మనం ఎన్నడూ ఎరగం. నెలకు రూపాయలు ఆమ్మిన ధాన్యంపై నలభై రూపాయలు అడుగుతోంది. కాంగ్రెసు స్వాతంత్ర్యానికి పూర్వం స్వతంత్రోద్యమాలలో పని చేసినవాళ్ళు వాస్తవమే. 1947 లో స్వాతంత్ర్యం వచ్చిన కొద్దిరోజులకి గాంధీజీ తన ప్రార్థనా సభలో కాంగ్రెసువారు మంత్రి పదవులు నిర్వహించిన కొద్దికాలానికే తాము ఏకాకులైపోయామని. ఈ ప్రభుత్వం ప్రజలకి సేవకులనే భావం కలిగిస్తేచాలు, యజమానులుగా ప్రవర్తిస్తే ఆ పదవులను నిలబెట్టుకోవడం కష్టమౌతుంది, తామే యజమానులుగా ప్రవర్తిస్తే

(మిగతా 6 వ పేజీలో)

వాణిజ్యమండలి సమాఖ్య అధ్యక్షుడుగా శ్రీ లక్ష్మీనివాస్ బిర్లా ఎన్నిక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14

1967-68 సంవత్సరం భారతీయ పరిశ్రమల, వాణిజ్య మండలుల సమాఖ్యకు అధ్యక్షుడుగా శ్రీ లక్ష్మీనివాస్ బిర్లా ఎన్నికైనారు.

ఈ సంవత్సరం ఏప్రిల్ 8-10 తేదీలలో జరిగే యీ సమాఖ్య మహాసభకు యీయన అధ్యక్షత వహిస్తారు.

ఈ సమాఖ్యలో ఆరంభమైన నాటినుండీ బిర్లా కుటుంబాలదే ప్రధానపాత్ర. శ్రీ లక్ష్మీ నివాస్ తండ్రి సుప్రసిద్ధులైన యస్. కృష్ణదాస్ బిర్లా యీ సంస్థకు 1929 నుంచి యిటీవల కొద్ది సంవత్సరాల క్రితం వరకు అధ్యక్షులుగా వున్నారు. ఇప్పుడాయన యీ సంస్థ గౌరవసభ్యుడు.

లోక్‌సభ అభ్యర్థికి 3 మాసాల జైలుశిక్ష

అహ్మదాబాద్ కోర్టులో

అహ్మదాబాద్, ఫిబ్రవరి 14

అహ్మదాబాద్ నియోజకవర్గంనుంచి లోక్‌సభకు ఇండిపెండెంటుగా పోటీచేస్తున్న ఒక అభ్యర్థికి నిన్న స్థానిక నగర మేజిస్ట్రేటు కోర్టులో 3 మాసాల విడిజైలు, 500 రూపాయల నగదు జరిమానా విధింపబడింది. జరిమానా చెల్లింపకపోతే మరో మాసం రోజులు అదనంగా జైలుశిక్ష అనుభవించాలని న్యాయమూర్తి నిర్ణయించారు.

ప్రాగ్‌జీభాయ్ నానీ అనే యీ అభ్యర్థి తనకు పరువునష్టం కలిగే విధంగా మాతృభూమి పత్రికలో రాశాడని, రైల్వే కంట్రాక్టరు ఒకరును తెచ్చిన అభియోగంలో కోర్టు ఈ శిక్ష విధించింది.

శ్రీ నానీకి హైకోర్టుకు అప్పీలు చేసుకొనేందుకు అనుమతి యిస్తూ కోర్టువారు ఆయనను వెయ్యి రూపాయల జామీనుమీద విడుదల చేశారు.

ఇథియోపియా చక్రవర్తి వాషింగ్‌టన్ రాక

జాన్సన్‌తో సమాలోచనలకోసం

వాషింగ్‌టన్, ఫిబ్రవరి 14

అమెరికా అధ్యక్షునితో సంప్రతింపుల కోసం ఇథియోపియా చక్రవర్తి హెయిలీ సెలాసీ నిన్న యిక్కడకు వచ్చారు.

బుధవారం వరకు ఆయన వాషింగ్టన్‌లో గడిపి న్యూయార్క్ వెళ్ళి అక్కడ్నుంచి సూడాన్, సోవియట్ యూనియన్, టర్కీ దేశాల సందర్శనకు బయలుదేరుతారు.

ఆంగ్లో అమెరికన్ విమానాలపై ఈజిప్టు ఆంక్ష

కైరో, ఫిబ్రవరి 13

ఆంగ్లో అమెరికన్ సైనిక విమానాలు ఈజిప్టు విమానాశ్రయాలలో దిగటానికి అనుమతి నిరాకరిస్తూ ఈజిప్టు ప్రభుత్వం ఉత్తర్వు జారీచేసింది. మధ్యాసియాలో పరిస్థితి విషమించుతున్న దనటానికిది నిదర్శనంగా పరిశీలకులు భావిస్తున్నారని పి.టి.ఐ. విలేకరి రాస్తున్నారు.

ఈజిప్టు ఎమెన్‌లపై కాలు దువ్వుతున్న జోర్డాన్, సౌదీ అరేబియాలకు బ్రిటన్, అమెరికాలనుంచి విశేషంగా సైనిక సహాయం లభిస్తున్న దృష్ట్యా, ఈజిప్టు ఈ చర్య తీసుకున్నదని భావిస్తున్నారు.

కాంగ్రెస్ పాలన స్వస్తికి ప్రజల కృతనిశ్చయం

బంకూరాలో మాజీ కేంద్రమంత్రి ప్రొ॥ కబీర్ ఉద్ఘాటన

బంకూరా, ఫిబ్రవరి 14

తమ ప్రధాన జీవిత సమస్యల్లో యే ఒక్కదానినీ పరిష్కరించలేక విఫలమైన కాంగ్రెసును ఓడించ డానికిప్రజలుకృతనిశ్చయులై వున్నారని మాజీ కేంద్రమంత్రి ప్రొఫెసర్ హుమయూన్ కబీర్ నిన్న బంకూరా పార్లమెంటరీ నియోజకవర్గంలో వామపక్ష ప్రజా ఐక్యసంఘటన తరపున జరిగిన ఎన్నికల సభలో చెప్పారు.

ఈ నియోజకవర్గంలో ప్రజా ఐక్యసంఘటన అభ్యర్థి శ్రీ యం. నిత్యానన్ద్, ఏ. ఐ. సి. సి. కోశాధికారి శ్రీ అతుల్యఘోష్‌పై పోటీ చేస్తున్నారు.

స్తంభించిపోయిన ప్రభుత్వ యంత్రం

గడిచిన సంవత్సరకాలంలో కాంగ్రెసు ప్రభుత్వ యంత్రం అటు కేంద్రంలోనూ, యిటు రాష్ట్రాలలోనూప్రతిష్టంభనకుగురైంది. శాంతిభద్రతల వ్యవస్థ భగ్నమైంది. కాంగ్రెస్ మంత్రివర్గాల ఆహార సమస్యను పరిష్కరించలేకపోయాయి. దీనికి దూకవిలువ తగ్గింపు తోడైంది. జీవితావసర వస్తువులన్నింటి ధరలు చుక్కలంటాయి. ఈస్థితిలో ప్రభుత్వాన్ని మార్చడం ప్రజలముందు అత్యవసరమైన కర్తవ్యంగా యేర్పడింది అని శ్రీ కబీర్ చెప్పారు.

పోప్ పాల్‌కు హోచిమిన్ విజ్ఞప్తి

హాంగ్‌కాంగ్, ఫిబ్రవరి 13

వియత్నాం యుద్ధాన్ని అంతం చేసి శాంతి స్థాపనకు తోడ్పడవలసినదిగా ఉత్తర వియత్నాం అధ్యక్షులు హోచిమిన్ పోప్ పాల్‌ను కోరారు.

ఈ విషయాన్ని హనోయ్ రేడియో నేడిక్కడ ప్రసారం చేసింది.

దీనికిముందు అమెరికా ఉత్తర వియత్నాంపై బాంబు దాడులను ఆపాలనీ, యుద్ధదర్శ లన్నింటికీ స్వస్తిచెప్పాలనీ హోచిమిన్ పోప్‌పాల్‌కు పంపిన సందేశంలో స్పష్టం చేశారు.

అమెరికా, సైగాన్ సుశాలు వియత్నాం ప్రజానీకంపై, మందుబాంబులు, రసాయనిక పదార్థాలపేట ఆధునిక ఆయుధాలతో యుద్ధాన్ని కొనసాగించడాన్ని హోచిమిన్ నిశితంగా విమర్శించారు.

ఈ దుష్టదర్శన 1954 జెనీవా ఒప్పందాన్ని ఉల్లంఘించడమేనని ఆయన స్పష్టం చేశారు.

సైగాన్‌లోని అమెరికా సైనిక కార్యాలయంపై గెరిల్లాల దాడి

సైగాన్, ఫిబ్రవరి 13

సైగాన్‌లోని అమెరికా సైనిక కేంద్ర కార్యాలయంపై గెరిల్లాలు ఈరోజు పట్టపగలు హెచ్చార్లతో దాడి చేశారు.

14 గురు వియత్నామీయులు ఈ దాడిలో మరణించారు. 38 మంది గాయపడ్డారు.

1,500 మీటర్ల దూరం నుంచి గెరిల్లాలు పిరంగి కాల్పులు జరిపారు. ఒక పిరంగి గుండు వియత్నాం ప్రభుత్వ సైనికులు వెళుతున్న ట్రక్కుకు తగిలి 11 మంది సైనికులు మరణించారు. మరో 8 మంది గాయపడ్డారు.

మరో రూటా బ్రిటిష్ రాయబార కార్యాలయంతోటలో పడింది.

తమ దాడి పూర్తి గావటంతోటే పిరంగి ఆపర్చిన యింటిని గెరిల్లాలు పేల్చివేశారు. ఫలితంగా ప్రక్క యిండ్లు మూడింటికి నష్టం జరిగింది.

కోసిగిన్ స్వదేశాగమనం

మాస్కో, ఫిబ్రవరి 13

బ్రిటన్‌లో చారం రోజుల సర్వజన యుగించుకొని సోవియట్ ప్రధాని కోసిగిన్ ఈరోజు మాస్కో చేరుకున్నారు.

కోసిగిన్‌కు మాస్కో విమానాశ్రయంలో డిప్యూటీ ప్రధాన మంత్రులు దిమిత్రీ పొల్యాన్‌స్కీ, మజుర్‌లోవ్‌లు స్వాగత మిచ్చారు.

నవంబరులో బ్రిటన్‌ను సందర్శించిన సోవియట్ పార్లమెంటరీ ప్రతినిధివర్గ నాయకుడు వర్నోవ్ కూడా విమానాశ్రయానికి వచ్చారు. వర్నోవ్ పోలిట్ బ్యూరో మెంబరు.

కమ్యూనిస్టు పార్టీకి పొనుగోడు సభ్యుని రాజీనామా

హుజూర్‌నగర్, ఫిబ్రవరి 14

హుజూర్‌నగర్ తాలూకా పొనుగోడు గ్రామ మార్క్సిస్టు కమిటీ సభ్యుడు శ్రీ బల్లు వీరయ్య ఆపార్టీ సభ్యత్వానికి రాజీనామాను యిచ్చారు.

"బల్లు వీరయ్య అను నేను హుజూరు నగరు తాలూకా పొనుగోడు గ్రామ నివాసి

మైక్రో ఫైన్డ్ ఆస్ట్రో

నికోలస్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ కంపెనీవారు బహు త్వరగా నొప్పులను పోగొట్టే మైక్రోఫైన్ ఆస్ట్రో అనే కొత్త మందును మార్కెట్‌లో ప్రవేశపెట్టారు. ఆస్ట్రో-నికొలస్ (గ్రూపుకు భారతదేశంలో డైరెక్టరు ఇన్‌చార్జిగావున్న యల్. ఇ. స్టోపీల్లు ఈ సంగతి బొంబాయిలో ఇటీవల పత్రికా గోష్ఠిలో వెల్లడించారు.

ఆస్ట్రోలో దొరుకని పోగొట్టే పదార్థం మైక్రోఫైనింగ్ ప్రాసెస్ మూలంగా సురక్షితంగా, సమర్థవంతంగా నొప్పిని పోగొట్టగలదని స్టోపీల్లు వివరించారు.

బ్రిటన్‌లోని ఆస్ట్రో పరిశోధకసంస్థ డైరెక్టరు డా. ఎల్. యస్. లిగ్గిన్స్ ఆస్ట్రో తయారుచేసే పద్ధతి తాము తెప్పించ అభివృద్ధిని వివరిస్తూ, ముందు 12000 కణాలుండే మాత్రలో ఇప్పుడు 150 మిలియన్ల కణాలుండేలా ఇవి తయారు చేయబడ్డాయన్నారు. ఈ కణాల పరిమాణం ఇంత సూక్ష్మంగా వున్నందువల్ల ఈ మాత్రలు మామూలు ఆస్ట్రో మాత్రల కన్న బహు వేగంగా పనిచేయగలవన్నారు.

బొంబాయిలోని ప్రసిద్ధ వైద్యుడు డాక్టర్ డి. వి. నరూల్ కూడా ఈ మాత్రల విశిష్టతను గూర్చి ప్రసంగించారు.

వెంటనే రావలయును

మోహనా!

నాన్నగారు డి 5-2-67 న స్వర్గస్థులైనారు. మేమందరము నీకొరకు ఎదురు చూస్తున్నాము జరిగిన దాన్ని మర్చిపోయి వెంటనే రా!

ఇట్లు,
మీ అన్న,
పూరకరణం భాస్కరరావు
గుళ్ళపూడి.

EDUCATIONAL

'Account Test (Andhra Pradesh) for: Executive Officers, Subordinate Officers Parts - I, II, P. W. D., Headmasters; Deputy Inspectors' Test & Zilla Parishad Account Test, Postal Tuition offered. Prospectus Free. Apply to:

Account Test Institute,
EGMORE, MADRAS—8

భోపాల్ సమీపంలో పి. యస్. పి. సభలో అల్లరి; రాళ్ళు

రాష్ట్ర సహాయ కార్యదర్శికి దెబ్బలు

భోపాల్, ఫిబ్రవరి 13

సిద్ధి అసెంబ్లీ నియోజకవర్గంలోని సెమరియావద్ద ఎన్నికల బహిరంగసభలో ప్రసంగిస్తున్న మధ్యప్రదేశ్ పి. యస్. పి సహాయ కార్యదర్శి శ్రీమతి సనితావాజ్‌పాయ్‌పై గత సాయంత్రం రాళ్లు విసరిన వలితంగా ఆమెకు తీవ్రంగా దెబ్బలు తగిలాయి.

స్థానిక కాంగ్రెస్ వాదులు కొంతమంది గుండాలతో కలిసి సభను భగ్నం చేయటానికి చేసిన యత్నం ఫలం కావటంతో, వారి దురంతానికి వాల్పధ్వారని పి.యస్.పి. వర్గాల వారన్నారు.

అయితేనేమి పి.యస్.పి. కార్యకర్తలు కూడా ఈ సందర్భంలో గాయపడ్డారు.

సాగనగర్‌కు 33 మైళ్ళదూరాన్న రవియాబాద్ వద్ద జాతీయ మహాసభ కార్యకర్తలకు, కాంగ్రెస్ కార్యకర్తలకు మధ్య జరిగిన ఘర్షణలో కనుంటి గాయపడ్డారు.

ప్రపంచ బ్యాంక్ రాబడి పెరుగుదల

వాషింగ్టన్, ఫిబ్రవరి 13

అమెరికా జేబుసంస్థ ప్రపంచ బ్యాంక్ రాబడి డిసెంబరులో అంతకుముందు మాసాలలో 8.8 కోట్ల డాలర్లకు పెరిగింది. గత ఏడాది కంటే ఈ రాబడి 1.1 కోట్ల డాలర్లు అధికం.

దుబాయిలో వచ్చిన వడ్డీలు, పెట్టుబడులపై వచ్చిన ఆదాయం వల్ల ఈ పెరుగుదల సాధ్యమయ్యింది.

డిశంబరులో అంతకుముందు 6 మాసాలలో నికర దేశాలకు 5.6 కోట్ల డాలర్ల మేరకు 23 రుణాలను ప్రపంచబ్యాంక్ మంజూరు చేసింది.

బ్రెజిల్, చిలీ, ఘానా, ఇరాన్, ఇరాక్, జమైకా, జపాన్, మలేషియా, పెరూ, ఫిలిప్పీన్స్, సింగపూర్, దక్షిణాఫ్రికా, థాయిలాండ్, టర్కీ, జాంబియా, ఐస్‌లాండ్ తదితర దేశాలకు ఈ రుణాలు లభించాయి.

జనరల్ ఎన్నికల్లో మైసూరు పోలీసుల శౌర్యానికి నిరసనగా దాదాపు 100 మంది నిప్పణిలో నిరాహార దీక్ష పూనారని కోల్హాపూర్‌లో మహారాష్ట్ర ఏకీకరణ సమితి నాయకులు ప్రకటించారు.

రాజమండ్రి సభలో శ్రీ రాజేశ్వరరావు విజ్ఞప్తి

(పేజీ తరువాయి)

ఈ ప్రజలు పూరుకోరు. తెల్లబోయి పెట్టుకొన్న వారిని వేటాడుతారు. ఆస్తి రాయుండా కాపాడుకోండి. నేనమలను గుర్తు పెట్టుకోండి అని హెచ్చరించారు.

నిరాడంబర జీవితాలను గడిపి బంగారాలలో నివాసాలు మారుమన్నారు. స్వాతంత్ర్యం తరువాత కొంతకాలమైనా కాంగ్రెసు పుంటేనే కాని సుస్థిర ప్రభుత్వం ఏర్పడడానికి వీలుండదని కాంగ్రెసుకి ఇంతకాలం సావకాశ ఇచ్చారు. కాని ప్రజ లాసించిన లక్ష్యసిద్ధికి ఈ ప్రభుత్వం పనిచేయలేదని తేలిపోయింది. ప్రజలకి కలిగే ఇబ్బందులలో, కష్టాలలో ప్రజాప్రతినిధులనే వారిని వెనక్కి పిలిచేస్థితి లేదు. ప్రజాప్రతినిధులనేవారు బయటికి రావాలా వద్దా?

ఉక్కు ఫ్యాక్టరీ విషయంలో ఆంధ్రుల విషయం ఢిల్లీలో జరిగిన విషయాలు చేదుగ కలిగిస్తాయి. ఆంధ్రులని ఇంత చిన్నచూపు చూడడానికి కారణం ఏమిటో ఆలోచించాలి ప్రజల ఆందోళన అనంతరం ఢిల్లీ క్యాబినెట్ కమిటీ నిర్ణయానికి ఉక్కు ఫ్యాక్టరీని నిర్ణయించి అ విషయం ప్రధానికి చెప్పనట్లు బాధ్యతగల వత్రికలలో పడింది. చివరికి నీళ్లు జల్లినట్లుఉక్కు ఫ్యాక్టరీ విషయం దల్లాలు పోయింది.

స్వాతంత్ర్యం వచ్చాక మూడు ఎన్నికల అనంతరం ప్రజలు తింటి బట్టలేక దేశమంతా అలమటిస్తున్నారు. కాంగ్రెసికి పుంటువచ్చింది. పుంటే కాంగ్రెసునామారితే మరింత ప్రమాదం దుష్ఫలితాన్ని ఖండించాలి కాంగ్రెసుకి తగిన వైద్యం చేయించాలి.

ప్రభుత్వం వారు కమ్యూనిస్టుపార్టీమీద నిందలు వేస్తున్నారు. తాము అధికారంనుండి తొలగిపోతే తిరిగి ప్రభుత్వం ఏర్పడడానికి తగిన పార్టీలేదనే సాకు చెప్పుకున్నారు ఈనాడు మనం తగిన బలీయమైన ప్రతిపక్షం ఏర్పరచుకోవాలి. ఈ పరిస్థితిలో యోగ్యులు మంచివారిని ఎన్నుకోవడం ప్రజలకర్తవ్యం. ప్రకాశరావుగారి యోగ్యతను మంచివారు. అతని విజయానికి అంతా కృషిచేయాలి," అన్నారు.

వృద్ధజాతీయవాది. నిర్మాణ కార్యకర్తలోటు బ్రిడ్జి అభివృద్ధి కమిటీ అధ్యక్షులు శ్రీ వెంకట జగన్నాథరావు విజ్ఞప్తికి అనేకమంది మధ్యతరగతి ప్రజలు తగిన సమయంలో శ్రీ జగన్నాథరావు ఉత్తమమైన నిర్ణయంచేసి శ్రీ ప్రభాకరచౌదరి విజయానికి విజ్ఞప్తి చేయుటం సముచితమైనదిగా హర్షిస్తున్నాం" అన్నారు.

శ్రీ రాజేశ్వరరావు ప్రసంగం

అనంతరం భారతకమ్యూనిస్టుపార్టీప్రవాస కార్యదర్శి జయ జయధ్వానాలమధ్య లేచి ఇలా ప్రసంగించారు.

"ఈనాడు నాల్గవ జనరల్ ఎన్నికలను జరుపుకుంటున్నాం. ఈ ఎన్నికలు గతంలాంటివికావు, గత ఎన్నికలలో పరిస్థితి ఇంత ప్రమాదకరంగా లేదు. ఈనాడు ప్రతి ఒక్కరూ "మన్నా మనదేశం, ప్రజల పరిస్థితి ఎలా వుంటుంది" అనే ప్రశ్న వేస్తున్నారు. మన పార్లమెంటు మూడు పాలసీలను ఆమోదించింది. లౌకిక ప్రజాస్వామికం, దేశంలో సోషలిజం, అంతర్జాతీయంగా శాంతి విధానం అనేవి ఆ మూడు పాలసీలు. ఈనాడు అన్ని సమస్యలూ చాలా తీవ్రతరమైనాయి. ఈ సమస్యలకి పరిష్కార మార్గం ఏమిటన్నది మనముందు వుంది. కాంగ్రెసు గత 20 సంవత్సరాలుగా పరిపాలించి, తాము దేశ సమస్యలను తొందరగా పరిష్కరిస్తామని చెప్పలేక తమని ఎన్నుకోకపోతే దేశాన్ని పాలించే అర్హత మరొకరికి లేదని, తమనే ఎన్నుకోమని చెపుతున్నారు.

ఆహార సమస్య, అధిక ధరల సమస్యని మరో రెండు ప్రణాళికలు పూర్తయితే గాని పరిష్కారం కావని వారి ఎన్నికల ప్రణాళికలలోనే రాశారు. కాంగ్రెసుకి పదినాలు మరో ఇరవై సంవత్సరాలు ఇచ్చినా ఏసమస్యనైనా వారు పరిష్కరించగలరా? కాంగ్రెసుకి 20 సంవత్సరాల కాలం అవిచ్ఛిన్నంగా ప్రజలు అధికారం ఇవ్వడం జరిగింది. 20 సంవత్సరాలు సమస్యలను పరిష్కారం చేయలేనివి పది సంవత్సరాలలో చేయగలరా? కమ్యూనిస్టు స్వాతంత్రంగాను, రక్తపాతంతోను సోషలిజం తేవాలంటున్నారని తాము శాంతియుతంగా తీసుకొస్తామని అంటున్నారు. ప్రతిసమస్యా ఆరోజు కారోజు తీవ్రతరమౌతోంది. ఇప్పుడు మన దేశంలో అందరికీ ప్రధానసమస్య ఆహారం కావాలి. తరువాత బట్ట వగైరాలు కావాలి. ఈనాటిఆహార సమస్య మరింత తీవ్రపరిస్థితిలోవుంది.

మూడో ప్రణాళికలో వరసగా మూడు ఆరు, పదిపేల కోటురూపాయలు ఖర్చుపెట్టి 4 వ ప్రణాళికలో 23 వేల కోట్లు ఖర్చుపెట్టబోతున్నారు. మూడు ప్రణాళికల అనంతరం ధరలు మరింత పెరుగుతున్నాయి. దేశంలో అభివృద్ధి చెందినకొద్దీ, ధరలు పెరుగుతున్నాయంటున్నారు. నిరుద్యోగం పెరుగుతోంది. ప్రభుత్వానికి ఉద్యోగం కావాలని అప్లికేషన్ పెట్టినవారి దాఖలా పట్టణాలలో వున్నవారు మాత్రమే మొదటి ప్రణాళికలో నాల్గులక్షలు, రెండవ ప్రణాళికలో యాభైలక్షలు, 3 ప్రణాళిక తరువాత కోటి ఇరవైలక్షల నిరుద్యోగులున్నారు. నాల్గవప్రణాళిక తరువాత నిరుద్యోగుల సంఖ్య పరిధంత పెరగవచ్చుంటున్నారు. బ్రిటిషువారి రోజుల్లో ఆహారపదార్థాలను దిగుమతి చేయలేదు. ప్రణాళికలలో అభివృద్ధి సాధించామని చెపుతున్నారా తింటి గింజల దిగుమతి క్రమంగా ఎక్కువౌతుంది. 1956 లో అయిదులక్షల టన్నుల ఆహార ధాన్యాలను దిగుమతిచేస్తే 10 సం॥ల అనంతరం 66 లో కోటి ఇరవైలక్షల టన్నుల దిగుమతి చేశారు. ఇప్పుడు కోటి యాభైలక్షల టన్నుల ఆహార పదార్థాలను దిగుమతి చేసుకోవాలంటున్నారు. మూడు ప్రణాళికల అనంతరం కూడా ఆహార పదార్థాలను దిగుమతి చేసుకోవాల్సి వస్తున్నాం.

విదేశీ అప్పులు

పాలపొడి దిగుమతి చేసుకోకపోతే, పట్టణాలలో కాఫీలోటట్లు నడవవు. మన నూలు మిల్లులు పనిచేయాలంటే దూదిని దిగుమతి చేసుకోవాలి. ఇంధనాలను దిగుమతి చేసుకోవాలి. అన్నిటికీ అప్పులే. ఈ విదేశీ అప్పులు ఈ నాటికి మూడు వేల కోట్లనుండి 14,000 కోట్లకి పెరిగింది. అప్పులూ అభివృద్ధేనా? అంతేకాక, ప్రజలవద్ద ప్రభుత్వం చేసిన అప్పులు రు. 14,000 కోట్లు. ఈ నాడు ఈ అప్పులు తీర్చడానికి అవకాశంలేదు. ఈ అప్పులకి వడ్డీ 400 కోట్లు కావాలి. పెరిగిన వడ్డీ తీర్చడానికి తిరిగి అప్పులు చేస్తున్నారు.

కాంగ్రెసు పరిపాలన వల్ల మన దేశానికి యితర దేశాలలో గౌరవము లేదు. మన దేశంలో కరువువల్ల జనం చస్తున్నారని సాయం చేయమని అమెరికాను అడిగారు. అమెరికావారుకూడా మన దేశంలో జనం చస్తున్నారని ప్రచారం చేయుచూ ఇంగ్లండ్, ఫ్రాన్స్, స్విట్జర్ అన్ని దేశాలూ ప్రచారం చేశాయి. ఆకుక్కుతినడానికి నామోషి ఏమీ లేదని సుబ్రహ్మణ్యం అన్నారు. మంత్రులంతా పెద్ద దివ్యాత్మాలు తయారైనారు. సుబ్రహ్మణ్యం ఆన్సర్‌ని ఆకుక్కుంటే యా పాయలకి ఐదులు డాలర్లు కావాలని అన్నారు. ఇదేమయ్యా అంటే మట్లాడడు. రెండో పంచాతి స్థానంగాళాభా మంత్రి మిశ్రీ ఆకుక్కోడానికి ఐయిదేరాయి. మన నాల్గవ ప్రణాళిక ఎలాసాయం చేయాలా అన్నది. నిర్ణయించడానికి అమెరికా తరపున ప్రపంచ బ్యాంకు అధ్యక్షులు బెర్ ఢిల్లీలో కూర్చుని పరిశీలన చేస్తున్నారు. నాల్గవ ప్రణాళిక ఒక సంగతి గడిచిన దానికి తుదిమాసం లేదు. ఆరోజు మెహతా నాల్గు వేల కోట్లు అప్పు కావాలంటున్నారు. అమెరికా వారు మన దేశంలో తంబోళ్ళు ఎత్తి వేయాలన్నారు. ఒప్పుకున్నారు. అమెరికా వారి పెట్టుబడులకి ఎలాంటి అవకాశాలూ వుండకూడన్నారు. దాన్ని ఒప్పుకున్నారు. అమెరికా వారిపట్టం వచ్చిన వారితో ఇక్కడ వ్యాపారం చేయనీయాలన్నారు. నాల్గవ ప్రణాళిక పెద్దది కాబట్టి తగ్గించాలన్నారు. దానినే ఒప్పుకున్నారు. ఆఖరుకి రూపాయి విలువ తగ్గించాలన్నారు. ఎన్నికల ముందు తగ్గిస్తే ప్రతిపక్షాలవాడు చాకిరేవు పెడతారంటే "అప్పు కావాలంటే ముందు రూపాయి విలువని తగ్గించ" మన్నారు. అందుకూ ఒప్పుకున్నారు. కానిఅలా ఒప్పుకొనట్లు గట్టిగా అనవద్దన్నారు ప్రభుత్వానికి అమెరికావారు బ్యాక్‌సీటు డ్రైవింగు చేస్తున్నారు. రూపాయి విలువ తగ్గింపు విషయం పనిగట్టి ప్రతిపక్షాలు పార్లమెంటులో నిగ్గదీస్తే ప్రభుత్వాన్ని అడిగారు. కానిరక్షణ మంత్రి చవన్ తనకు ఈ విషయం తెలియదన్నారు. వ్యాపారశాఖామంత్రి మనూభాయిషా తెలియదన్నారు. పార్లమెంటులో రూపాయి విలువని తగ్గిస్తారటకదా అంటే "రామరామ" అని అందరు పిట్టనోటోపేసుకున్నారు. పార్లమెంటుసమ్మేళనం ఇంటికి వంపించి రూపాయి విలువనితగ్గించినట్లు ప్రకటన చేశారు. తిరిగి పార్లమెంటులో ఎందుకు అబద్ధాలాడారని ప్రశ్నిస్తే మంత్రులు అబద్ధం ఆడవలసి వస్తుందని అన్నారు. ఇలాటివారు మంత్రులుగా ఎన్నుకుంటే వారు ఏమి చేయబోతారో ఏంతెలుస్తుంది?

అమెరికావారు క్యూబాకి గోనె సంచుల ఎగుమతి చేయవద్దంటే ఒప్పుకొన్నారు. ఉత్తర వియత్నాంతో వ్యాపారం చేయవద్దంటే ఆలీ మానేశారు. మనం ఎవరితో వ్యాపారం చేయాలో, ఏ ఫ్యాక్టరీ కట్టాలో వాళ్లే అమెరికాలో నిర్ణయిస్తున్నారు.

కొత్తగూడెం ఎరువుల ఫ్యాక్టరీ ఎగిరిపోయింది. ప్రపంచ బ్యాంకు అధ్యక్షులు బెర్ ఢిల్లీలో కూర్చుని ప్రభుత్వాలతో దెబ్బతే అలా చెళ్ళకపోతే అప్పులు పుట్టవంటున్నారు.

అమెరికా గూఢచారికాక ఈనాడు హిరేన్ ముఖర్జీ, రేణూచక్రవర్తి, ఇంద్రజిత్‌గుప్త, ఎ. కె. గోపాలన్, కృష్ణమేనన్, పూలవ్యా సుభద్రాజోషీల లాంటి వారిని ఓడించాలని ప్రయత్నం చేస్తోంది. ఆహారపదార్థాల తాలూకు సొమ్ము ఎనిమిదివందల కోట్ల రూపాయలు దేశంలో వివిధ మార్గాలలో అమెరికా రాయబార కార్యాలయం వారు అప్పుపెడుతున్నారు. అందులో రెండు వందల కోటు ఇంతోఅమెరికన్ ఫౌండేషన్ పేరుతో మన యూనివర్శిటీలను వ్యవహరచుకుని మన విద్యా విధానం ఎలా వుండాలో నిర్ణయించాలని యోచిస్తారు. విద్యావేత్తలు, తదితరులు దీనిపై పెద్ద ఆందోళన చేశారు. తొంభై ఏడు కోట్ల రూపాయలకి అమెరికన్ అంబాసిడరు 50 కోట్ల రూపాయలకి మాత్రమే అప్పుపుచ్చు. మిగతా 47 కోట్ల రూపాయలకి దొంగలాటి అప్పు చూపలేకపోయారు శ్రీ కృష్ణమేనన్ చెప్పారు. ఈ డబ్బును వారి ఏజంట్లని, వారి ఇష్టమొచ్చిన వారికి పంపించడానికి ఇచ్చారు. అమెరికాకు అనుకూలమైన పార్టీలోకి గెలిపించడానికి ప్రయత్నిస్తారు. ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడింది.

ఆంధ్రలో 16 మంది, మధ్యప్రదేశ్‌లో 40 మంది అలాగే రాజస్థాన్ వగైరా ప్రాంతాలలో కాంగ్రెసు జరపకుండా, స్వతంత్ర పార్టీలకుపుంటాకి రాజీనామాలు చేస్తున్నారు. స్వాతంత్ర్యోద్యమానికి వెన్నుపోటు పొడిచిన పాటియాలారాజా ముఖ్యమంత్రి కావాలంటున్నారు. అతనిని కాంగ్రెసు తరపున పోటీ చేయమని, వారు కోరిన సీటు యిచ్చారు.

ఇది ఎలాంటి దుస్థితో ఆలోచించండి. ఆ పాటియాలా రాజుకి కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థిని పోటీ పెట్టాము. మధ్యప్రదేశ్‌లో గ్వాలియర్ రాణి మొన్నటివరకూ కాంగ్రెసు. ఇప్పుడామె కొద్ది జిల్లాలో 45 అసెంబ్లీ సీట్లు పార్లమెంటు సీటును పోటీ చేస్తోంది. రేపు రాజు 4 జిల్లాలలో తన ఇష్టం వచ్చినవారిని పోటీ పెడుతున్నారు. గ్వాలియర్ రాణి ఇప్పుడు స్వతంత్ర, జనసంఘీయుల సాయంతో పార్లమెంటు, శాసనసభలకు నెగ్గి డిప్ మినిస్టర్ కావాలని చూస్తోంది. రాజస్థాన్‌లో గాయత్రిదేవిరాణి అనే మరో డిప్ మినిస్టర్ ఇరవై సంగ తమవాత బ్రిటిషువారంనాటి రాజులని తిరిగి పెత్తనానికి తీసుకొచ్చే స్థితికి కాంగ్రెసు వచ్చింది. ఇంతకన్న ప్రజాస్వామికానికి ప్రమాదం ఏమిటి? రేపటాజు ఎన్నికలలో కాంగ్రెసు జండాపెట్టనీయకపోతే లేదు.

ఈనాడు అవినీతి లేదనో లేదు బ్రహ్మానందరెడ్డి సంగతి రాజమండ్రి ప్రజలకు తెలియకపోవచ్చు. కాని గుంటూరుజిల్లాలో తెలుస్తుంది. బ్రహ్మానందరెడ్డికి గుంటూరు జిల్లా, ఎ. స. సుబ్బారెడ్డికి నెల్లూరుజిల్లా, నూతన రామచంద్రారెడ్డికి వరంగల్‌జిల్లాని ఇచ్చినేరాడు. పంచాయతీ అధ్యక్షులు కావలసి వచ్చినా వారి కుటుంబాలవారికే. ఈ కొత్త జమీందార్లు, జిల్లాసమితి అధ్యక్షులుగా, సమితి అధ్యక్షులుగా, కోఆపరేటివ్ బ్యాంకి అధ్యక్షులుగా ప్రజల నెత్తికెక్కుతున్నారు. బ్రహ్మానందరెడ్డి తన వ్యతిరేకులమీద కేసులు మోపుతున్నారు. అవినీతి పైకం తమ విద్యుత్కర్మాగారాలను నిర్వహించడానికి భయపడుతున్నారు.

కోయిలకుంట్లలో ఒక పబ్ ఇనస్పెక్టరు అక్కడ దుర్మార్గాలనుచూచి డ్యూటీ అచ్చిరంగా చేయకోయారు. స్థానికహెడ్‌కానిస్టేబుల్ హెచ్చరించారు అయినా నిజాయితీతో అక్కడ భూస్వామిమీద కేసుపెట్టగా రాత్రి వెళ్ళి పరిచి, కిటికీలోనుండి కాల్చివేశారు. ఇలాంటివి అనేకం.

గుంటూరులో బ్రహ్మానందరెడ్డి స్టేడియంకి డబ్బు బ్లాక్ అధ్యక్షులకి ఇంత డబ్బు అని నిర్ణయించి అమోయా బ్లాక్‌తో అమ్మి తెప్పిస్తున్నారు. అమోనియా గుంటూరులోనే అమ్మి వేశారు. ప్రజలు ఆ సమస్యని తీసుకొని పనిచేశారు. ఆ డబ్బుతో బ్రహ్మానందరెడ్డి తమ్ముడు ఒక కారు కొన్నారు. మిగిలిన డబ్బు పంచుకోవడంలో గొడవలాడినాయి. ఒకరికి 3 సం॥ల జైలుశిక్ష పడింది. మరొకరికి 5 సం॥ల జైలుశిక్ష పడింది. మరొకరు శిక్షకి సిద్ధంగా వున్నారు.

ఇక ఢిల్లీలో అవినీతిని పూహించలేము. ఇక్కడ లక్షలైతే అక్కడ కోట్లు. ధర్మతేజకి ఏమీమాదమంతా 20 కోట్లు అప్పు పెట్టింది. ఆయన జాగ్రత్తపడినంతమేరకు, దల్లాగ్రాస్ చేయుచున్నారు. మొన్నటిగంటి తిరుపతిరావు ఆయనని సెంటర్‌కి తీసుకెళ్ళారు. ధర్మతేజ ఇండియాసుంచి పారిపోవడానికి ఎలా ప్లాన్ చేస్తుంది ఇప్పుడు? అలాగే ముంద్రాగొడవ అందరికీ తెలిసిందే.

శ్రీ రాజేశ్వరరావు ఇంకా మాట్లాడుతూ పార్టీనుండి విడిపోయినవారితో సద్భావానికి గరిష్ట త్యాగానికి సిద్ధపడినా వారు అంగీకరించకపోవడం, ఐక్యతకోసం కమ్యూనిస్టుపార్టీ చేసిన ప్రయత్నాలు విఫలమవడం వివరించి భారత కమ్యూనిస్టుపార్టీ ప్రగాఢ విశ్వాసంతో దేశసంక్షేమ సరియైనదనినమ్మి ముందుకి సాగిపోతోందని ఈ పరిస్థితిలో యోగ్యులు, నిజాయితీపరులు, అవకాశవాదులు అయిన ప్రకాశరావుని గెలిపించాలని విజ్ఞప్తి చేస్తూ ఉపన్యాసాన్ని ముగించారు.

కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ చిట్టూరి ప్రభాకరరావుని కమ్యూనిస్టుపార్టీకి మన విజయం చేకూర్చాలని విజ్ఞప్తి చేశారు.

శ్రీ మూళ్ళపూడి సూర్యనారాయణ వందన సమర్పణ చేశారు.

పంజాబ్‌లో కాంగ్రెస్ పార్టీకి గడ్డు పరిస్థితి

కేంద్రఉపమంత్రిపై కమ్యూనిస్టునాయకులు

శ్రీ అవతార్‌సింగ్ మజ్జోత్రా పోటీ

చండీఘర్, ఫిబ్రవరి 13

ఈసారి ఎన్నికల్లో పంజాబు రాష్ట్రంలో కాంగ్రెసు పరిస్థితి అధ్వాన్నంగా తయారయింది. అన్ని వర్గాల ప్రజలు ఏదో ఒక కారణంతో కాంగ్రెసుపాలనను అసహ్యించుకుంటున్నారు.

పంజాబీ సుబాను ఏర్పాటు చేసినందుకు హరియాణా కాంగ్రెసు ఓడించాలంటున్నారు. సిక్కు మతస్థులలో అత్యధికులు ఏదో ఒక అకాలీ గ్రూపుతో సంబంధాలు పెట్టుకొని కాంగ్రెసు ఓటమికి కాంక్షిస్తున్నారు.

ఏడేళ్లనుంచీ అటు కేంద్రంలోనూ ఇటు రాష్ట్రప్రభుత్వంలోనూ ఉన్నతనవసరం అక్రమించుకొని వున్నవారిని ఓడించాలనే దృఢసంకల్పం స్పష్టంగా వ్యక్తమౌతున్నది.

దీనితో కేంద్రమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్, రాష్ట్ర ముఖ్యమంత్రి గ్యాని గురుముఖ్‌సింగ్ మునూవీల్ పరిస్థితి 'అడితిలో వడ్డ ఎలుక' వంటిదైనది.

పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీరాం కిషన్ పరిస్థితి కూడా సరిగా లేదు. ఆయన హోషియార్‌పూర్ పార్లమెంటునియోజకవర్గం నుండి పోటీ చేస్తున్నారు. ఈసారి ఆయన అభ్యర్థి పోటీచేస్తున్నారు.

శ్రీ రామకిషన్ ముఖ్యమంత్రిగా వున్నప్పుడే పంజాబ్ పునర్విభజన ప్రతిపాదన అంగీకరింపబడినదని కనుక ఆయనను ఓడించాలని జనసంఘీయులు ప్రచారం చేస్తున్నారు.

రక్షణమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్‌పై అకాలీ నాయకులు శ్రీ సంత్‌ప్రకాశ్‌సింగ్ పోటీచేస్తున్నారు. తమయన అభ్యర్థిత్వాన్ని ఉభయ కమ్యూనిస్టుపార్టీలు అకాలీల రెండుగ్రూపులు, జనసంఘ్, స్వతంత్రపార్టీ బలపరుస్తున్నాయి.

శ్రీ స్వరణ్‌సింగ్ ఇదే నియోజకవర్గం నుండి గత రెండుసార్లు ఎన్నికైనప్పటికీ, ఇంతకు ముందు ఇంత తీవ్రమైన పోటీని శ్రీ స్వరణ్‌సింగ్ ఎదుర్కొనలేదని రాజకీయ పరిశీలకులు చెప్తున్నారు.

పాటియాలా మహారాజా ఢిల్లా శాసనసభా నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్నారు. ఈయనను కాంగ్రెసుగాని, అకాలీలుగాని పోటీ పెట్టలేదు.

కేంద్ర ఉపమంత్రితో మల్‌హోత్రా పోటీ

రాష్ట్రంలోనేకాక ప్రతిపక్ష అభ్యర్థులలో బలమైన అభ్యర్థిగా పరిగణింపబడుతున్న కమ్యూనిస్టునాయకులు శ్రీ అవతార్‌సింగ్ మజ్జోత్రా, కేంద్ర మానవ రసాయనాలశాఖ ఉపమంత్రి ఇక్బాల్‌సింగ్‌పై పశ్చిమ్ పార్లమెంటరీ నియోజకవర్గంనుండి పోటీచేస్తున్నారు.

పాటియాలా మహారాజ్ తన స్వంతనియోజకవర్గంనుండి పోటీచేస్తున్నారు. ఈయనకు వ్యతిరేకంగా ప్రముఖ కమ్యూనిస్టునాయకులు శ్రీ తేజ్‌సింగ్ స్వతంత్ర పోటీచేస్తున్నారు.

గుజరాత్‌లో 56 అసెంబ్లీ స్థానాలకు 15 వ తేదీన ఎన్నికలు

అహమ్మదాబాద్, ఫిబ్రవరి 13

గుజరాత్‌లో ఎన్నికల ప్రచారం చివరి దశకు చేరుకున్నది. 15 వ తేదీన కొన్ని ముఖ్య నియోజక వర్గాలలో ఎన్నికలు జరుగనున్నాయి. బుధవారం పోలింగ్ జరిగే స్థానాలలో శ్రీ మొరార్జీ దేశాయ్, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ హితేంద్ర దేశాయ్‌ల నియోజక వర్గాలు కూడా వున్నాయి.

రాష్ట్రంలోని మొత్తం 24 లోక్‌సభ స్థానాలకుగాను 8 లోనూ, 168 శాసనసభ స్థానాలకుగాను 58 స్థానాలలోనూ బుధవారం నాడు ఎన్నికలు జరుగుతాయి.

గత జనరల్ ఎన్నికలతో పోలిస్తే ఈసారి పెద్ద పెద్ద బహిరంగసభలు బహుకొద్ది జరిగాయి. చిన్న చిన్న సమావేశాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వబడింది. ఇంటింటికీ వెళ్ళి ఓటర్లను కలుసుకొని ప్రచారంచేయటం ఈ సారి ఎన్నికల్లో ముఖ్య విశేషంగా పేర్కొనవచ్చు.

గుజరాత్‌లో అటు కాంగ్రెస్ వారూ, ఇటు స్వతంత్రపార్టీ వారూ. ఈసారి తాము అధికస్థానాలను గెల్చుకొంటామని చెపుతున్నారు.

గుజరాత్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నేను పత్రికా విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలోని మొత్తం 168 శాసనసభ స్థానాలలో 120 నుండి 125 స్థానాల వరకు గెల్చుకోగలమని అన్నారు.

స్వతంత్రపార్టీ నాయకులొకరు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ తాము 80 స్థానాలను తప్పక గెల్చుకోగలమని. మరో 30 స్థానాలలో గెల్చేందుకు మంచి అవకాశాలు కన్పడుతున్నాయని అన్నారు.

సతారా జిల్లాలో కాంగ్రెస్‌కు గట్టిపోటీ

బొంబాయి, ఫిబ్రవరి 14

మహారాష్ట్రలోని సతారాజిల్లాలో అధికార కాంగ్రెస్ అభ్యర్థులు విరివిగా ఓడిపోయే సూచనలు కన్పిస్తున్నాయి. మహారాష్ట్ర సంయుక్త సమితి వగైరా ప్రతిపక్షాలు ఇక్కడ బలంగా పుంజుకోవడంతోపాటు మహారాష్ట్రమంత్రి వాన్ నింబల్కర్ ఇటీవల కాంగ్రెస్‌తో పోటీచేస్తున్నారు.

మహారాష్ట్ర కాంగ్రెస్‌లో చవాన్ నాయకత్వాన్ని సవాలు చేసే ఒక మాజీ మంత్రిదీ ఈ జిల్లాయే.

యస్. యస్. పి. నాయకులు శ్రీ మదులిమాయేపై ప్రత్యర్థి ముత్తా జరిపిన దాడిపై నిష్పాక్షిక న్యాయ విచారణ జరపాలని ఎస్. ఎస్. పి. నాయకులు డిమాండ్ చేశారు.

శచీన్ చౌదురి అమితాబోస్‌ల తీవ్రమైన పోటీ

అరంబాగ్, ఫిబ్రవరి 13

పశ్చిమ బెంగాల్‌లో అరంబాగ్ పార్లమెంటు నియోజక వర్గంనుండి పోటీ చేస్తున్న కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ శచీన్ చౌదురి గట్టి పోటీని ఎదుర్కోవలసి వచ్చింది.

ఈ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి పోటీ జరుగుతున్నది. అతివాద పక్షాలు అన్నీ నేతాజీబోస్ దగ్గిర బంధువైన శ్రీ అమితాబ్‌బోస్‌ను బలపరుస్తున్నాయి.

ఇద్దరు అభ్యర్థులు తమ నియోజకవర్గంలోని అనేక గ్రామాలలో పర్యటించి బహిరంగ సభల్లో పాల్గొంటున్నారు.

అధిక ధరలవల్ల ప్రజల జీవన పరిస్థితులు దుర్భరమయ్యాయనే అంశాన్ని అంగీకరిస్తూనే కాంగ్రెస్ సాధించిన విజయాలను వివరించారంటూశ్రీ శచీన్‌చౌదురి విజ్ఞప్తులు చేస్తున్నారు.

విదేశీ దురాక్రమణవల్ల రక్షణ బడ్జెట్‌ను పెంచవలసి వచ్చిందని ఆయన చెప్తున్నారు. వర్షాభావంవల్లనంటలువెచ్చితిని తిండిగింజలకు కరువు ఏర్పడిందని ఆయన చెప్తున్నారు. జనాభా పెరగటం కూడా కరువు పరిస్థితికి కారణమన్నారు. దేశంలోని చెడుగులకు కాంగ్రెస్‌దేమీ బాధ్యత లేదన్న ధోరణిలో ఆయన ప్రసంగించారు.

శ్రీ అమితాబ్‌బోస్ తన ప్రసంగాలలో కాంగ్రెసు పాలన దేశానికి ఆర్థిక అరిష్టాన్ని తెచ్చిపెట్టిందని తీవ్రంగా విమర్శిస్తున్నారు. కా